ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 07.07.2025 | సంపుటి : 11 సంచిక : 349 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## ప్రజాపాలనతో పేదల ఇళ్లు సాకారం

ప్రతి ఒక్కరికీ ఇల్లు,ఆత్మగౌరవమే లక్ష్యం : డిప్యూటీ సీఎం భట్టి

- ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల కోసం నిలబడతాం
- మా సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాల దుష్ప్రచారం
- ఇందిరమ్మ ఇళ్ల కోసం ఒక్క ఏడాదిలో రూ. 22 వేల కోట్లు ఖర్చు చేయడం దేశంలోనే ఓ రికార్డు
- పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుడి వరకు సంక్షేమ పథకాలు
- ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఉపముఖ్యమంత్రి


ఖమ్మంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

**మధిర(జనంసాక్షి):**ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలతో పుట్టగతులు ఉండవని ప్రతిపక్షాలు ఆందోళన చెందుతున్నాయి, కుట్రలు పన్నుతున్నాయి... ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం నిటారుగా నిలబడి పని చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిరలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కోటి పది లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు ఏదో ఒక సంక్షేమ కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. పుట్టిన బిడ్డ నుంచి వృద్దిడి వరకూ ఏదో ఒక సంక్షేమ కార్యక్రమం కేవలం ఏడాదిన్నర కాలంలోనే అందించాం అన్నారు. ప్రజల అవసరాలను ఓట్లుగా మార్చుకొని గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు వారి అవసరాలు తీర్చుకున్నారు తప్ప ప్రజల ఇబ్బందులు తీర్చలేదని డిప్యూటీ సీఎం ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. 10 సంవత్సరాలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు బిల్లులు కూడా మంజూరు చేయలేదని, పాలకులుగా విలాసవంతమైన జీవితాలు గడిపారు రాష్ట్రం పై పడి దోచుకున్నారు తప్ప ప్రజల కష్టాలను పట్టించుకోలేదు అన్నారు. టిఆర్ఎస్ నేతలు 10 సంవత్సరాల పాలనా కాలంలో పేదలకు ఇల్లు కడితే ఇవాళ ఇందిరమ్మ ఇళ్ల కోసం వేల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏర్పడేది కాదు అన్నారు. పది సంవత్సరాలు ఈ రాష్ట్రంపై పడి దోచుకుంది కాక రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టి లక్షల కోట్లు అప్పులు తెచ్చారు, వారు తెచ్చిన అప్పులకు పది

మిగతా 2లో..



## డిప్లొమా కోర్సు ఇంటర్‌కు సమానమే

తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు

**హైదరాబాద్(జనంసాక్షి):**ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా పూర్తి చేసిన అభ్యర్థి ఇంటర్మీడియట్ అర్హత లేదంటూ డీఈడీ కోర్సు కౌన్సెలింగ్‌లో నిరాకరణ – డిప్లొమా కోర్సులు ఇంటర్మీడియట్‌కు సమానమేనని స్పష్టం చేసిన హైకోర్టు త్వరగా ఉద్యోగాలు సాధించాలనే ఉద్దేశంతో చాలా మంది విద్యార్థులు డిప్లొమా కోర్సులు చేస్తుంటారు. అయితే ఇది ఇంటర్మీడియట్‌కు సమానమా? కాదా?అనే అనుమానం చాలా మందికి కలుగుతోంది. తాజాగా ఇంటర్మీడియట్‌కు డిప్లొమా కోర్సు సమానమేనని హైకోర్టు స్పష్టం చేసింది. సాంకేతిక విద్యాబోర్డు (బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్)తో పాటు ప్రభుత్వం కూడా దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశాయని వెల్లడించింది. అయినప్పటికీ అర్హత లేదంటూ డీఈఈ (డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్) కోర్సుల అడ్మిషన్‌ను నిరాకరించడాన్ని తప్పుపట్టింది. వివరాల్లోకి వెళితే, మంచిర్యాల జిల్లాకు చెందిన కంపెల హరీశ్ ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా పూర్తి చేశారు. అయితే

మిగతా 2లో..

## కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా!



పాలమూరు రైతులను మోసం చేసే కుట్ర

- కల్వకుర్తి లిఫ్ట్ ఎప్పుడు ఆన్ చేయాలో మాకు తెలుసు
- కాంగ్రెస్ పాలనలో రైతులు బాగుంటే ఓర్వలేకపోతున్నారా?
- హరీశ్‌రావుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** నిరంతరం రాష్ట్రంలో రైతులను మోసం చేయాలని, రైతులను ఆందోళనకు గురి చేయాలని బీఆర్ఎస్ కుట్రలకు పాల్పడుతోంది. కుట్రపూరితమైన అబద్ధాలు ప్రచారాలు చేస్తోంది. అబద్ధాలను గోబెల్స్ కు మించి ప్రచారం చేయటం మాజీ మంత్రి హరీశ్‌రావుకు అలవాటైపోయింది. పంట వేసేటప్పుడు రైతులను ఆదుకునే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానిది. ప్రతి పంట సీజన్లో రైతులను ఆందోళనకు గురి చేసి, గందరగోళపరచాలనే దుర్బుద్ధి బీఆర్ఎస్ నేతలది. నిరుడు వానాకాలంతో పాటు ఇటీవలి యాసంగిలో భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రైతులు రికార్డు స్థాయిలో వరి పంట సాగు చేశారు. ఆ విషయాన్ని మరిచిపోయి హరీష్?రావు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. యాసంగి సీజన్ కు ముందు కూడా బీఆర్ఎస్ ఇలాంటి అబద్ధాలు మాట్లాడింది. రైతులోకాన్ని ఆందోళనకు గురి చేయాలని అప్పుడు కూడా కుటిల ప్రయత్నాలు చేశారు. గత వానాకాలంలో రాష్ట్రంలోని రైతులు 66.7 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేసి 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారు.యాసంగిలో 60 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తే.. 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించిన ఘనత తెలంగాణ రైతులది. దేశ చరిత్రలోనే ఒకే ఏడాదిలో 283 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సాధించిన రికార్డు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైంది. తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా నిలిస్తే ఓర్వలేని గుణం బీఆర్ఎస్ లీడర్లది.పదేండ్లలో తాము చేసిన తప్పులు, దుర్మార్గాలకు ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి..

మిగతా 2లో..

### నీళ్లివ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారు

ప్రభుత్వం స్పందించకపోతే వారితో వెళ్లి కన్నెపల్లి, కల్వకుర్తి మోటార్లు ఆన్ చేస్తాం: హరీశ్‌రావు



**హైదరాబాద్(జనంసాక్షి):** కన్నెపల్లి, కల్వకుర్తి వద్ద మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని హరీశ్ రావు విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో

మిగతా 2లో..

రైతు భరోసా, రైతు రుణమాఫీలకే కాదు..

## ఎరువులకు కూడా కరువొచ్చింది



కృత్రిమ కొరత సృష్టించింది ఎవరో వెంటనే విచారణ జరిపించాలి: కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా, రైతు రుణమాఫీ మాత్రమే కాదు.. ఎరువులకు కూడా కరవొచ్చిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు.అప్పు తెచ్చి వ్యవసాయం చేద్దామన్నా.. కనీసం ఎరువు బస్తా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఎందుకు ఉందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 266 రూపాయలు ఉండాల్సిన యూరియా బస్తా ధర.. ఇప్పుడు రూ.325కి చేరిందని, ఇందుకు కారణం ఏమిటని నిలదీశారు. కృత్రిమ కొరత సృష్టించింది ఎవరో వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## అమెరికా రాజకీయాల్లో కీలకపరిణామం



కొత్త పార్టీ ది అమెరికా పార్టీ ని ప్రకటించిన మస్క్

### అమెరికాలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం లేదని వెల్లడి

**వాషింగ్టన్(జనంసాక్షి):** వాషింగ్టన్: ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. 'ది అమెరికా పార్టీ' స్థాపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అమెరికాలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం లేదని మస్క్ పేర్కొన్నారు. ప్రజలకు స్వేచ్ఛ ఇచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'కు ఆమోదం తెలిపితే కొత్త పార్టీ ప్రకటిస్తానని ఇటీవల మస్క్ చెప్పిన విషయం తెలిసిందే. ఈక్రమంలో అనుకున్నట్లుగానే ఆయన కొత్త పార్టీ పేరును వెల్లడించారు. గతంలో ఎక్స్‌లోనూ మస్క్ పార్టీ పెట్టే అంశంపై ఓటింగ్ నిర్వహించారు. ఆసక్తికరంగా 80శాతం మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ క్రమంలో అప్పట్లోనే 'ది అమెరికా పార్టీ' అంటూ ఆయన చేసిన పోస్ట్ చర్చనీయాంశమైంది.మరో వైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కల నెరవేరింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రతిష్ఠాత్మకంగా భావించి తీసుకొచ్చిన 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు' చట్టంగా మారింది. ఇప్పటికే కాంగ్రెస్‌లోని ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు.. దేశ స్వాతంత్ర్య దినోత్సవం రోజైన శుక్రవారం అధ్యక్షుడి సంతకంతో చట్ట రూపు సంతరించుకుంది. ట్రిలియన్లకొద్దీ డాలర్ల పన్ను మినహాయింపులతోపాటు 1.2 ట్రిలియన్ డాలర్ల విలువైన మెడిక్‌ఎయిడ్, ఆహార కూపన్ల కోతకు ఉద్దేశించిన చట్టమిది. దీంతోపాటు వలస సేవల విభాగానికి ఇది మరిన్ని నిధులను అందించనుంది. కాంగ్రెస్ బడ్జెట్ కార్యాలయం అంచనాల ప్రకారం.. పదేళ్లలో 3.3 ట్రిలియన్ల ద్రవ్యలోటును తీర్చనుంది.

## గూండాల రాజ్యంలా బిహార్..

రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** బిహార్ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. బిహార్ రాజధాని పట్నాలో ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా హత్యపై రాహుల్ మాట్లాడుతూ..నీతీష్ కుమార్ ప్రభుత్వం రాష్ట్రాన్ని గూండాల రాజ్యంగా మార్చిందని దుయ్యబట్టారు. నేడు బిహార్ దోపిడీ,

మిగతా 9లో..



## వరద విలయం

టెక్సాస్‌లో 51కి పెరిగిన మృతుల సంఖ్య!

అధికారులు సహాయక చర్యలు ముమ్మరం

**న్యూయార్క్(జనంసాక్షి):** అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తిన విషయం తెలిసిందే. ఈ ప్రకృతి విలయంలో మృతి చెందిన వారి సంఖ్య 51కి పెరిగింది. ఒక్క కెర్ కౌంటీలోనే 15 మంది చిన్నారులు సహా 43 మంది ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు.. అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. గ్వాడలూప్ నది ఉప్పొంగి.. మిస్టిక్ వేసవి శిక్షణా శిబిరాన్ని ముంచెత్తిన ఘటనలో గల్లంతైన 27 మంది బాలికల ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.టెక్సాస్‌లోని కొన్ని ప్రాంతాల్లో కేవలం కొన్ని గంటల్లోనే నెల రోజుల వర్షం కురిసిందని వాతావరణ నిపుణులు తెలిపారు. ఆకస్మిక వరదలతో గ్వాడలూప్ నదిలో నీటిమట్టం 45 నిమిషాల వ్యవధిలోనే దాదాపు ఎనిమిది మీటర్లు పెరిగినట్లు సమాచారం. ప్రవాహం ఉద్ధృతికి సమీప నివాసాలు, వాహనాలు కొట్టుకుపోయాయి. వరద బాధితులను కాపాడేందుకు అధికారులు హెలికాప్టర్లు, బోట్లు, డ్రోన్లను రంగంలోకి దించారు. ఇప్పటివరకు 850 మందిని కాపాడినట్లు వెల్లడించారు.మృతుల కుటుంబాలకు పోప్ లియో సంతాపం ప్రకటించారు. మరోవైపు.. అమెరికా హోం ల్యాండ్ సెక్యూరిటీ విభాగం సెక్రటరీ క్రిస్టి నోయెమ్ వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను సమీక్షించారు. దీని కోసం ట్రంప్

మిగతా 2లో..

## హిమాచల్‌లో రెడ్‌అలర్ట్


- హెచ్చరిక జారీ చేసిన అధికారులు
- కొనసాగుతున్న వర్ష బీభత్సం
- భారీ వరదల ధాటికి అల్లకల్లోలంగా రాష్ట్రం..75కు చేరిన మృతులు
- ఒక్క రోజులోనే 115-204 మిల్లీ మీటర్ల వర్షపాతం

2లో



ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధం తర్వాత తొలిసారి

## ప్రజల ముందుకు ఖమేనీ..



- టెహ్రాన్‌లో జరిగిన ఒక మతపరమైన కార్యక్రమానికి హాజరు
- ఇరాన్ సుప్రీం లీడర్ రాకతో నినాదాలతో మార్మోగిన హాలు

**టెహ్రాన్(జనంసాక్షి):** ఇజ్రాయెల్‌తో యుద్ధం తర్వాత ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తొలిసారి ప్రజల ముందుకు వచ్చారు. శనివారం సెంట్రల్ టెహ్రాన్‌లోని ఓ మసీదులో జరిగిన మతపరమైన కార్యక్రమంలో ఆయన పాల్గొన్న వీడియోను స్థానిక మీడియా ప్రదర్శించింది. ఖమేనీ ఈ కార్యక్రమానికి హాజరుకాగానే అక్కడ ఉన్న వారంతా లేచి నిలబడి.. ఆయనకు మద్దతుగా పిడికిలి బిగించి, నినాదాలు చేస్తున్న దృశ్యాలు కనిపించాయి.ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరిట ఇరాన్ పై ఇజ్రాయెల్ ఇటీవల దాడులు చేసిన విషయం తెలిసిందే. ఖమేనీ నివాసంతోపాటు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఉండే మోనిరియే ప్రాంతంలోనూ ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరపడంతో.. ఇన్ని రోజులు ఆయన రహస్య బంకర్‌లో ఆశ్రయం పొందారు. ఎటువంటి సిగ్నళ్లకు అందకుండా ఉండటానికి ఖమేనీ ఉన్న ప్రదేశంలో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్‌లను అధికారులు పూర్తిగా నిలిపివేశారు. అత్యంత రహస్య, ఉన్నతస్థాయి విభాగం ఆయనకు భద్రత కల్పించింది. సాధారణంగా దేశ అత్యున్నత స్థాయి సైనిక కమాండర్లు మృతి చెందినపుడు ఖమేనీ

మిగతా 2లో..



## రఫేల్ కొనొద్దు.. సామర్థ్యం లేదు

ప్రపంచ దేశాలకు చైనా ప్రచారం

ఇటీవల భారత్- పాకిస్థాన్ ఉద్రిక్తతల అనంతరం ఫైటర్ జెట్ పనితీరుపై సందేహాలు వ్యాప్తి చేసేందుకు ప్రయత్నాలు

గుర్తించిన ఫ్రాన్స్ సైనిక, నిఘా విభాగం అధికారులు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఫ్రాన్స్ తయారీ ప్రతిష్ఠాత్మక రఫేల్ యుద్ధ విమానాల విషయంలో చైనా కుయుక్తులు పన్నుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల భారత్–పాకిస్థాన్ ఉద్రిక్తతల అనంతరం.. రఫేల్ పనితీరుపై సందేహాలు వ్యాప్తి చేసేందుకు యత్నిస్తోందని ఫ్రాన్స్ సైనిక, నిఘా విభాగం అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఫ్రాన్స్ ఫ్లాగ్‌షిప్ యుద్ధ విమానం ఖ్యాతిని, విక్రయాలను దెబ్బతీసేందుకు బీజింగ్ యత్నిస్తోందని, దీని కోసం తన రాయబార కార్యాలయాలను ఉపయోగించుకుంటున్నట్లు

మిగతా 2లో..

శ్రీశైలం డ్యామ్‌కు కొత్త గేట్లు ఏర్పాటు చేయకపోతే

## తుంగభద్ర పరిస్థితే

- గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడు వెల్లడి
- పెరుగుతున్న జలాశయ నీటిమట్టం



**సున్నిపెంట(జనంసాక్షి):**గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడు శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలించారు. ఆనకట్ట రేడియల్ క్రస్ట్ గేట్ల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన..పదో నంబర్ గేట్ ద్వారా వచ్చే లీకేజీ వల్ల ఇబ్బందేమీ లేదన్నారు.

మిగతా 2లో..







# వరద విలయం

యంత్రాంగం అందుబాటులో ఉన్న అన్ని వనరులను ఉపయోగిస్తోందని తెలిపారు. సహాయక చర్యలు పూర్తయ్యే వరకు తమ బృందాలు విశ్రాంతి తీసుకునే ప్రసక్తే లేదని టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ వెల్లడించారు.ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలకు ఇక్కడి నదులు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. 27 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆరుగురు చిన్నారులు. వరదల్లో చిక్కుకున్న దాదాపు 200 మందికి పైగా పౌరులను సహాయక బృందాలు రక్షించాయి. మరోవైపు కెర్ కౌంటీలోని గ్వాడలూప్ నది ఉప్పొంగి సమీపంలోని మిస్టిక్ క్యాంప్ వేసవి శిక్షణా శిబిరాన్ని ముంచెత్తింది. దీంతో శిబిరంలోని 23 మంది బాలికలు గల్లంతయ్యారు. వారి కోసం అధికారులు తీవ్రంగా గాలిస్తున్నారు. బాలికల సమాచారాన్ని తెలపాలని వారి కుటుంబాలు సామాజిక మాధ్యమాల వేదికగా వేడుకుంటున్నాయి.

# కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా!

మేడిగడ్డ, కల్వకుర్తి అంటూ ఇప్పటికీ రైతులను మోసం చేయాలని చూస్తున్నారు. బీఆర్ఎస్ అసమర్థత, నిర్లక్ష్యం, నిర్వాకం కారణంగానే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయింది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కూడా ఇప్పటికీ ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి. సీకెంట్? ఫైల్స్ టెక్నాలజీతో మేడిగడ్డ నిర్మాణం చేపట్టిన విషయాన్ని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ తప్పు బట్టింది. మేడిగడ్డ మాదిరిగానే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను అదే సీకెంట్ ఫైల్స్ ఫౌండేషన్ టెక్నాలజీతో నిర్మించటంతో ప్రమాదకరంగా మారాయి. అవి అక్కరకు రాని పరిస్థితిలోనే ఉన్నాయి. గతంలో మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్ల, అక్కణ్నుంచి ఎల్లంపల్లికి లిఫ్ట్ చేసిన 160 టీఎంసీలలో దాదాపు 57 టీఎంసీల నీళ్లు మళ్లీ గేట్లు ఎత్తి సముద్రానికి పంపించి ప్రజాధనాన్ని గోదాట్లో పోసిన విషయం మరిచిపోయారా..? ఎన్డీఎస్ఏ సలహాలు, సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులపై తగిన నిర్ణయం తీసుకుంటుంది. హరీష్?రావు కల్లబొల్లి మాటలు నమ్మాల్సిన అవసరం మాకు లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసిన ప్రకారం మేడిగడ్డ దగ్గరి కన్నెపల్లి పంప్ హౌజ్? నుంచి నీటిని లిఫ్ట్ చేసి అన్నారం, అక్కడి నుంచి సుందిళ్లకు నీటిని లిఫ్ట్ చేయాలి. ఆ మూడు బ్యారేజీలు తప్పుడు సాంకేతిక పరిజ్ఞానంతో, తప్పుడు డిజైన్లతో నిర్మించిన దుర్మార్గం గత ప్రభుత్వానిది. ఆ మూడు బ్యారేజీలు ప్రమాదకరంగా ఉన్నాయని ఎన్డీఎస్ఏ హెచ్చరించింది. అయినా సరే, కన్నెపల్లి నుంచి నీటిని లిఫ్ట్ చేయాలని హరీష్?రావు పదే పదే మాట్లాడటం వెనుక ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర తప్ప రైతులకు మేలు చేసే మంచితనం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు అక్కరకు రాకుండా నిర్మించిన తమ అసమర్థతను కప్పి పుచ్చుకునేందుకు అబద్ధాలు వల్లించటం తప్ప, ప్రజల ప్రయోజనాలను బీఆర్?ఎస్? లీడర్లు మరిచిపోయారు. కల్వకుర్తి పంపులు ప్రతి ఏడాది జులై చివరిలో లేదా ఆగస్ట్ ఒకటో తేదీన స్విచాన్ చేసి వానాకాలం పంటలకు నీళ్లు అందిస్తారు. ఈసారి కూడా అదే విధానం అమలవుతుంది. అందులో రైతులు సందేహించాల్సిన అవసరం లేదు. 2019లో ఆగస్ట్ 1%శ్రీ%, 2020లో ఆగస్ట్ 31, 2021లో ఆగస్ట్ 15న, 2022లో జులై 13న, 2023లో ఆగస్ట్ 6న కల్వకుర్తి లిఫ్ట్ లు ఆన్? చేశారు. గత ఏడాది జులై 27న స్విచాన్ చేశాం. రైతుల అవసరాలు, నీటి నిల్వల ఆధారంగా సాగునీటి ప్రాజెక్టుల నీటిని ఎప్పుడు విడుదల చేయాలి. ఎంత ఆయకట్టుకు ఇవ్వాలి.. ఈసారి ఎంత సమర్థంగా వాడుకోవాలనేది ప్రభుత్వం తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుంది. కృష్ణా జలాలను ఏపీ అక్రమంగా తరలించటం వెనుక అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కుట్రలన్నీ ఇప్పటికే బయటపడ్డాయి. వాళ్ల హయంలోనే పోతిరెడ్డిపాడు కెపాసిటీ రెండింతలకు మించి 88వేల క్యూసెక్కులకు పెంచుకున్నారు. రాయలసీమ లిఫ్ట్ స్కీమ్, ముచ్చుమర్రి నుంచి రోజుకు దాదాపు ఎనిమిది నుంచి పది టీఎంసీల నీటిని ఏపీ మళ్లించుకునే కుట్రలకు బీఆర్ఎస్ దొంగచాటుగా సహకరించింది. 2004 నుంచి 2014 వరకు ఏపీ అక్రమంగా 770 టీఎంసీలు కృష్ణా జలాలు తీసుకపోతే.. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పాలనలో ఏపీ ప్రభుత్వం ఏకంగా 1225 టీఎంసీల నీళ్లు అక్రమంగా తీసుకుపోయినట్లు రికార్డులున్నాయి. బీఆర్ఎస్ పాలకులు తెలంగాణ ప్రయోజనాలను ఎలా తాకట్టుపెట్టారో తెలియజేసేందుకు ఇంతకు మించిన సాక్ష్యమేముంటుంది... ? ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి వరకు గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గోదావరి బేసిన్ లో, కృష్ణా బేసిన్ లో ఎక్కువ విస్తీర్ణంలో పంట లు సాగు చేసింది, ఎక్కువ సాగునీటిని వినియోగించింది, ఎక్కువ పంట పండించింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే సాధ్యమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం. వానాకాలం పంటలకు పెట్టుబడి సాయంగా రైతులకు అందించే ఆలోచన చేసింది మా ప్రభుత్వం. కేవలం 9 రోజుల రికార్డు వేగంతో రూ.9 వేల కోట్లు రైతు భరోసా పంపిణీ చేసిన ఘనత మాది. గతంలో బీఆర్ఎస్ ఎకరానికి రూ.5 వేల సాయం అందిస్తే.. ఎకరానికి మా ప్రభుత్వం రూ.6 వేల సాయం అందించింది. గత ప్రభుత్వం కంటే ఎక్కువగా ఏకకాలంలో రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేసింది. గతంతో పోలిస్తే సాగునీటి వనరులను వినియోగించటంలోనూ మా ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం సమర్థవంతంగా పని చేసింది. రైతులకు ఆర్థికంగా భరోసా ఇవ్వటంతో సాగు విస్తీర్ణం పెరిగింది. పంటల దిగుబడి రికార్డు స్థాయికి ఎదిగింది. పంట ఉత్పత్తుల కొనుగోళ్లు పెరిగాయి. అందుకే రైతు మేలు కోరే కార్యక్రమాలు చేపట్టడంలో మా ప్రభుత్వం విజయం సాధించిందని చెప్పుకునేందుకు గర్వపడుతున్నాం. ఇప్పటికైనా హరీశ్ రావు అబద్ధాలు మాట్లాడటం మానుకోవాలని హితవు పలుకుతున్నాం.

## నీళ్లివ్వకుండా రైతులకు ఇబ్బందులు పెడుతున్నారు

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నీటి విలువ తెలియని వాళ్లు పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలపై కోపంతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు."మేడిగడ్డ నుంచి 73,600 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. నీటిని తీసుకునే అవకాశం ఉన్నా.. ఎందుకు తీసుకోవట్లేదు?. నీటిని ఎత్తిపోసేందుకు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే 15 జిల్లాలకు సాగునీరు అందుతుంది. ఎస్సారెస్పీ కింద పంటలు వేయాలా.. వద్దా? అని రైతులు ఆలోచిస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తోంది. పోలవరంలో డయాఫ్రంవాల్ కొట్టుకుపోతే అక్కడికి ఎన్డీఎస్ఏ ఎందుకు పోలేదు? ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలిపోతే ఎందుకు రాలేదు?కన్నెపల్లి, కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయకపోతే రైతులతో కలసి ఉద్యమిస్తాం. శ్రీశైలానికి వరద వచ్చి 36 రోజులైనా కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయలేదు. రెండు రోజుల్లో శ్రీశైలం గేట్లు ఎత్తే అవకాశం ఉంది. వెంటనే ఆన్ చేస్తారో.. లేదో ప్రభుత్వం ఆలోచించుకోవాలి. ఉత్తర తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సాగు, తాగునీటి ఇబ్బంది వచ్చే అవకాశం ఉంది. వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేయాలి. కాళేశ్వరం కింద లక్షలాది ఎకరాలకు నీరు అందించాలి. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే కేసీఆర్ నాయకత్వంలో కదులుతాం. అన్ని జిల్లాల రైతులతో వెళ్లి కన్నెపల్లి మోటార్లు ఆన్ చేస్తాం. పరిస్థితి తీవ్రస్థాయికి చేరకముందే కళ్లు తెరిచి రైతులకు సాగునీరు ఇవ్వాలి.కేసీఆర్ ఆదేశాలతోనే ప్రెస్మీట్ పెట్టాం. ఆయనే నాయకత్వం వహిస్తానని చెప్పారు. ప్రభుత్వం నీళ్లు ఇస్తే మంచిది. మోటార్లు ఆన్ చేసి నీళ్లు ఎత్తిపోయకుంటే రైతులతో కదులుతాం. వారి ప్రయోజనాల కోసం ఎంతవరకైనా పోరాడతాం. రాష్ట్ర, రైతుల ప్రయోజనాల కోసం పోరాటం చేస్తామని కేసీఆర్ చెప్పారు." అని హరీశ్రావు తెలిపారు.

## శ్రీశైలం డ్యామ్‌కు కొత్త గేట్లు ఏర్పాటు చేయకపోతే తుంగభద్ర పరిస్థితే

– గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడు వెల్లడి

గేటు నుంచి నీటి లీకేజీ 10శాతం కంటే తక్కువగా ఉందని తెలిపారు. రేడియల్ క్రస్ట్ గేట్లకు క్రమం తప్పకుండా పెయింటింగ్ వేయాలని సూచించారు. మరో ఐదేళ్లకైనా రేడియల్ క్రస్ట్ గేట్లు కొత్తవి ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. కొత్త గేట్లు ఏర్పాటు చేయకపోతే తుంగభద్ర పరిస్థితి ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. ఆనకట్ట నుంచి 60 మీటర్ల దూరంలో ప్లంజ్‌పూల్ ఉందని, దాని వల్ల శ్రీశైలం ఆనకట్ట పునాదులకు ఎలాంటి ప్రమాదం లేదన్నారు.

**శ్రీశైలం జలాశయానికి పెరుగుతున్న వరద ప్రవాహం**

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1,30,780 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయంలోకి చేరుతోంది. శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 67,399 క్యూసెక్కులుగా ఉంది. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,084 క్యూసెక్కులు విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 878.40 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 179.89 టీఎంసీలకు చేరింది.

## యుద్ధం తర్వాత తొలిసారి ప్రజల ముందుకు ఖమేనీ..

ప్రార్థనలు చేస్తారు. కానీ ఇజ్రాయెల్‌తో జరిగిన యుద్ధంలో మరణించిన ఇరాన్ కీలక సైనిక కమాండర్లు, అణు శాస్త్రవేత్తలకు నిర్వహించిన అంతిమయాత్రకు కూడా ఖమేనీ హాజరవ్వలేదు. చివరిసారిగా ఇరాన్ సుప్రీంనేత గత నెల 11న సైనిక కమాండర్ల సమావేశంలో కనిపించారు. యుద్ధం ముగిసిన తర్వాత ఆయన ఇరాన్ ప్రజలను ఉద్దేశించి ఓ వీడియోను విడుదల చేసినా.. బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడా కనిపించలేదు.



# హిమాచల్‌లో రెడ్‌అలర్ట్



సిమ్లా(జనంసాక్షి):హిమాచల్ ప్రదేశ్‌లో వర్ష బీభత్సం కొనసాగుతోంది. మండి జిల్లాలో భారీ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య 75కు చేరింది.రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన రహదారులపై కొండచరియలు విరిగిపడటం.. మెరుపు వరదలు, కుంభవృష్టితో పరిస్థితి దారుణంగా ఉంది. చాలా చోట్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 240 రహదారులపై రాకపోకలు కష్టంగా మారినట్లు అధికారులు వెల్లడించారు. వీటిల్లో ఒక్క మండి జిల్లాలోనే 176 మార్గాలున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లో ఒక్క రోజులో 115–204 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. 204 మిల్లీ మీటర్లు అతి తీవ్ర వర్షపాతం కిందకు వస్తుంది.హిమాచల్ ప్రదేశ్‌లోని కంగ్రా, సిర్మార్, మండి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రానున్న 24 గంటల్లో చంబా, కంగ్రా, మండి, శిమ్లా, సిర్మార్ జిల్లాల్లో మెరుపు వరదలు రావొచ్చని హెచ్చరించింది. ఉనా, బిలాస్‌పూర్, హమిర్‌పూర్, చంబా, శిమ్లా, కుల్లు జిల్లాలో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. చాలా చోట్ల కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉందన్నారు. బలహీనమైన నిర్మాణాల్లో ప్రజలను ఉండొద్దని హెచ్చరించారు.ఐటీబీపీ దళాలు సహాయ చర్యల్లో పాల్గొంటున్నాయి. దీనికి తోడు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ సాయం తీసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ ప్రభుత్వానికి సూచించారు.

## డిప్లొమా కోర్సు ఇంటర్‌కు సమానమే'

తనకు ఇంటర్మీడియట్ అర్హత లేదంటూ డీఈఈ కోర్సులో కౌన్సెలింగ్‌కు అనుమతించలేదు. దీనిని సవాల్ చేస్తూ హరీశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది పానుగంటి విజయకుమార్ వాదనలు వినిపించారు. డిప్లొమా కోర్సు ఇంటర్మీడియట్‌కు సమానమేనని 2001లో ప్రభుత్వం జీవో 112 జారీ చేసింది తెలిపారు. పిటిషనర్ డీఈఈ కోర్సు ఎంట్రన్స్ పరీక్షలో ర్యాంకు సాధించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్?కు వెళితే ఇంటర్మీడియట్ కోర్సు లేదంటూ అతనిని నిరాకరించారని వివరించారు.ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ పిటిషనర్ డీఈఈ కోర్సు పూర్తి చేశాక, సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టుకు ఎంపిక కావచ్చని, అలాంటప్పుడు తెలుగు, ఆంగ్ల భాషల సబ్జెక్టులు అవసరమన్నారు. డిప్లొమాలో అవి ఉండవని, అందువల్ల ఆ అభ్యర్థికి అర్హత లేదని వివరించారు.ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి, డిప్లొమా జారీ చేసిన సాంకేతిక బోర్డు అది ఇంటర్మీడియట్‌కు సమానమైన కోర్సుగా పేర్కొన్నందున ఇంటర్ అర్హత లేదని ప్రవేశం నిరాకరించడానికి వీలుకాదని స్పష్టం చేశారు. ప్రవేశ పరీక్షలో అర్హత పొందితే అడ్మిషన్ ఇవ్వాలని కన్వీనర్‌ను ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది.గతేడాదితో పోల్చితే మూడు రెట్లు : రాష్ట్రంలో డీఈడీ కోర్సునకు అభ్యర్థుల నుంచి డిమాండ్? పెరుగుతోంది. రెండేళ్ల క్రితం డీఈడీ చదివి టెట్? పాసైతే ప్రభుత్వ పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) ఉద్యోగాలకు సులభంగా ఎంపిక అవ్వొచ్చనే అభిప్రాయం ఉండేది. గతేడాది డీఈఈ సెట్‌కు 14,036 దరఖాస్తుల చేయగా, ఈ సంవత్సరం పోటీపడే వారి సంఖ్య మూడు రెట్లు పెరిగి 43,615 కు చేరుకుంది. దానిలో పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య 33,821.

# ప్రజాపాలనతో పేదల ఇళ్లు సాకారం

సంవత్సరాల తరువాత చెల్లింపులు చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈరోజు వారు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని డిప్యూటీ సీఎం వివరించారు. చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఒకటి తర్వాత ఒకటి సంక్షేమ పథకాన్ని అమలు చేసుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ రోజుకు 18 గంటల పాటు పనిచేస్తూ రూపాయి రూపాయి పోగు చేసి ప్రతి పైసా పేదల కోసం ఖర్చు పెడుతున్నాం అన్నారు. గత దశాబ్ద కాలంగా ఇళ్ల కోసం పేదవారు కళ్ళు కాయలు కాసేలా చూసిచూసి అలసిపోయారు, ఇందిరమ్మ ప్రభుత్వం వస్తేనే ఇంటి కల నిజమవుతుందని ప్రజా ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని తెలిపారు. ప్రజలు కోరుకున్న విధంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ఒక్కో ఇంటికీ 5 లక్షల రూపాయలు ఖర్చు చేసి రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో నాలుగున్నర లక్షల ఇళ్లను ఈ ఏడాది నిర్మిస్తున్నాం అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం మొదటి ఏడాది 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నాం పేదల ఇళ్ల కోసం ఒక ఏడాదిలో ఇంత పెద్ద మొత్తంలో దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడం లేదని తెలిపారు. మనసున్న ప్రభుత్వం పేదల బాధలను అర్థం చేసుకొని, కేవలం కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకు మాత్రమే కాకుండా నిజమైన పేద వాళ్ళందరికీ ఇల్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కార్యక్రమం ఒక్క రోజులో తీసుకుంది కాదు అన్నారు,ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షుడు హోదాలో సీఎం రేవంత్ రెడ్డి కొన్నిచోట్ల పాదయాత్ర మరికొన్ని చోట్ల బహిరంగ సభలు నిర్వహించగా, ప్రతిపక్ష నేతగా తాను ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నాలుగు నెలలపాటు పీపుల్స్ మార్చ్ పేరిట నడివేసవిలో సుదీర్ఘ పాదయాత్ర చేశానని ఆ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేక పేదలు పడుతున్న బాధలు గుర్తించి నిజమైన పేదలందరికీ ఇల్లు నిర్మిస్తామని మాట ఇచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. పేదవాడు ఇల్లు కట్టుకోవడం అనేది ఓ సుదీర్ఘ కల, కొద్దిమంది ఈ కల నెరవేరకుండానే ప్రాణాలు కోల్పోయారు అని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకే ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని పేదవారు ఏ ఒక్కరూ ఉండకూడదని, ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో బతికేందుకు ఎన్ని వేల కోట్లు అయినా ఖర్చు పెట్టేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. ఇల్లు లేని పేదలు, కూలీలు తాత్కాలిక నివాసాలకు కిటికీలు, తలుపులు లేకుండా పడిన ఇబ్బందులను పాదయాత్ర సమయంలో తన చేయి పట్టుకుని చూపించిన ఉదంతాలను తాను ఇంకా మరవలేదు అన్నారు. తలుపులు కిటికీలు లేక బడికి పోయిన బిడ్డ కోసం వండిన అన్నాన్ని కుక్కలు తిని పోయిన దయనీయమైన పరిస్థితులను తన పాదయాత్ర సమయంలో పేదలు వివరించిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.ప్రజల అవసరాల ఎ జెండాగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుంది రాష్ట్రంలో కోటి 12 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నాం అన్నారు. రేషన్ బియ్యం వండుకునేందుకు పేదల కోసం 500 కే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని, పేదవారిపై భారం పడకుండా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ పంపిణీ చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు పంపిణీ చేస్తున్న పని చేసుకునే ఓపిక ఉన్న వారి కోసం ఉపాధి కార్డు ఇచ్చి 100 రోజుల పని కల్పిస్తున్నాం, ఇంట్లో చదువుకునే పిల్లలు ఉంటే రెసిడెన్షియల్ విద్యార్థులకు 40 శాతం డైట్ 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలు పెంచామని తెలిపారు. కాలేజీలకు వెళ్లే పిల్లల కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తున్నాం, చదువు పూర్తి చేసుకున్న వారి కోసం 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని వివరించారు. చదువుకున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగం రాక శక్తి, ఆసక్తి ఉన్న యువత కోసం 8,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకువస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. ఇంట్లో వారికి ఆరోగ్యం బాగా లేకపోతే 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం చేయించుకునే అవకాశాన్ని ప్రజా ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర తోపాటు సన్న ధాన్యం పండించిన రైతులకు బోనస్ కింద క్వింటాకు 500 రూపాయలు చెల్లిస్తున్నాం అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రెండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేశాం ఇందుకోసం 21 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రుణమాఫీ తో పాటు పెట్టుబడి సాయం కింద ప్రతి సంవత్సరం సీజన్ కు 6,000 చొప్పున 12 వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం, ఈ వానాకాలం సీజన్ కు తొమ్మిది రోజుల వ్యవధిలోనే తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం రైతు భరోసా కోసం నేటి వరకు 17,500 కోట్లు వెచ్చించినట్టు తెలిపారు. మహిళలను మహారాణులుగా కొలవాలని మన నాగరికత, సంస్కృతి చెబుతుందనీ డిప్యూటీ సీఎం అన్నారు. మహిళల కోసం ఇందిరా క్రాంతి పదం ద్వారా డ్వాక్రా సంఘాలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాం ఐదు సంవత్సరాల కాలంలో కనీసం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నామని తెలిపారు.

## వారసుడి ఎంపిక ప్రక్రియ నిర్ణయాధికారం దలైలామాకు లేదు

### భారత్‌లో చైనా రాయబారి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**తన వారసుడిని ఎంపికచేసే ప్రక్రియను నిర్ణయించే అధికారం దలైలామాకు లేదని బీజింగ్ మరో సారి ప్రకటించింది. ఈ మేరకు భారత్‌లోని చైనా రాయబారి షూ ఫెయిహాంగ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.టిబెట్ బౌద్ధ గురువు పునర్జన్మ విధానం ఆయన నిర్ణయించకూడదన్నారు.దలైలామా పునర్జన్మ విధానంలో కచ్చితంగా తెలుసుకోవాల్సిన అంశాలు: దలైలామా విధానం కొనసాగుతుందని 14వ దలైలామా నిర్ధరించారు. టిబెటిన్ బౌద్ధంలో ఓ ప్రత్యేకమైన విధానంలో వారసుడి ఎంపిక జరుగుతుంది. లివింగ్ బుద్ధ విధానంలో దాదాపు 700 సంవత్సరాలుగా పునర్జన్మ విధానం కొనసాగుతోంది. ప్రస్తుతం చైనాలోని జిజాంగ్, టిబెట్, సిచువాన్, యునాన్, గన్సు, క్వింగ్‌హాయ్ ప్రావిన్స్‌ల్లో దాదాపు 1,000 రకాల పునర్జన్మ విధానాలను అనుసరిస్తున్నారు. సుదీర్ఘ చారిత్రక సంప్రదాయానికి 14వ దలైలామా ఓ భాగం. అంతకంటే ఎక్కువ కాదు. ఆ సంప్రదాయాలు ఆయనతోనే మొదలు కాలేదు.. ఆయనతోనే అంతం కావు. పునర్జన్మ విధానాన్ని కొనసాగించాలా.. పక్కన పెట్టాలా అనేది నిర్ణయించే అధికారం ఆయనకు లేదు" అని పేర్కొన్నారు.దలైలామా వారసుడి ఎంపికై భారత్ ప్రభుత్వం తమ కచ్చితమైన వైఖరిని ప్రకటించిన మర్నాడు చైనా రాయబారి స్పందించడం విశేషం. జులై 2వ తేదీన కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు మాట్లాడుతూ 'ఆచారాలను కొనసాగించే హక్కు దలైలామాకు ఉంది' అని వ్యాఖ్యానించారు. దీంతో ఇన్నాళ్లూ చైనా చేస్తూ వస్తున్న వాదనలకు ఆయన కౌంటర్ ఇచ్చినట్లైంది.



**వారసుడి ఎంపిక ఇలా..**

కొత్త దలైలామాను గుర్తించడానికి చాలా సమయం పడుతుంది. ప్రస్తుత 14వ దలైలామాను గుర్తించేందుకు నాలుగేళ్ల సమయం పట్టింది. దలైలామాగా ఉన్నవారు శరీరాన్ని విడిచి వెళ్లిన తర్వాత లామో లాత్సో సరస్సు వద్ద తపస్సు చేసే అత్యున్నత స్థాయి బౌద్ధ సన్యాసులకు కొత్త అవతారంలో సాక్షాత్కరిస్తారని నమ్మకం. బౌద్ధ సన్యాసులకు ఆయన కలలో కనిపిస్తారని విశ్వసిస్తారు. దలైలామా కాలధర్మం చెందిన తర్వాత వారి పార్థివ దేహ భంగిమ ఏ దిక్కువైపుగా తిరిగి ఉంటే ఆ దిక్కు నుంచే కొత్త దలైలామాను వెతకడం ప్రారంభిస్తారు. పార్థివ దేహాన్ని దహనం చేసిన తర్వాత వెలువడే పొగ ఎటువైపు వీస్తుందో ఆ మార్గానా అన్వేషణ జరుగుతుంది. ఎవరైనా బాలుడు దలైలామా పోలికలతో కనిపిస్తే అతడికి దలైలామా వినియోగించిన వస్తువులను చూపిస్తారు. వాటిని అతడు గుర్తిస్తున్నాడా.. లేదా.. అని తెలుసుకుంటారు. 13వ దలైలామా వస్తువులను రెండేళ్ల వయసులో ఉన్న టెంజిన్ గ్యాట్సో గుర్తుపట్టిన వెంటనే ఆయనను దలైలామాగా ఎంపిక చేశారు. అప్పటి నుంచి ఆయనకు శిక్షణ ఇచ్చారు. అయితే దలైలామా తర్వాతి స్థానం పంచెన్ లామాది. వీరు టిబెట్‌లోని ప్రసిద్ధ బౌద్ధ మఠం తాశీ లున్ పోకి మఠాధిపతిగా ఉంటారు. వీరే దలైలామా వారసుడిని గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తారు.

## ఆ వృద్ధురాలికి సాయం చేయండి..

### ఓ టీవీ ఛానెల్ కథనంపై స్పందించిన సీఎం రేవంత్

**హైదరాబాద్(జనంసాక్షి):** ఓ ప్రముఖ టీవీ ఛానెల్ కథనాలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం రామన్నపేటకు చెందిన వృద్ధురాలికి సాయం చేయాలని ఆ జిల్లా కలెక్టర్‌ను సీఎం ఆదేశించారు. ముగ్గురు అంధ కుమారులకు సపర్యలు చేస్తున్న వృద్ధురాలు శాంతాబాయిపై ఓ టీవీ ఛానెల్‌లో కథనాలు వచ్చాయి. 'అంధ కుమారులతో అవ్వ అరణ్య రోదన' పేరిట కథనం ప్రసారమైంది. దీనిపై స్పందించిన సీఎం.. శాంతాబాయిని ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

## రఫేల్ కొనొద్దు.. సామర్థ్యం లేదు

వారు భావిస్తున్నారు.ఇప్పటికే రఫేల్ కోసం ఆర్డర్ చేసిన దేశాల్లో.. ముఖ్యంగా ఇండోనేషియాలో చైనా దుష్ప్రచారం చేస్తున్నట్లు ఫ్రాన్స్ ఇంటెలిజెన్స్ సర్వీస్ గుర్తించిందని ఓ వార్తాసంస్థ పేర్కొంది. చైనా దౌత్య కార్యాలయాల్లోని రక్షణశాఖ అధికారులు.. యుద్ధక్షేత్రంలో రఫేల్‌లు పేలవంగా పనిచేశాయని చెబుతూ వాటి అమ్మకాలను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని తెలిపింది. ఇప్పటికే ఆర్డర్ చేసిన దేశాలకు.. మరిన్ని రఫేల్‌లు కొనుగోలు చేయొద్దని, ఆసక్తి చూపుతున్న ఇతర దేశాలకు చైనా తయారీ యుద్ధ విమానాలు తీసుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం.ఇటీవల ఉద్రిక్తతల సమయంలో భారత్‌కు చెందిన 5 యుద్ధ విమానాలను నేలకూల్చామని, వాటిలో మూడు రఫేల్‌లు ఉన్నాయని పాక్ తెలిపింది. యుద్ధ విమానాలు కోల్పోయిన విషయాన్ని అంగీకరించిన భారత్.. వాటి సంఖ్యపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. భారత్ మూడింటిని కోల్పోయినట్లు ఆధారాలు ఉన్నాయని, వాటిలో ఒకటి రఫేల్ ఉందని ఫ్రాన్స్ వైమానిక దళ చీఫ్ జనరల్ జెరోమ్ బెల్లాంజర్ వెల్లడించారు. యుద్ధక్షేత్రంలో రఫేల్‌కు నష్టం వాటిల్లడం ఇదే మొదటిసారని సమాచారం. ఈ క్రమంలోనే వాటిని కొనుగోలు చేసిన దేశాలు.. పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తినట్లు ఫ్రాన్స్ అధికారులు తెలిపారు.ఈ క్రమంలోనే రఫేల్ ప్రతిష్ఠకు భంగం వాటిల్లకుండా కాపాడేందుకు ఫ్రాన్స్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పాకిస్థాన్, దాని మిత్రదేశమైన చైనా నుంచి ఆన్‌లైన్‌లో తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆరోపించారు. భారత్– పాక్ ఉద్రిక్తతల వేళ కొత్తగా వెయ్యికిపైగా సోషల్ మీడియా ఖాతాలు పుట్టుకొచ్చాయని, చైనా సాంకేతికతపై కథనాలు వ్యాప్తి చేశాయని తెలిపారు. అయితే.. ఈ ఆరోపణలను చైనా కొట్టిపారేసింది. తమ సైనిక ఎగుమతుల విషయంలో బాధ్యతాయుతమైన విధానాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపింది.ఫ్రాన్స్‌కు చెందిన దసో ఏవియేషన్ ఇప్పటివరకు 533 రఫేల్‌లను విక్రయించింది. ఈజిప్ట్, భారత్, ఖతార్, గ్రీస్, క్రొయేషియా, యూఏఈ, సెర్బియా వంటి దేశాలు కొనుగోలు చేసిన జాబితాలో ఉన్నాయి. ఇండోనేషియా 42 యుద్ధ విమానాలకు ఆర్డర్ చేసింది. ప్రత్యామ్నాయాల గొప్పతనాన్ని, ముఖ్యంగా చైనా డిజైన్‌ను ప్రోత్సహించే క్రమంలో తప్పుడు ప్రచారం ద్వారా రఫేల్‌ను లక్ష్యంగా చేసుకున్నారని ఫ్రాన్స్ రక్షణ శాఖ ఆరోపించింది.'రఫేల్‌ను కొంతమంది యాదృచ్ఛికంగా లక్ష్యంగా చేసుకోలేదు. శక్తిమంతమైన ఈ యుద్ధ విమానం.. ఫ్రాన్స్ సామర్థ్యానికి ప్రతీక. దీన్ని టార్గెట్ చేసుకోవడం ద్వారా.. మా దేశ విశ్వసనీయతను దెబ్బతీసేందుకు యత్నించారు" అని పేర్కొంది.

### ప్రతి అడుగు పచ్చదనం వైపు..

# సింగరేణి పచ్చదనంతో నిండాలి



### సిఎండి బలరామ్

**మంచిర్యాల, జూలై 06 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రామగుండం -1 ఏరియాలో సింగరేణి సిఎండి ఎన్. బలరామ్ పార చేత పట్టుకొని స్వయంగా 500 మొక్కలు నాటి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. తెలంగాణ ట్రీ మ్యాన్‌గా పేరు తెచ్చుకున్న ఎన్. బలరామ్ 2019 నుండి ఇప్పటి వరకు ఆయన సింగరేణి వ్యాప్తంగా 52 ప్రదేశాలలోస్వయంగా 19,570 మొక్కలను నాటగా అవి నేడు వనాలుగా పెరుగుతున్నాయి. ఆదివారం నాటి కార్యక్రమంలో ఆయనతోపాటు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ లలిత్ కుమార్ ఇంకా ఇతర అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కూడా పాల్గొని మరో 500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని , ప్రతి అడుగు పచ్చదనం చేసేలా ప్రతి ఒక్కరూ తమకు గల ఖాళీ ప్రదేశాల్లో కనీసం మూడు మొక్కలను నాటాలని ,వాటిని పెంచాలని కోరారు. భావితరాలకు మన వారసులకు మనం ఆస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని మొక్కలను పెంచి వారికి అందిస్తే అదే గొప్ప ఆస్తి అని ఆయన పేర్కొన్నారు.సింగరేణి సంస్థ ఇప్పటికే 14 వేల హెక్టార్లలో ఏడు కోట్లకు పైగా మొక్కలను నాటిందని ,అవి నేడు పెద్ద వనాలుగా పెరుగుతున్నాయి అన్నారు. కాబట్టి సింగరేణి ప్రాంతాలు ఇతర ప్రాంతాల కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు కలిగి ఉంటున్నాయని, ఇది కేవలం మొక్కలు నాటడం వలన మాత్రమే సాధ్యపడిందన్నారు. కొత్త గనులు ప్రారంభిస్తున్నప్పుడు, రోడ్ల విస్తరణ సందర్భంగా అక్కడ ఉన్న వృక్షాలను తొలగించాల్సి వచ్చినప్పుడు వాటిని నరికి వేయకుండా వాటిని ట్రాన్స్ లోకేషన్ పద్ధతిలో వేరేచోటికి తీసుకెళ్లి తిరిగి నాటడం జరిగిందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు వ్యక్తిగతంగా ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటుతూ వస్తున్నానని, తాను నాటిన మొక్కలు 40 మినీ వనాలుగా పెరగడం ఎంతోసంతోషంగా ఉందన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ ఏడాది 45 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుందని ,ఇప్పటికే సుమారు ఐదు లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. అన్ని ఏరియాల్లో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ ఒక సంస్థకు ఉన్నతాధికారిగా చైర్మన్ గా ఉన్న ఎన్. బలరామ్ స్వయంగా మొక్కలు నాటుతూ అందరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ అధ్యక్షులు బి. మల్లేష్, ఏఐటియుసి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ , ఏరియా ఉన్నతాధికారులు ఎజంట్స్ మేనేజర్లు, మరియు కార్మికులు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విప్లవకారులతో శాంతి చర్చలు జరపాలి

### ఆదివాసీలపై జరుగుతున్న మారణకాండను నిలిపివేయాలి : విరసం ఆవిర్భావ సభలో వక్తలు




**హైదరాబాద్, జూలై 06 (జనంసాక్షి) :** విప్లవ రచయితల సంఘం 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా విరసం ఆధ్వర్యంలో "కాల్పుల విరమణ ఒప్పందాలు – విప్లవధ్యమ పంథా: మార్క్సిస్ట్ దృక్పథం" అనే అంశంపై సుంధరయ్య విజ్ఞన కేంద్రంగా 55వ ఆవిర్భావ సభ నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా సభలో అజిత్ మాట్లాడుతూ విప్లవోద్యమం విలువలకు కట్టుబడి ఉంటుందని, చరిత్రలో ఎన్ని నిర్బంధాలు విధించిన విప్లవోద్యమం దాని పంథాని మార్చుకోకుండా నిర్బంధాన్ని ఎదురించిందని, ప్రస్తుత కాలంలో ఎంత రాజ్య నిర్బంధం ఉన్న విప్లవోద్యమం ఏకాకి కాకుండా నిలబడుతుందని అన్నారు. తమిళనాడు లాంటి రాష్ట్రాల్లో కగార్‌కి వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు ఆందోళనలు చేపట్టాయి అన్నారు. రానున్న రోజుల్లో మోడి ప్రభుత్వం మరింత నిర్బంధం ప్రజలపై ఉద్యమకారులపై అమలు చేస్తుందని దానికి వ్యతిరేకంగా విప్లవోద్యమ వ్యూహాలు ఉంటాయని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్మికుల, రైతుల, నిరసనలే వాటికి నిదర్శనం అన్నారు. యువత మారుతున్న కాలానికి సామాజిక మాధ్యమాల కేంద్రంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు, సామ్రాజ్యవాద దేశాలు వాటి ఆర్థిక లక్ష్యాలను కాపాడుకోవడానికి సుంకాలు, ఆంక్షలు అమలు చేస్తున్నాయి అన్నారు.

వరలక్ష్మి మాట్లాడుతూ.. చర్చలు జరపము అనే హక్కు ప్రభుత్వానికి లేదని, చర్చలే లేకపోతే ప్రజాస్వామ్యానికి అర్థం లేదని అన్నారు, ఆదివాసీలను, విప్లవ కారులను చంపడం అంటే దేశ సంపదని కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పే కుట్రలో భాగమే అన్నారు. జార్ఖండ్ లాంటి రాష్ట్రాలలో వేలకొద్ది ఆదివాసీలను జైళ్ళలో నిర్బందిస్తున్నారని, ఆయుదాలు పట్టుకున్న పేరుతో విప్లవ కారులతో ప్రబుత్వం చర్చలు జరపడం లేదని కానీ , ఆయుధాలు పట్టుకున్న సంస్థలతో ప్రబుత్వాలు గతంలో చాలా చర్చలు జరిపాయి అని అన్నారు. కానీ ఆదివాసీలను, అడివిని నిర్మూలించడానికే మావోయిస్టులతో చర్చలు జరపడం లేదని అన్నారు. ప్రభుత్వం జవాబుదారిగా కాకుండా ఆర్ఎస్ఎస్ బంటులాగా వ్యవహిరిస్తుందని విమర్శించారు. ఒకపక్క సుప్రీం కోర్టు ప్రజలను చంపే హక్కు లేదంటుంటే ప్రభుత్వాలు మాత్రం కగార్ పేరుతో హత్య ఖండను కొనసాగిస్తున్నాయాని, ఆపరేషన్ కగర్‌ని నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**తెలంగాణాలో కాల్పుల విరమణ – ఆవశ్యకత**

ఈ సెషన్‌కు విరసం కార్యవర్గ సభ్యుడు పాణి అధ్యక్షత వహించారు. మావోయిస్టులు సమాజ అవసరాన్ని, ప్రజల అవసరాన్ని గుర్తించారు కాబట్టి చర్చల ప్రతిపాదన చేశారని అన్నారు. ప్రభుత్వాలు కూడా రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించి చర్చలకు ముందుకు రావాలని అన్నారు. ప్రొ. రమా మెల్కోటే మాట్లాడుతూ చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఒక మూహోరటం పెట్టుకుని మనుషులను చంపడం రాజ్యాంగ వ్యతిరేకం అని అన్నారు. మనుషులను చంపేసి వనరులను కార్పొరేట్లకు ఇస్తే ఏమి మిగులుతుంది అని అన్నారు. అంబటి నాగయ్య మాట్లాడుతూ రాజ్యాంగమే ప్రాతిపదికగా సామజిక పరివర్తన దాని లక్ష్యం అని అన్నారు. తెలంగాణకు విస్తరించే ఉద్దేశంతోనే అమిత్ షా తెలంగాణ సమాజాన్ని శత్రువుగా భవించారని అన్నారు, ఫెడరల్ సభావాన్ని చంపిండే వీళ్ళని బంధి పోట్లుగా రాష్ట్రాలని దోచుకుంటున్నారని అన్నారు.

ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ షెడ్యూల్డ్ 5 అనేది స్వయంప్రతిపత్తి కలిగి ఉందని, అలాంటి వాటికి ప్రత్యక చట్టాలు ఇస్తూ ఉన్నవాటిని గౌరవించాలని అన్నారు, బస్టర్ లో శాంతి బద్రతలకు పేరుతో హింస జరుగుతుందని ,ప్రజలను వెల్లగొట్టి గ్రామాలను తరిమేస్తున్నారని ప్రజలు శాంతిగా బ్రతికే అవకాశాలు కోల్పోయారని ఇలాంటి సందర్బంలో శాంతి చర్చలు జరపలని ఆయన డిమాండ్ చేశారు. విరసం కార్యవర్గ సభ్యుడు పాణి మాట్లాడుతూ తెలంగాణలో కాల్పుల విరమణ తొలిదశలోనే ఉందని జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం, మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం తో పని చేస్తున్నాయని అన్నారు,తెలంగాణలో ప్రజా స్వామ్యానికి ఈ కాల్పుల విరమణ ప్రక్రియ ఎలా మేలు చేస్తుందని ఆలోచించాలని అన్నారు. పోటు రంగరామ మాట్లాడుతూ తెలంగాణలో కాల్పుల విరమణ డిమాండ్ చేస్తున్న సందర్బంలో ప్రభుత్వం కాల్పుల విరమణ చేపట్టాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేనంత విదంగా కార్పొరేట్ శక్తుల కోసం ప్రభుత్వాలు ప్రయత్నిస్తూ ఆదివాసీలను హత్య చేస్తున్నారని అన్నారు. సాదినేని వెంకటేశ్వరావ్ మాట్లాడుతూ.. పంచాయత్ రాజ్ చట్టాలను ప్రభుత్వాలు ఉల్లంగిస్తూ ఆదివాసిల హక్కులను కాలరాస్తున్నారని, భూమాలను దోచుకుంటూ అడివిని దోచుకుంటున్నారని అన్నారు. ప్రశ్నిస్తున్న వారిపై నిర్బంధాలు విదిస్తూ జైళ్ళలో పెడుతున్నారని, ఆపరేషన్ కగర్ పేరు మిద హత్య ఖండను కొనసాగిస్తున్నారని అన్నారు. పంచాయత్ రాజ్ చట్టాలను గౌరవిస్తూ ఆదివాసిలకు అడివిపై సంపూర్ణ హక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ సాహిత్యంపై విరసం చేదిరిపోని ముద్ర వేసింది, తెలంగాణలో ఉండే చైతన్యం ఎక్కడ లేదు , 2004 లో మరియు ఇప్పుడు శాంతి చర్చలకు తెలంగాణ ప్రయత్నం చేస్తుందాని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతుందని, శాంతి చర్చలను ఆహ్వానిస్తున్నాం అని ముక్యమంత్రి అన్నారని అన్నారు. పోలీస్ యంత్రాంగం వల్లే శాంతి చర్చలు విఫలం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వాలు చర్చల సంధర్భంలో ద్వంద వైకరి చూపిస్తున్నాయని అన్నారు. మావోయిస్టుల డిమాండ్ అంతా ప్రజల కనీస అవసరాల చుట్టే తిరుతాయి అని అవి గౌరవించి ఆదివాసీలను, దేశ పౌరులను చంపడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు.




# హైదరాబాద్‌లో ఘనంగా మొహర్రం

**హైదరాబాద్ జులై6 (జనంసాక్షి) :** మొహర్రం పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్ బిబికా ఆలం వద్ద మొర్రారం ముగింపు ( ఆశురా) వేడుకల సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించి నగర ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలని కోరుతూభక్తి శ్రద్ధల తో అలమా కు జట్టీ నీ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సామరస్యానికి ప్రతీక నిలిచిన మొహర్రం పండుగ నేపథ్యంలో ఆశురా ఊరేగింపులో పాల్గొనడం సంతోషం వ్యక్తం చేశారు. గంగా జమునా తెహసిబ్ గా తెలంగాణా నిలుస్తుందన్నారు. మొహర్రం బోనాల పండుగల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని అవసరమైన ఏర్పాట్లను చేసినట్లు పేర్కొన్నారు. పండుగ ఊరేగింపు జరిగే ప్రాంతాల్లో ప్రజలు గుమిగూడె ప్రదేశాల్లో పరిశుభ్రత తో పాటు పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ముఖ్యంగా భక్తులు కూడా పరిశుభ్రత పాటించాలని కోరారు. ముఖ్యమైన ఆశూర ఖానమ్ వద్ద ఎల్ ఈ డి విద్యుత్ దీపాలు భక్తులకు కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ, ఎం ఎల్ సి మిర్జా రియాజ్ హుస్సేన్ ఎఫ్ఫెండీ.జోనల్ కమిషనర్ వెంకన్న, జోనల్ ఎస్ ఈ మహేశ్వర రెడ్డి.డి సిలు తదితరులు పాల్గొన్నారు.

# సెంటర్ ఫర దళిత్ స్టడీస్ చైర్ పర్సన్‌గా మల్లేపల్లి లక్ష్మయ్య



**హైదరాబాద్, జూలై 06 (జనంసాక్షి)** తెలంగాణ ప్రభుత్వం సెంటర్ ఫర దళిత్ స్టడీస్ చైర్పర్సన్, బౌద్ధ ఉపవాసకులు మల్లపల్లి లక్ష్మయ్యని రెండవసారి తెలంగాణ బుద్ధవనం ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ గా నియమించడాన్ని స్వాగతిస్తున్నామని సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ కోల్‌బెల్ట్ తోగరు సుధాకర్, అందుగుల రాజేశం, గోషిక మల్లేశం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. గత కెసిఆర్ ప్రభుత్వం కూడా మల్లెపల్లి లక్ష్మయ్య ప్రతిభను గుర్తించి బుద్ధవనం ప్రాజెక్టు బాధ్యతను 2016 నుండి 2024 వరకు అప్పగించింది. లక్ష్మయ్య తన బాధ్యత చేపట్టింది మొదలు మనసా వాచా కర్మణా పనిచేసి ప్రపంచ స్థాయిలో నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం ప్రాజెక్టును తీర్చిదిద్దారు. ఈ ప్రాజెక్టు అభివృద్ధి వల్ల తెలంగాణ పర్యాటక రంగం కూడా అభివృద్ధి సాధించింది ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధ అభిమానులు, పర్యాటకులు నాగార్జునసాగర్ సందర్శిస్తున్నారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా లక్ష్మయ్య సేవలను గుర్తించి తిరిగి పార్టీలకు రాజకీయాలకు అతీతంగా లక్ష్మయ్యను మళ్లీ రెండు సంవత్సరాల పాటు బుద్ధవనం ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్‌గా నియమించడాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, పర్యాటక శాఖమాత్యులు జూపల్లి కృష్ణారావుకి అందుకు సహకరించిన పెద్దలు మాజీ డిజిపి బుద్ధవనం ప్రాజెక్టు సలహాదారు ఆంజనేయ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మయ్య కూడా తిరిగి తన బాధ్యతలతో పాటు తెలంగాణలోని అన్ని బౌద్ధారామాలను పరిరక్షించే బాధ్యతను తీసుకూని అభివృద్ధి చేయాలని కోరుతున్నాం. ముఖ్యంగా ఈ ప్రాంతానికి దగ్గరగా ఉన్నటువంటి ధూళికట్ట బౌద్ధ కట్టడాలను మరింత అభివృద్ధి చేసి ధూళికట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి సాధించేలా కృషి చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. బీఎస్ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కే యుగంధర్ సాయి, బీఎస్ఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి వేల్పుల ప్రవీణ్, సభ్యురాలు రమ్యకృష్ణ పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ఐవిఎఫ్ ముందంజ

### దేశంలోనే అధిక యూనిట్ల రక్తాన్ని సేకరించిన ఘనత ఐవీఎఫ్ తెలంగాణకే దక్కింది

### ఘనంగా ఐవిఎఫ్ 12వ వార్షికోత్సవ వేడుకలు




**హైదరాబాద్, జూలై 06 (జనంసాక్షి) :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ 12వ వార్షికోత్సవం సందర్భంగా ముషీరాబాద్‌లోని వైశ్య హాస్టల్‌లో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజర్ బోర్డు చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా, ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్,రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. దేశంలోని వైశ్యులందరినీ ఏకం చేయాలని మంచి సంకల్పంతో ఐవిఎఫ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, దేశంలోనే ఐవిఎఫ్ తెలంగాణ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం డాక్టర్ బాలు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ సంవత్సర కాలంలోనే 2306 యూనిట్ల రక్తాన్ని, ఇప్పటివరకు 4వేల యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్‌లో నమోదైన మొట్టమొదటి సంస్థగా దేశంలో నిలిచిందని అన్నారు. చిన్న వయసులోనే ఎవరెస్ట్‌తో పాటు ప్రపంచంలోనే అత్యంత ఉన్నత శిఖరాలను అధిరోహించిన విశ్వనాథన్ కార్తికేయను వారి కుటుంబ సభ్యులను సన్మానించడం జరిగింది. పదివేల రూపాయలను ఇంజనీరింగ్ చదువుతున్న అనూష విద్యాభ్యాసం కోసం ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేశారు. సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పాసైన విద్యార్థులకు లక్ష రూపాయలను అందజేయడం,వైద్య శిబిరాలు, అమావాస్య,పౌర్ణమి అన్నదాన కార్యక్రమాలు,మహిళల చైతన్యం కోసం కార్యక్రమాల నిర్వహణ,ఉత్తమ విద్యార్థుల అభినందన,పేద వైశ్యులకు పుస్తె,మట్టెల పంపిణీ వంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశంలోని ఐవిఎఫ్ సామాజిక సేవలో అగ్రమగ్రమిగా నిలిచిందని అన్నారు. వార్షికోత్సవం సందర్భంగా విజయవంతంగా రక్తదాన శిబిరాలను నిర్వహించిన డాక్టర్ బాలు,కట్ట రవికుమార్,కొడిపాక నారాయణ,సంబు పాండయ్య,చింతల రజనీకాంత్,ఎర్రం చంద్రశేఖర్,కాపర్తి నాగరాజు,పబ్బ మల్లేశం,బెల్దే రవికుమార్,ఉప్పల నర్సింలును సన్మానించారు. ఈ కార్యక్రమానికి చేసిన ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని వైశ్య జాతి కోసమే కాక ఆపదలో ఉన్న వారికే అండగా నిలుస్తున్న ఐవీఎఫ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, కోశాధికారి కొడిపాక నారాయణ, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కట్ట రవికుమార్, సీనియర్ ఉపాధ్యక్షులు కాచం కృష్ణమూర్తి గుప్త, సేవాదళ్ చైర్మన్ డాక్టర్ బాలు, అడిషనల్ జనరల్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నీల శ్రీధర్, సలహాదారులు ముత్యాల సత్తయ్య, ఎల్ వి కుమార్, బోనగిరి శ్రీనివాస్, కోటగిరి శ్రీధర్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పల స్వప్న, ప్రధాన కార్యదర్శి లంకెపల్లి మంజుల, మణిమాల స్వాతి, వివిధ జిల్లాల ఐవీఎఫ్ ప్రతినిధులు యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

### కేంద్రం నుంచి ఏకాణా తేలేని మీరు

# మాకు లేఖలు రాయడం విడ్డూరం?

### మోడి సర్కార్ మెగా ఫెయిల్యూర్స్ సంగతేంది రామచందర్ రావు గారు?

### బీజేపీ చీఫ్ లేఖపై బహిరంగ లేఖ ద్వారా మంత్రి పోన్నం ప్రభాకర్ ఫైర్

**హైదరాబాద్ జులై6 (జనంసాక్షి) :** 11 ఏండ్ల క్రితం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ దేశ ప్రజలను అడుగడునా వంచింది. గత మూడు ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను విస్మరించి ప్రజల ఆశలపై నీల్లు చల్లారు. వాగ్దానాలతో ఊదరగొట్టడం విద్వేషాన్ని రెచ్చగొట్టడం అబద్ధాలను ఆవిష్కరించడం తప్ప మీరు చేసిందేమి లేదు. రైతులు, యువకులు, మహిళలు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటి..ఇలా అన్ని వర్గాలను వంచించిన చరిత్ర మీది. మీ వైఫల్యాలు రాస్తే రామయణమంత, వింటే భారతమంత. అలాంటి మీరు మా సీఎం గారికి లేఖలు రాయడం విడ్డూరంగా ఉంది. గురువింద సామేతను గుర్తు చేసే విధంగా ఉన్న మీ లేఖ నవ్వు తెప్పిస్తుంది. ఒక వేలు ఇతరుల వైపు చూపితే..నాలుగు వేళ్లు మీ పైపే చూపుతాయన్న ఇంగితాన్ని మరిచిన మీకు మీ హామీల ఉల్లంఘనను గుర్తు చేస్తున్నాం. 60 ఏండ్లు దాటిన సన్న చిన్నకారు రైతులకు నెలకు పించన్లు ఇస్తామని 2019 పార్లమెంటు ఎన్నికల ప్రణాళికలో పేజీ నెం. 13 లో ప్రామిస్ చేశారు? అమలు చేశారా? ఎంత మంది రైతన్నలకు పించన్లు ఇచ్చారు? పంట పెట్టుబడి సహాయం కోసం రైతులకు ఏడాది ఇచ్చే రూ.6 వేల కిసాన్ సమ్మాన్ నిధిని పెంచుతామని ప్రగల్బాలు పలికారు? పెంచిన పాపన పోయారా? తెలంగాణ కోసం వందలాది మంది విద్యార్థులు బలిదానం తీసుకుంటే తెలంగాణ ఇవ్వడాన్ని పార్లమెంట్ లో ప్రధాన మంత్రి మోడీ తప్పు పట్టడం పై మీ స్టాండ్ ఏంటి..? దానిని తప్పు అంటారా..? సమర్థిస్తారా..? తెలంగాణకు 11 సంవత్సరాల్లో ఏం చేశారు..? తెలంగాణ కు ఒక్క రూపాయి రాకపోతే మీరు కానీ ఈ రాష్ట్రంలో ఉన్న 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఏం చేశారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తి చేస్తామని పదేండ్ల కింద ప్రామిస్ చేశారు? ఇప్పటికే 10 లక్షల ఉద్యోగ ఖాలీలు అట్లనే ఉండటం వాస్తవం కాదా? పదకొండేండ్లలో దేశంలో ఒక్క రేషన్ కార్డును ఇవ్వని దుస్థితి మీది కాదా? పైగా దేశంలో ఒక కోటి 31 లక్షల మందికి రేషన్ బియ్యం ఎగ్గొట్టిన పాపం మీది కాదా? మీ ఏలుబడిలో నిత్యావసర సరుకుల ధరలు రెట్టింపు అయినా.. వికలాంగులు, వృద్దులు, వితంతువులకు ఇచ్చే సామాజిక పించన్లను పదకొండేండ్లుగా పెంచకుండా అన్యాయం చేసింది మీరు కాదా? రైళ్లలో ఈ వర్గాలకు రాయితీలు ఎత్తేసిన అమానవీయులు మీరు కాదా? లీటర్ పెట్రోల్ ధరను రూ.70 నుంచి రూ. 110 కి పెంచింది మీరు కాదా? లీటర్ డిజిల్ రూ. 50 నుంచి రూ. 100 కి పెంచిది మీరు కాదా? గ్యాస్ బండ ధరను రూ.400 నుంచి రూ.1100 చేసింది మీరు కాదా? 2014 ఎన్నికల ప్రచారంలో ధరల పెరుగుదలపై మోసలి కన్నీరు కార్చిన మీరు అధికారంలో కి వచ్చి ధరలను అమాంతం ఎందుకు పెంచారు? డాలరు 60 రూపాయలున్నప్పుడు గుండేలు బాదుకున్న మోడి.. ఇప్పుడు డాలరు 84 రూపాయలయ్యింది. ఎందుకో మాట్లాడరు? ప్రతి ఇంటికి రూ. 15 లక్షలు పంచుతామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని ఓట్లేయించుకుని..ఇప్పుడు సడిసప్పుడు చేయంది మీరు కాదా? సెస్ ల పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రతి రోజు వేయి కోట్లు సంపాదిస్తూ ప్రజల నడ్డి విరుస్తుంది మీ ప్రభుత్వం కాదా? అని అన్నారు.

# 282 జీవోను వెంటనే రద్దు చేయాలి

### లేబర్ కోడుల అమలుకు ఉత్సాహం చూపుతున్న తెలంగాణ ప్రభుత్వం

### పనిగంటలు పెంచడం కార్మిక విద్రోహ చర్య

### సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా



**హైదరాబాద్, జూలై 06 (జనంసాక్షి) :** మోడీ నేతృత్వంలోని ఫాసిస్టు ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను వేగవంతంగా అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సాహం చూపుతుందని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తీవ్రంగా విమర్శించారు. జులై 5న రాష్ట్ర ప్రభుత్వం జీవో 282 ను జారీ చేసిందని, ఇది కార్మిక వర్గానికి చేస్తున్న విద్రోహ చర్యగా అభివర్ణించారు. ప్రస్తుతం ఉన్న ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ నాలుగో లేబర్ కోడ్లను తీసుకువచ్చి ద్రోహం చేసిందని సందర్భంగా గుర్తు చేశారు. వీటికి వ్యతిరేకంగా జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పని గంటలు పెంచుతూ జీవో జారీ చేయడం సరికాదన్నారు. అవశేష ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు తెలంగాణ ప్రభుత్వం పని గంటలు పెంచడం సరికాదన్నారు. ఇప్పటికే కేరళ లెఫ్ట్ ప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలు చేయబోమని ప్రకటించాయని, అలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించకపోవడం మోడీ ప్రభుత్వంతో అంటగాగడంలో భాగమేనని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని కార్మిక వర్గం తమ పోరాటాల ద్వారా ఒత్తిడి తీసుకువచ్చి జీవోను ఉపసంహరించుకునేలా కార్యాచరణను తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు.

**కార్మికవర్గానికి ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : ఏఐసీసీటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొయ్యల రాజు**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకువచ్చిన జీవో 282 ను ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఏఐసీసీటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొయ్యల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేబర్ కోడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐఎన్టీయూసీ పాల్గొంటుందని ఇక్కడ మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు తీరని అన్యాయం చేస్తూ 282 జీవోను తీసుకువచ్చిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు. మోడీ అడుగులకు మడుగులోత్తుతున్న రేవంత్ రెడ్డి సర్కారు కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. 282 జీవో రద్దుకై పోరాటాలను కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పనిగంటల పెంపు జిఓ 282ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి : డివైఎఫ్ఐ

**హైదరాబాద్ జులై6 (జనంసాక్షి) :** రాష్ట్రంలో ఉద్యోగులు రోజుకు పది గంటలు పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఓ 282 ను తక్షణమే ఉపసంహారించుకోవాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేవిధంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువస్తుందని అందులో భాగంగానే 8 గంటల పనిదినం నుండి 12 గంటల పనిదినానికి పెంచి కార్మికుల శ్రమను దోపిడీ చేసి కార్పొరేట్లకుమేలు చేసేవిధంగా వ్యవహారిస్తుందన్నారు.బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు వేరైనా పాలకవర్గ విధానాలు ఒకటే అని అన్నారు.ఇప్పటి వరకు 24 గంటలు పనిచేసే సంస్థల్లో మూడు షిఫ్టుల పనివిధానం అమల్లో ఉంది.ఇప్పుడు కంపెనీలు ఆ విధానానికి స్వస్తి చెప్పి, అవే వేతనాలతో రెండు షిఫ్టుల్లో పని చేయించుకుంటున్నాయి ఈ విధానం వల్ల పరిశ్రమల్లో ఒక షిఫ్ట్ కార్మికులకు పనిలేకుండా పోతుందని దీంతో దేశంలో నిరుద్యోగం పెరుగుతుందన్నారు. బిజెపి విధానాలపై పోరాడుతామని గొప్పలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలనే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పని గంటల పెంపు జిఓ282 ను ఉపసంహారించుకొని కార్మికుల హక్కులను కాపాడాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మికుల పొట్టనకొట్టే నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయకుండా జరిగే పోరాటంలో రాష్ట్ర ప్రభుత్వం కలిసి రావాలన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
7 జులై 2025
తెలంగాణ

# వనమహోత్సవం కాలుష్య హరణం!



పచ్చదనం, పర్యావరణ సమతుల్యం, ఆహ్లాదానికి ఆలవాలం, కాలుష్య హరణం లక్ష్యంగా ప్రకృతి విధ్వంసం ఎక్కడ జరిగినా పర్యావరణవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు ఉద్యమించడం సర్వసాధారణం అయ్యింది. గుజరాత్‌లో మేధోపాట్కర్ సారథ్యంలోని నర్మదా బచావో వంటి అనేక ఉద్యమాలు ఇందుకు ప్రత్యక్ష తార్కాణాలు. ఈ పర్యావరణ ఆందోళనలతో ప్రభుత్వాలు మేల్కొని నష్ట నివారణ చర్యలు చేపట్టాయి. కొన్ని ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించాయి. కానీ ఎటువంటి ముప్పు వాటిల్లకుండా తెలంగాణ ప్రభుత్వం స్వయంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టింది. నూతన రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 33శాతం పెంచాలనే కృతనిశ్చయంతో 2015నుంచి 2023 వరకు కూడా తెలంగాణకు హరితహారం పేరట మొక్కలు నాటే కార్యక్రమం అప్రతిహతంగా కొనసాగింది. కోట్ల మొక్కలు నాటి బ్రతికించుకోలేక, మండుటెండల్లో పర్యవేక్షణలేక, పెరిగిన మొక్కలు ఏపుగా పెరగలేక సగానికి ఆగిపోయి, ఉన్న మొక్కలు పశువులు ,మేకలకు మేతగా మారి, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆనవాళ్లు లేకుండా పోయి ఎన్నో విమర్శలను మూటగట్టుకున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత వనమహోత్సవం 2024 సంవత్సరంలో 20కోట్ల మొక్కల్లో సింహభాగం పురపాలక శాఖ పరిధిలో నాటి చరిత్ర సృష్టించింది. ఈ సంవత్సరం వనమహోత్సవం రెట్టింపు ఉత్సాహంతో 18.03 కోట్ల మొక్కలను నాటాలని లక్ష్యంగా సీఎం రేవంత్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ప్రారంభించి శ్రీకారం చుట్టనున్నారు. రెండేళ్ళకొకసారి కేంద్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రాల వారీగా పచ్చదనంపై జరిగే సర్వేలో వరల్డ్ ట్రీ సిటీ అవార్డులు దక్కాయి.

తెలంగాణలో ప్రస్తుతం సుమారు 23,226 చ.కి.మీ అడవి ఉన్నది. అటవీ సంపద అంతరించిపోవడానికి పట్టణీకరణ,అక్రమంగా అడవులను నరికివేత,ఆక్రమించడం,కలప స్మగ్లింగ్,వ్యవసాయ భూములా మార్చడం వంటివి పెరుగుదలకు ఆటంకంగా మారాయి. 24 శాతం ఉన్న అటవీ విస్తీర్ణాన్ని మూడు శాతం పెంచడంలో 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్' కీలక భూమిక పోషించింది. భవిష్యత్ తరాలకు నాణ్యమైన జీవనాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వనమహోత్సవంలో ప్రజలందరూ భాగస్వాములైతే అతి తక్కువకాలంలో రాష్ట్రంలో పచ్చదనం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 33శాతానికి పెరుగుతుంది. పర్యావరణం,అడవుల అభివృద్ధి రెండు పదాలుగా ముందుకు నడిస్తే కాలుష్య హరణం తప్పదు. ఆయా ప్రభుత్వాలు రైతుల మేలు కోసం భారీ ప్రాజెక్టులను నిర్మించడం అవసరం కానీ, అదే సమయంలో ప్రకృతి విధ్వంసాన్ని ఎవ్వరు సహించరు. ఇటు వంటి విషయాల్లో నష్ట నివారణ చర్యలను చేపట్టడంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో కంటే ముందున్నది. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తమ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని తెలంగాణ ప్రభుత్వం పిర్యాదు కారణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ నిపుణుల మదింపు కమిటీ వెనక్కి పంపింది దీనిలో రేవంత్ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత చెట్లను పెంచితేనే మానవ మనుగడ సాధ్యమన్న విషయాన్ని గుర్తెరిగి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించే విధంగా రాష్ట్ర నలుచెరుగుల అధికారులను ఆదేశించి వనమహోత్సవానికి బాటలు వేయడం ముదావహం.

ఇండియన్ స్టేటస్ ఆఫ్ ఫారెస్ట్ నివేదిక ప్రకారం అభివృద్ధి చెందిన చెట్టు సంవత్సరానికి 24లక్షల విలువ కల్గిన ఆక్సిజన్ విడుదల చేస్తుంది. ఆరోగ్యవంతమైన మంచి వయస్సు కల్గిన చెట్టు సంవత్సరానికి 0.53 టన్నుల కార్బన్ డై ఆక్సయిడ్ ,1.95గ్రాముల కాలుష్య పదార్థాలను శుద్ధి పరుస్తుంది. వయస్సు మీరిన చెట్టు ఆహ్లాదకరమైన ,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించి 1400 గ్యాలన్ల నీటిని ఒడిసిపడుతుంది. చెట్టు గాలిని మాత్రమే శుభ్రం చేయదు. మనకు సుందర దృశ్యాన్ని సాక్షాత్కరిస్తుంది. వృక్షాలు, మౌన మునులుఎవరి ప్రమేయం లేకుం డా మౌనంగా తమపని తాము చేసుకుపోతాయి. వరదలను నియం త్రిస్తాయి. ఖనిజ లవణాలను పునర్వినియోగం చేస్తాయి. భూమి కోతకు గురికాకుం డా కాపాడుతాయి, ఎడారుల విస్తరణ నియంత్రి స్తాయి. నివారణ చర్యలు చేపట్టడానికి ప్రపంచ దేశాలు ఎంఓయూ చేసుకుంటున్నాయి. కాప్ -21 సదస్సులో భూమి సగటు ఉష్ణోగ్రత లు పారిశ్రామిక విప్లవం ముందుస్థాయి కంటే రెండు డిగ్రీల సెల్సియస్ కు మించకుండా ఉండడానికి 2015లో 19దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. 2030 టార్గెట్ గా లక్ష్యాన్ని చేరాల్సిన దేశాల్లో మన దేశం కూడా ఒకటి. మొక్కలు నాటడంతో పాటు కృత్రిమ అడవులను పెంచడం కాంక్రీట్ జంగిల్ ను తలపిస్తున్నా యి. పట్టణ ప్రజలకు ప్రకృతి వనం ఆహ్లాదాన్నిస్తున్నాయి. జీవ వైవిధ్యానికి బలమైన పునాది వేసిన వనమహోత్సవంలో నాటిన మొక్కలను కాపాడుకోవడానికి ఆకస్మిక పర్యటనలు,తనిఖీలు చేపట్టితే కింది స్థాయి సిబ్బందిలో జవాబుదారీ తనం పెరిగే అవకాశం ఉంటుంది. నాయకులు, ఉన్నతాధికారులు ఫోటోలకు పోజులు ఇచ్చి పట్టింపులేని తనం వల్ల ఏటా నాటిన కోట్లాది మొక్క లు మాడి పోతున్నాయి. మొక్కుబడిగా కాకుం డా పర్యావరణాన్ని పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా కాలుష్యాన్ని నివారించగలమనే నమ్మకం కల్పించాలి.



**డాక్టర్ సంగని మల్లేశ్వర్,**
విభాగాధిపతి, జర్నలిజం శాఖ
కాకతీయ విశ్వవిద్యాలయం,
వరంగల్,

# సామాజిక ఉద్యమాల వేగుచుక్క



స్వాతంత్ర్యానంతర భారతదేశంలో అనేక ఉద్యమాలు వచ్చాయి. వాటిలో కొన్ని మాత్రమే గమ్యాన్ని చేరుకుని సఫలీకృతమయ్యాయి. అలాంటి వాటిలో అణగారిన వర్గాలకు సంబంధించిన సామాజిక ఉద్యమాల్లో ముందు వరసలో నిలిచేది ఎమ్మార్పీఎస్ మూమెంట్. రిజర్వేషన్లల్లో జరిగిన అసమ పంపిణీ దళితుల్లో దారుణమైన తారతమ్యాలను పెంచి పోషించింది. దీంతో వెనకబడిన మాదిగ సామాజిక వర్గం ఎక్కువగా నష్టపోయింది. విద్యా ఉద్యోగాల్లో నిరంతరం కొనసాగిన ఈ దోపిడి మాదిగల్లో తీవ్రమైన అసంతృప్తిని పెంచింది. ఇలాంటి స్థితిని సరిగా అంచనవేసిన మహానాయకుడు మందకృష్ణ మాదిగ. కాలం కన్న నాయకుడిగా మాదిగ జాతికి దశాదిశను నిర్ణయించాడు. మూడు దశాబ్దాల నిర్విరామ పోరాటంతో వర్గీకరణ ఉద్యమాన్ని గమ్యానికి చేర్చాడు.

"హక్కులు ఒకరు పెట్టే బిక్ష కాదు, పోరాడి సాధించుకోవాలి" అని బాబా సాహెబ్ డా.బీ.ఆర్.అంబేద్కర్ మాటకు ఒక రూపం వస్తే అది మాన్యశ్రీ మందకృష్ణ మాదిగే అవుతుంది. 1965 జూలై 7న వరంగల్ జిల్లా హంటర్‌రోడ్ శాయంపేటలో నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆణిముత్యం మందకృష్ణ. కనీసం రెండు పూటల తినడానికి తిండిలేని దుస్థితి తనను విప్లవోద్యమం వైపు నడిపింది. కానీ, అనతికాలంలోనే తాను మేల్కొన్నాడు. తాను ఉండాల్సింది అడవిలో కాదు, జాతి జనుల కోసం ఇంకా ఏదో చేయాల్సింది ఉందని జనజీవన స్రవంతిలో కలిశాడు. సామాజిక న్యాయపోరాటం కోసం 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలుపెట్టాడు. విద్యా, ఉద్యోగాల్లో మాదిగలకు జరుగుతున్న అన్యాయం మీద రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం రగులుకుంది. దళితుల్లో మాదిగలకు దక్కాల్సిన న్యాయమైన వాటా దక్కడం లేదనే విషయాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లింది ఈ ఉద్యమం. ఈ ఉద్యమానికి దళితేతర సమాజం మద్దతు సైతం అనతికాలంలోనే లభించింది. అదే సమయంలో మాదిగల ఆత్మగౌరవ ఉద్యమం మరో ముఖ్యమైన పని చేసింది. మాదిగ అని చెప్పుకోవడానికి సిగ్గుపడ్డ దశ నుండి ఔను నేను మాదిగే అని తలెత్తి గర్వంగా చెప్పుకునే దశకు చేరుకుంది. పేరు చివర మాదిగ అని ఆత్మగౌరవంతో పెట్టుకునేలా చేసింది ఉద్యమం. పాలకులకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం కంటి మీద కునుకు లేకుండా చేసింది. రిజర్వేషన్ల వర్గీకరణ చేయకుంటే రాష్ట్రం అల్లకల్లోలం అవుతుందనే హెచ్చరికను జారీచేసింది మందకృష్ణ మాదిగ నేతృత్వంలోని 'దండోరా' ఉద్యమం.

ఈ ఉద్యమం కేవలం అట్లా 1998లో ఒకసారి, 2004లో మరోసారి వర్గీకరణ బిల్లు ఆమోదించింది ప్రభుత్వం. అట్లా ఉషామెహ్రా కమీషన్ సూచన మేరకు రెండోసారి కాంగ్రెస్ సర్కార్ వర్గీకరణకు సై అంది. అట్లా సాధించిన ఉద్యమాన్ని దళితుల్లోని అభివృద్ధి చెందిన మాలలు సుప్రీంకోర్టు దాకా వెళ్లి కొట్టేయించారు. దీంతో మరోసారి ఎమ్మార్పీఎస్ ఉద్యమం భగ్గుమంది. ఈ సమయంలో ఉద్యమనాయకుడైన మంద కృష్ణ చాలా సంయమనంతో పోరాటం నడిపాడు. దీంతో దండోరా ఉద్యమం క్రమక్రమంగా మహాశక్తిగా ఎదిగింది. ఇదే సమయంలో ఈ ఉద్యమం కేవలం వర్గీకరణకే పరిమితం కాకుండా వికలాంగుల పింఛన్లు, చిన్నపిల్లల గుండెజబ్బులు, వితంతువుల పింఛన్లు, పేదోడికి కార్పోరేట్ వైద్యం అందేలా 'ఆరోగ్యశ్రీ'ని సాధించి సమాజంలోని బాధితులందరి మనసును గెలుచుకుంది. అట్లా మాదిగ రిజర్వేషన్లు పోరాటమే కాదు సబ్బండ వర్గాల న్యాయమైన డిమాండ్ల కోసం ఉద్యమించి వారి హక్కులు సాధించింది. ఇట్లా ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తూ ఎంతోమందికి చేయూతను ఇచ్చినటువంటి గొప్ప నాయకునిగా నిలిచారు మందకృష్ణ మాదిగ. ఎమ్మార్పీఎస్ జెండా పట్టి అభాగ్యులకు ఆసరయ్యాడు.

ఇక గత యేడాది మరోసారి వర్గీకరణ విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చనే ఆదేశాలిచ్చింది. అట్లా ఇవాళ వర్గీకరణ కల నిజమైంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు, నిద్రలేని రాత్రులు, తిండి లేని ఆకలి రోజులను గడుపుతూ, పాదయాత్రలు చేస్తూ, సింహ గర్జనలు పెడుతూ, క్యాడర్ క్యాంపులు పెడుతూ, ఎన్నో వేల అడుగులు నడిచాడు. బడుగు బలహీన వర్గాల కోసం ఈ వర్గాల అభ్యున్నతి కోసం నడుస్తున్నప్పుడు తన కాళ్లు తడబడ్డాయి కావచ్చు, తన మనసు చలించిపోయింది కావచ్చు, తన శరీరం అలిసిపోయింది కావచ్చు, కానీ ఆశయం మాత్రం అంబరానంటింది. నేను పట్టిన జెండా నేను నడిచే నడక నేను పెట్టే కార్యక్రమాలు రేపటి భవిష్యత్తు కోసం అనుకున్నాడు. కాబట్టే పట్టుకున్న జెండా తన ఆశయాల నిండా మనసులో నింపుకొని సమ సమాజ నిర్మాణం కోసం, మాదిగ జాతి అభ్యున్నతి కోసం కృషి చేశాడు. ఇందుకోసం ఆయన ఎక్కని రాజకీయ పార్టీల మెట్లు లేవు, అర్జించని ఆఫీసులు లేవు, మొరపెట్టుకోలేని అధికారులు లేరు. అణగారిన వర్గాలకు న్యాయం దక్కడం కోసమే తన జీవితాన్ని అంకితం చేస్తానంటూ ప్రకటించాడు. తన ఊపిరి ఉన్నంత వరకు మాదిగ జాతి విముక్తికి దోహదం చేసే మాదిగ రిజర్వేషన్ల పోరాటాన్ని సాధించాలని ఆకాంక్షించాడు.

ఉద్యమాన్ని గమ్యస్థానానికి చేర్చి, విజయాన్ని ఆస్వాదించేలోపే, చిదిమేసే ప్రయత్నాలు అనేకసార్లు చేసినా కూడా అలుపెరుగని పోరాటం చేశాడు. ఈ సమాజంలో దగాపడ్డ ప్రతీ దళితబిడ్డా బిడ్డకు రిజర్వేషన్ ఫలాలు అందేటట్టు కృషి చేశాడు. ఆయన చేసినటువంటి సామాజిక న్యాయపోరాటాలకు గుర్తింపు గౌరవంగా మందకృష్ణ మాదిగను భారతదేశంలోనే అత్యున్నతమైనటువంటి "పద్మశ్రీ" పురస్కారం వరించింది. సామాజిక ఉద్యమాల చరిత్రలో తనే ఒక అధ్యాయంగా నిలిచిన మన కాలపు ధృవతార ఆయన. ఈ ఆరుపదుల మహాముని బడుగులకు రాజ్యాధికారం దక్కే దిశగా తన కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని బహుజన సమాజం కోరుకుంటున్నది. ముఖ్యంగా మాల, మాదిగలు ఐక్యంగా రాజ్యాధికారంలో వారికి దక్కాల్సిన వాటా కోసం ఉద్యమించడానికి మందకృష్ణే నాయకత్వం వహించాలి. ఇందుకోసం ఇప్పుడు కాలం ఎదురుచూస్తోంది.

(జూలై 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు 'పద్మశ్రీ' మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా)



**బాన్సువాడ వేదాంత్ మౌర్య**
తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు
సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్
9963513544

## ఎన్నేళ్ళైనా!

ఎన్నిసమస్యలున్నా
పరిష్కారాలు సున్నా!
నిజాయితీకన్నా వీళ్ళకి
రాజకీయం మిన్న!

వర్షాకాలం వచ్చిందంటే
మురికివాడలు సరే!
డ్రైనేజ్‌లు పొంగి
అపార్ట్మెంట్లే మునక!

ఎండాకాలం వస్తే
తాగునీటి సమస్య
ఖాళీకడవలు పట్టి
దాహార్తితో జనం!
పల్లెటూళ్లకు ఇంకా
రోడ్లవసతిలేదు!



లోతట్టుగ్రామాలకు
వైద్యం తీరని కల!

ఐదేళ్లకొకసారి
ఎన్నికల వాగ్దానాలు!
ప్రాథమిక సమస్యలే
ఎప్పటికీ తీరవు!

దేశాలు తిరుగుతారు
అప్పులు తెస్తారు!
దేశాన్ని ఉద్ధరిస్తారు!
పేదల రొదలు తీరవు!

వేయి మాటలేల?
నీళ్లు,నివాసం,విద్య
వైద్యం,న్యాయం..అన్నీ
రాజకీయ వాగ్దానాలే!
ఎన్నేళ్ళైనా! అవి
రాజకీయపరిష్కారాలే!
పేదలు మర్దిల్లు!
రాజకీయం వర్ధిల్లు!

**తమ్మినేని అక్కిరాజు**
హైదరాబాద్

## నీడలా నా వెంటే సంచరిస్తూ...

తడియారని జ్ఞాపకాలు తలను చుట్టేస్తుంటే
మనసులో తెలియని బిడియం ఆవహిస్తుంది
నన్ను నేను నమ్మలేక పోతున్నాను
నేను మరెవరికో వశమై సాగుతున్నానని..

నన్ను ఆడించేవాడెవడో తెలియదు
నన్ను నన్నుగా సాగనీయక అడ్డుపడి
నా రెక్కల చప్పుడు వినిపించకుండా
నాలుగు గోడల మధ్య బంధిస్తున్నాడు...

విశాలమైన నేత్రాలతో గమనిస్తూ
ప్రతి అడుగు చప్పుడు తెలుసుకుంటూ
నీడలా నా వెంటే సంచరిస్తూ
బోనులో నన్ను బంధించి ఆడిస్తున్నాడు..

కళ్ళు మూస్తే స్వప్నంలో విహరిస్తూ
కనురెప్పల మధ్య దృశ్యంలా కనిపిస్తూ
నా గమనానికి గమ్యాన్ని అవరోధం సృష్టిస్తూ
నాలో సిగ్గును రెట్టింపు చేస్తున్నాడు..

అద్దంలో చిరునవ్వులు చిందిస్తూ
నాకు ఒక బోధకుడిలా ఉపదేశిస్తూ
నా చుట్టూ ఒక వలయాన్ని సృష్టించి
తనలోని కోరికలన్నీ తీర్చుకుంటున్నాడు...

వాడిని వెతకడం ఎందుకు
నేనే నీ ఆత్మారామున్ని అంటూ వెంటబడి
నా జీవితానికి తాను ఒక కర్తలా కదులుతూ
ప్రతిక్షణం ప్రబోధకుడిలా కనిపిస్తున్నాడు...

**కొప్పుల ప్రసాద్ , నంద్యాల**
9885066236


## నేనే విలేఖరి

సమస్త మానవాళి మనుగడ కోసం
నీ ప్రాణాలను పన్నంగా పెట్టీ ఉద్యోగం చేస్తున్న
వీరుడా ఓ విలేకరి అందుకో మా అభినందనలు..!
పెరుకపోయిన అంతుచిక్కని సామాజిక రుగ్మతలను
పెన్నుతో నయం చేసిన సామాజిక వైద్యుడా
ఓవిలేకరి అందుకో మా అభినందనలు..!
దోపిడి దౌర్జన్యాలను కలంతో అతంచేసి
ప్రజా మన్నలను పొందిన ధైర్యవంతుడా
ఓ విలేకరి అందుకో మా అభినందనలు..!
మహిళలపై జరగుతున్న ప్రతీ సంఘటనలను
కలంతో సమాజం ముందు వుంచుతు,
వీరనారీమణుల జీవిత చరిత్రను తెలుపుతూ
మహిళలో ధైర్యసాహసాలు నింపిన ఆత్మీయుడా
ఓవిలేకరి అందుకో మా అభినందనలు..!
అహర్నిశలు సమాజం కోసం కష్టపడే మీరు
ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు సంతోషంగా
ఉండాలని మంచి రోజులు
రావాలని కోరుకుంటూ..



**మంజుల పత్తిపాటి,**
యాదాద్రి భువనగిరిజిల్లా,
9347042218.

# సతీ స్మృతి-శ్రీరంగ సౌగంధి




సుమారు 48 ఏళ్లుగా భాషా సాహిత్య సాంస్కృతిక రంగాలకు సంబంధించి విశేష కృషి చేస్తున్న సాహిత్య సంస్థలలో వరంగల్లులో 1977లో స్థాపింపబడిన "శ్రీలేఖ" ముఖ్యమైనది. ఆర్థిక వనరులు లేకపోయినా అంకిత భావం కలిగిన సాహితీవేత్త డాక్టర్ టి.శ్రీరంగస్వామి దాని కార్యవర్గం యొక్క అకుంఠిత దీక్షతో నేటికీ 140కి పైగా గ్రంథాలను వెలువరించడం అభినందనీయం. ఆంధ్ర సారస్వత పరిషత్తు, యువ భారతి లాంటి సాహిత్య సంస్థలు వెలువరించిన గ్రంథాల లాగా ఇవి కూడా పరిశోధనకు పరిశీలనకు చక్కని పరామర్శ గ్రంథాలు కావడం విశేషం. ముఖ్యంగా సంస్థ రథసారధి అయిన డాక్టర్ టి.శ్రీరంగస్వామి స్వయంగా రచయిత, పరిశోధకుడు కావడంతో ఆ అభిరుచి దాని ప్రచురణలలో కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా వరంగల్లులో అవధాన సప్తాహం లాంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే "కాకతీయ భారతి" పేరుతో వరంగల్ జిల్లా కవయిత్రుల కవితా సంకలనాన్ని వెలువరించారు. శ్రీలేఖ తరఫున ఇప్పటివరకు వచ్చిన వరంగల్ జిల్లా రచయితల వాంగ్మయ జీవిత సూచిక, ఏకశిల వైతాళికులు, భాగవత దర్శనం, రామాయణ వైభవం, సాహితీ గవాక్షం, శ్రీ వ్యాసం, సమూహ, పొనుక, సమారాధన, సాహిత్య ప్రభలు, పలుకు జెలి, కాంతిపుంజాలు, విశ్వనాథ వారి కృష్ణ కావ్యాలు, తెలంగాణ శతక సాహిత్యం ఇలా ఎన్నో ప్రక్రియలకు సంబంధించిన పలు గ్రంథాలు ఎంతో విలువైనవి. ఇందులో కొన్ని తెలుగు విశ్వవిద్యాలయం వారి పురస్కారాలను అందుకున్నాయి.

ఈ నేపథ్యంలో తాజాగా వెలువడిన స్మృతి కావ్యం శ్రీరంగ సౌగంధి. శ్రీరంగ స్వామి గారి జీవిత భాగస్వామి అయి అన్ని విషయాలలో చేదోడు వాదోడుగా ఉంటూ ఆయన ఆశయ సాధనకు అహర్నిశలు కృషిచేసిన ఆయన అర్ధాంగి శ్రీమతి శ్రీలక్ష్మి అనారోగ్య కారణాలతో తిరిగిరాని లోకాలకు వెళ్లిపోగా ఆమె జ్ఞాపకాల పరిమళాలను తలపోస్తు శ్రీరంగ సౌగంధి అనే పేరుతో నక్షత్ర మాలికగా 27 కవితలను రాశారు. ఆత్మీయత అనురాగాలకు ఆదర్శమైన వారి దాంపత్య జీవితం ఈ స్మృతి కావ్య రచనకు ప్రేరణ అయింది. తెలుగులో స్మృతి సాహిత్యం ఒక పాయగా ప్రవహిస్తున్నది. విశ్వనాథ వారి వరలక్ష్మి త్రిశతి, రావూరి భరద్వాజ గారు వారి శ్రీమతి కాంతమ్మ స్మారకంగా వెలువరించిన నాలోని నీవు, ఐతరేయం, ఇటీవల ప్రముఖ నవలా రచయిత అంపశయ్య నవీన్ రచించిన అనురాగ దీపం మొదలైన రచనలన్నీ ఈ ప్రక్రియకే చెందినవి. వాల్మీకి రామాయణంలో చెప్పినట్లుగా"చాయేవాను గత సదా"అన్నట్లు శ్రీలక్ష్మి గారు శ్రీరంగ స్వామిని అన్ని విషయాలలో నీడ అనుసరించినట్టుగా అనుసరించినట్లు ఇందలి ప్రతి కవిత వెల్లడిస్తుంది. ఆమె తనను ఒంటరిగా విడిచి వెళ్లడాన్ని గురించి రాస్తూ "సరంగులేని నౌక నైతిని", కృష్ణ కాంతులలో చేరితిని, నీవు నా హృదయంలో బందీవే, నీ తలపులు ఇంధనముగా మలుచుకోవడమే మిగిలింది అని పలు విధాలుగా పరితపిస్తూ రాసిన కవితలన్నీ పాఠకుల్ని ఆర్ద్రపరుస్తాయి. వారు ఏడేళ్ల క్రితం లండన్ కు వెళ్ళినప్పుడు బ్రిటిష్ గ్రంథాలయంలో సి.పి. బ్రౌన్ సేకరించి భద్రపరిచిన భాగవత తాళపత్రములను చూచి శ్రీలేఖ కృతులను కూడా అక్కడ అందించమన్న ఆమె మాటల్ని జ్ఞాపకం చేసుకుంటూ ఇటీవల అక్కడికి వెళ్ళినప్పుడు ఆ గ్రంథాలను అందించిన సందర్భాన్ని పురస్కరించుకొని బ్రిటిష్ సరస్వతమ్మ, ఒడిలో ఉంచాను అని గుర్తు చేసుకున్నాడు. ఆమె దయార్ద్ర గుణములే శ్రీరంగని జీవనమును, తిరు కోవెల చేసినది అని అభివర్ణించారు. కవితా సంపుటి లోని మనసున ఊహలు ,మబ్బుల తునకలు, వెన్నెల మరచిన చీకటి దుప్పటి నైనాను మొదలైన పంక్తులన్నీ ఆయన మన:సరస్సున వికసించిన ప్రణయ పద్మాలు. అన్నింటికీ మించి 'నీ మరణానికి జేష్ఠ నక్షత్రమే మూలమైంది. అందుకే అందరిలో నీవు జేస్టురాలవు అయినావు. ఇవి శ్లేష కొరకు వాడిన పదాలు మాత్రమే కాదు వాటి వెనుక ఉన్న ఆయన ఆవేదనకు అది అక్షరీకరణ.


ప్రపంచీకరణ ప్రభావంతో సంస్కృతి సంప్రదాయాలకు, అనేక వికృత ధోరణులు ప్రబలుతున్నాయి. ఇన్నాళ్లు ఇక్కడ వివాహ వ్యవస్థ విచ్ఛేదం కాలేదు కాబట్టి విలువలు కూడా నశించలేదు. కానీ క్రమంగా పెళ్లంటే నూరేళ్ల పంట అనే సామెత మరుగున పడుతోంది. విడాకులు పెరుగుతున్నాయి. ఆధునికత, సాంకేతికత పేరుతో సహజీవన సంస్కృతికి స్వాగతం పలుకుతున్నారు. అనుబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారాయి. ఆకర్షణలో పడి అనుబంధాలను మరిచిపోతున్నారు. పరస్పర అవగాహన, ఆలోచన, అనురాగం అన్నవి క్షీణిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మనసున మనసై అన్నట్లుగా జీవితాన్ని గడిపి ఈ లోకాన్ని విడిచి వెళ్లిన శ్రీలక్ష్మి గారిని తలుచుకుంటూ రెక్కలు విరిగిన పక్షిలా తల్లడిల్లుతున్న శ్రీరంగ స్వామి గారి భావుకహృదయం నుండి వెలువడిన కన్నీటి ఊటలు ఈ కవితలు. ఆమె పుట్టినరోజే ఆమె గిట్టిన రోజు కావడం ఒక విషాదమైతే పార్థివ దేహాన్ని కాకతీయ వైద్య కళాశాలకు అర్పించడం వారి అభ్యుదయ దృక్పథానికి నిదర్శనం.

పువ్వు నుండి పరిమళాన్ని వేరు చేయనట్లుగా కొనసాగిన దాంపత్య జీవితంలో వారు సతీస్మృతికి అక్షర నివాళిగా సమర్పించినదే ఈ "శ్రీరంగ సౌగంధి"



**డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్**
99 891 48 305

# నవ చరిత్రను సృష్టించనున్న దళపతి విజయ్



తమిళనాడు రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ తమిళ నటుడు 'దళపతి' విజయ్ 'తమిళనాడు విజయ పక్షం' అనే అర్థంలో 'తమిళగ వెట్రి కళగం' (టి.వి.కె) పేరుతో నూతన రాజకీ య పార్టీని స్థాపించి సరికొత్త సంచలనాన్ని సృష్టించి ఇటీవల ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించబడడం శుభపరిణామం. 'అవినీతిని అంతం చేసి ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా తాను పార్టీని స్థాపించానని, ప్రజల సంక్షేమం కోసమే తన సినీ జీవితాన్ని వదులుకుని రాజకీయాల్లోకి వచ్చానని అంతిమంగా ప్రజానీకం అభ్యున్నతి కోసమే తన పోరాటం ఉంటుంది' అని ఆయన స్పష్టం చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. కాలగమనం లో ఎం.జి. రామచంద్రన్, జయలలిత, శివాజీ గణేశన్, విజయకాంత్, కమల్‌హాసన్ మొదలైన నటులు తమిళ నాడు రాజకీయాలలో ప్రముఖ పాత్రని పోషించారు. నేడు అదే సినిమా రంగంలో రజనీకాంత్ తర్వాత అత్యంత ప్రేక్షకారాధన ఉన్న దళపతి విజయ్ ప్రజా సంక్షేమం కోసం ప్రత్యామ్నాయ రాజకీయాలే లక్ష్యంగా ఉద్యుక్తులు కావడం నిజంగా హర్షణీయం.

దళపతి విజయ్ నేతృత్వంలో 'విజయ్ మక్కల్ ఇయక్కం' అనే సంస్థ అనేక సంవత్సరాలుగా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్ననూ లాభాపేక్ష లేని ఆ సంస్థ ద్వారా సువిశాల రాజకీయ మార్పులు సాధ్యం కాని తరుణంలో 'రాజకీయ అధికారం సాధనే లక్ష్యం'గా తమిళగ వెట్రి కళగం పార్టీ ఆవిర్భవించడం శుభ పరిణామం. గతంలో కేవలం పార్టీ పేరుని ఆయన ప్రకటించగానే ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోవడం తద్వారా ప్రజలకు ఆయనపై ఉన్న విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది అని చెప్పవచ్చు. 2024 ఫిబ్రవరిలో టి.వి.కె పార్టీ ఆవిర్భవించినను అప్పటి లోక్ సభ ఎన్నికల్లో పోటీకి ఆ పార్టీ దూరంగా ఉన్న విషయం అందరికి విదితమే. 2026 లో జరగబోయే తమిళనాడు రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ముందుకు పయనించే విధంగా నిర్దిష్ట విధివిధానాలను అనుసరించనుండడాన్ని విజయ్ వ్యూహాత్మక దూరదృష్టికి నిదర్శనంగా పేర్కొనవచ్చు.

తమ పార్టీ ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని గతంలోనే స్పష్టం చేసిన విజయ్ దానికే కట్టుబడి ఆ దిశగానే ముందుకు సాగుతుండటం గమనార్హం. 'బి.జె.పి పార్టీతో చేతులు కలపడానికి మా పార్టీ డి.ఎం.కె మరియు అన్నా డి.ఎం.కె పార్టీల మాదిరిగా ఎంతమాత్రం కానేకాదు. బి.జె.పి విభజన రాజకీయాలు చేస్తుంది. బి.జె.పి విషపూరిత రాజకీయాలు తమిళనాడులో చెల్లవు. కేంద్రంలో ఆ పార్టీ అనుసరిస్తున్న విధానాల మూలంగా తమిళనాడులో అధికారంలోకి రాలేదు. అలాగే తమిళనాడులో అరాచక పాలన సాగిస్తున్న డి.ఎం.కె కూటమితో ఎట్టి పరిస్థితులలోనూ చేతులు కలపబోము. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బి.జె.పి మరియు డి.ఎం.కె పార్టీలతో మాకు ఎలాంటి పొత్తు ఉండ బోదు. ఆ రెండు పార్టీలు మాకు ప్రధాన సైద్ధాంతిక శత్రువులు' అని విజయ్ వ్యాఖ్యానించడాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా గమనించవచ్చు.

రాజకీయం అనేది ఒక వృత్తి కాదు. ఒక 'పవిత్రమైన ప్రజా సేవ' అని స్పష్టంగా చెప్పవచ్చు. పరిపాలన యంత్రాం గం క్షీణించి అవినీతి, పాలనాపరమైన అవకతవకలతో కూడిన కలుషితమైన రాజకీయాలు ప్రజలను కుల, మతాల ప్రాతిపదికన విభజించే విభజన సంస్కృతి పాదుకొని ఉన్న నేటి స్వార్థపర రాజకీయాలను దళపతి విజయ్ తీవ్రంగా నిరసించడాన్ని స్పష్టంగా గమనించ వచ్చు. ఈ రకంగా సమైక్యతను విధ్వంసం చేస్తూ విభజన రాజకీయాలు ఆధిపత్యాన్ని చెలాయించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించడాన్ని బాహాటం గానే గమనించవచ్చు.

'నిస్వార్థ, పారదర్శక, దూరదృష్టి గల, అవినీతి రహిత, కుల, మత విభేదా లు లేని సమర్థ పాలన యంత్రాంగానికి మార్గం సుగమం చేసే రాజకీయ ఉద్యమం కోసం తమిళులు ఆకాంక్షి స్తున్నారు. తమిళనాడు ప్రజలు మార్పును ప్రజలు ఆకాంక్షిస్తున్న రాజకీయ మార్పునకు మార్గాన్ని సుగమం చేయడం మా లక్ష్యం' అని దళపతి విజయ్ పేర్కొనడం విశిష్ట ప్రాధాన్యాన్ని స్పష్టంగా వెల్లడిస్తుంది. ప్రజా ఉద్యమం మాత్రమే రాజకీయ మార్పు తేగలదని, అది తమిళ నాడు హక్కులను కాపాడగలదని ఆయన స్పష్టం చేయడం గమనార్హం. 'చాలా మంది రాజకీయ నేతలు ఆయా పదవులలో ఉండి సినిమాలలో మాదిరిగా నటించారు తప్ప ప్రజల సంక్షేమం కోసం పెద్దగా పని చేసినది ఏమి లేదు. రాజకీయాలు అంటే సినిమాలు కాదు. ప్రజల జీవితాలతో నడిచే బాధ్యతాయుతమైన ప్రయాణం. నాకు రాజకీయ అనుభవం లేకపోయిననూ భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు' అని ఆయన పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఏది ఏమైననూ 'దళపతి విజయ్ మిగతా సినీ నటులకు భిన్నంగా తాను నిర్దేశించుకున్న విధివిధానాలను ఆచరణ రూపంలో ముందుకు తీసుకువెళ్లి తమిళనాడు రాష్ట్ర రాజకీయాలలో నవచరిత్రను సృష్టించనున్నాడు' అని ఘంటాపథంగా చెప్పవచ్చు.



**జె.జె.సి.పి.బాబూరావు**
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690

# రైతు భరోసాకు నోచుకోని యాసంగి రైతులు

- వర్షాకాలంలో పంటవేసిన నమోదు చేయని అధికారులు
- వ్యవసాయ అధికారులు చేతివాటంతో రైతు భరోసాకు బలి



**తూప్రాన్, జూలై 6 (జనం సాక్షి) :** వర్షాకాలం సీజన్లోనైనా రైతు భరోసా వస్తుందన్న ఆశతో ఎదురుచూసిస్తున్న చిన్న కారు, సన్న కారు, మధ్యతరగతి రైతులకు కొందరికి రైతు భరోసా రాకపోవడంతో ఆందోళన ఆవేదన చెందుతున్నారు. వర్షాధారంతో ఆధారపడి వరుణుని కరుణ తోని యాసంగి పంట బోర్లు లేని చెరువు పారకానికి దూరంగా ఉన్న భూముల రైతులు కు ఈసారి వర్షాకాల సీజన్లు రైతు భరోసా రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అందరి రైతులకు రైతు భరోసా వేశామని చెబుతున్నప్పటికీ గ్రామాలలో కొందరి వ్యవసాయ అధికారుల చేతివాటంతో రైతు భరోసా కు దూరమయ్యారు. రైతు భరోసా విషయంపై కేసీఆర్ ప్రభుత్వం ఇస్తున్నప్పటినుంచి ఇప్పటివరకు నిరవధికంగా రైతు భరోసా వస్తుందని ఈ ప్రభుత్వ హయాంలో ఎందుకు రాలేదంటూ రైతులు మండల వ్యవసాయ అధికారులను, వ్యవసాయ విస్తరణ అధికారులను అడిగితే యాసంగి లో పంటను వేయని రైతులకు రైతు భరోసా ప్రభుత్వం ఇవ్వడం లేదంటూ పంట వేయని వారికి రైతు భరోసా రాలేదని బహిరంగంగా చెబుతున్నారు. దీనితో కనీసం వర్షాకాలం సీజన్లోనైనా ఆరుతడి పంటలైన పత్తి, మొక్కజొన్న, జొన్న, తైదలు, మినుములు, కందులు, పెసర్లు, జొన్నలు, కందులు, పుంట్లు, జనుము, పెద్ద జనము వంటి మొదలగు ఆరుతడి పంటలు విత్తనం వేసేటప్పుడు వర్షం ఉంటే చాలు గాలికి అవే పంటలు పండుతాయి. వర్షాధారం లేక ఆయకట్టు లేక పావు ఎకరా, అరె ఎకరా, ఎకరా, రెండు, మూడు, నాలుగు, ఎకరాల రైతులతో పాటు పెద రైతులు సైతం బోర్లలో నీరు రాకపోవడంతో యాసంగిలో పంట కొంత భూమికి వేయలేదు .ఈ వర్షాకాలం సీజన్ లోనైనా ఆరుతడి పంటలు వేద్దామనుకున్న రైతులకు రైతు భరోసా రాకపోవడంతో గ్రామాలలోని చిన్న కారు సన్న కారు మధ్య తరగతి రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను రైతు భరోసా రాలేదు అంటూ అడిగితే తమ చేతిలో ఏమీ లేదని ఎవరికి ఇవ్వాళ ఎవరికి ఇవ్వకూడదు ప్రభుత్వం నిర్ణయించిందంటూ చెబుతున్నారు. మరికొందరు రైతులు వ్యవసాయ అధికారులను అడిగితే ఈ వర్షాకాలంలో పంట వేయండి, పంట వేసిన తర్వాత తాము రికార్డులో నమోదు చేస్తామని ఆ తర్వాత రైతు భరోసా వస్తుందని ఆశలు చెబుతున్నారు .ఈ వర్షాకాలంలో పొలం దున్ని వితనం వేసి ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయాలని వ్యవసాయ అధికారి దగ్గరకు వెళ్తే ఇప్పుడు ఆప్షన్ లేదని ఆప్షన్ రాగానే నమోదు చేస్తామంటూ చెబుతున్నారు. కొన్ని గ్రామాలలో కొన్ని మండలాలలో పంట వేసిన వారికి వేయని వారికి అందరి రైతులకు రైతు భరోసా వచ్చింది కానీ వ్యవసాయ అధికారుల చేతివాటంతో రైతు భరోసా కు నోచుకోలేక పోతున్నామని చిన్నచిన్న రైతులు ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ,జిల్లా వ్యవసాయ అధికారులు గ్రామ గ్రామాన రైతు భరోసా రాని రైతులకు రైతు భరోసా ఇప్పించేలా కృషి చేయాలని కోరుతున్నారు. గ్రామాల వారీగా రైతుబరుస రాని వివరాలు సర్వే చేస్తే వాస్తవం తెలుస్తుందని రైతులు అంటున్నారు. వ్యవసాయ అధికారులు కొందరు రైతులకు రైతు భరోసా వచ్చింది మరికొందరు రైతులకు భరోసా రాకపోవడంతో దీనిపై సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నారు.

## కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**కాప్రా, జూలై 6 (జనం సాక్షి) :** కాప్రా డివిజన్ లోని ఎల్లారెడ్డి గూడ కృష్ణ నగర్ హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం కాలనీ సమస్యలు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా కాలనీలోని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ యుగెందేర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విక్రమ్ కుమార్, జై కుమార్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం కృషితో ఎదగాలి




**ఇబ్రహీంపట్నం, జూలై 6 (జనం సాక్షి) :** మంచాల మండల కేంద్రంలో లింగంపల్లి గ్రామానికి చెందిన బూర శివ గౌడ్ ఏర్పాటుచేసిన మన ఫాస్ట్ ఫుడ్ మరియు బిర్యాని సెంటర్ ను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా బూర శివ గౌడ్ కుటుంబ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకొని ఎదగాలని సూచించారు,పరిశుభ్రత పాటించి నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు కస్టమర్లకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టేకుల కమలాకర్ రెడ్డి, సదానందం, ప్రదీప్ రెడ్డి, మూర్తి, ఐలేష్ యాదవ్, మహేష్ గౌడ్, శ్రీనివాస్, బాలరాజ్, ధనరాజ్, చరణ్, భరత్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం దేశ చరిత్రలో చిరస్మరణీయం

- బోడుప్పల్‌లో 333వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల
- నత్తి మైసయ్య ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం




**బోడుప్పల్, జూలై 6 (జనంసాక్షి) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 333వ ఆదివారం జ్ఞానమాల ఘనంగా జరిగింది. అదేవిధంగా భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ముత్తయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముత్తయ్య, నత్తి మైసయ్య మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సుమారు 50 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా వివిధ శాఖలలో కొనసాగి భారత దేశ అభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి సేవలు అందించిన బాబు జగ్జీవన్ రామ్ నేటి యువతకు రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడని అన్నారు. అదేవిధంగా నేటి రాజకీయ పార్టీలు, నాయకులు,ప్రభుత్వాలు,బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయులను విస్మరించడం కనీసం వాళ్ళ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కూడా నిర్వహించలేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,గరుగుల యాకయ్య,కామగల బాబు,చిల్ల అంజయ్య,ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మైసగళ్ళ శివ,జర్నర్ సెక్రెటరీ చినిమిగళ్ళ శ్రీకాంత్,దానగళ్ళ సురేష్, భవన నిర్మాణ సంఘం నాయకులు కుమార్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న అంబేద్కర్ భవనానికి నిధులు కేటాయించాలి



**శామీర్‌పేట్, జూలై 6 (జనం సాక్షి) :** మండల కేంద్రం శామీర్ పేట్ మండల కార్యా లయం ముందు నిర్మిస్తున్న అంబేద్కర్ కార్యా లయం నిధులు లేక పనులు ఆగిపోవడం శోచ నీయమని శామీర్ పేట్ మండల అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు తుంకి మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం నుండి నిధులు వచ్చే వరకు ఆగకుండా ధాతల ద్వారా నిధులు తెచ్చి అంబేద్కర్ కార్యాలయం పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి భిక్షపతి, కార్యదర్శి డేవిడ్, కోశాధికారి బాలేష్, కైరా గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మత సామ్రాజ్యానికి ప్రతీక మొహరం

- టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి రెడ్డి



**సదాశివపేట, జూలై 6 (జనం సాక్షి) :** హిందూ, ముస్లింల మత సామ్రస్యానికి ప్రతీకగా జరుపుకునే పండుగ మొహరమని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మజీద్, చావిడిలో నెలకొల్పిన పీర్లను దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ హిందూ, ముస్లింలు కలిసి భక్తిశ్రద్ధలతో జరుపుకునే మొహరం వేడుకలు ప్రజల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్, మైనారిటీ నాయకులు వసీం దాదా, షెజి భాయ్,ఖలీల్, సాబేర్,లతీఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు,అడ్డు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసినవారిని శిక్షించాలి



**వికారాబాద్, జూలై 6 (జనంసాక్షి) :** వారం రోజుల క్రిందట వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన ఘటనలో మరువకముందే జిల్లాలో మరో సంఘటన జరిగింది. పోలీసులు దుండగులను గుర్తించి చర్యలు తీసుకున్న వారం రోజులు కూడా గడవకముందే, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణ సీఐకి ఫిర్యాదు చేయడం జరిగింది, అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకొని జిల్లాలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు, జిల్లాలో అంబేద్కర్ విగ్రహాలపై వరుస దాడులు జరగడంపై హెల్త్ సంఘాల నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, ప్రజా ఆగ్రహం వెళ్ళువడక ముందే నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకొని ప్రజలకు నమ్మకాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు రమేష్ కుమార్, అప్పా విజయ్, పిలారం మల్లేష్, సురేందర్, తిమ్మని శంకర్, రాంచందర్, మంచన్నపల్లి సురేష్, రవీందర్, అవుటి రాజశేఖర్, రాములు వివిధ ప్రజాసంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయవాద దార్శనికులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్



**తాండూరు, జూలై 6 (జనంసాక్షి) :** జాతీయ సమైక్యత కోసం పట్టుదలతో పనిచేసి, దేశంలో బలమైన రాజకీయ ప్రత్యామ్నాయ మార్గం చూపించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ మాట్లాడుతూ సమైఖ్య భారత వని కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుడు డాక్టర్.శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. పార్టీ శ్రేణులందరూ డా.శ్యాం ప్రసాద్‌ముఖర్జీ ఆశయ సాధన కోసం అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాజుల శాంత్ కుమార్, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, చిదిరి ప్రకాష్, కార్యదర్శి చందు, జిల్లా ఎస్ సి మోర్చా ఉపాధ్యక్షులు బండారి శ్రీకాంత్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు షాబుదిన్, తాండూరు మండల ప్రధాన కార్యదర్శి మఠం మల్లు కార్యకర్తలు బబ్లూ పాల్గొనారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలంపల్లిలో రహదారుల కబ్జా అరికట్టాలి

**కృష్ణ, జూలై 6 (జనం సాక్షి) :** కృష్ణ మండలం ఆలంపల్లి గ్రామంలో రహదారుల ఆక్రమణలు అరికట్టాలని గ్రామస్తులు తహశీల్దార్ కు విన్నవించారు.గ్రామంలోని మారెమ్మ దేవి గుడి నుండి బొమరాల దొడ్డి గ్రామ శివారు వరకు, బీసీ కాలనీ వాటర్ ట్యాంక్, నుండి కొత్తపల్లి శివారు వరకు, ఎస్సీ కాలనీ వాటర్ ట్యాంక్ నుండి గ్రామపంచాయతీ వరకు గ్రామంలోని దారులని కబ్జాకు గురి కావడం జరిగిందనీ తెలిపారు.దాంతో గ్రామ ప్రజలకు, విద్యార్థులకు, రైతులకు, పొలాలకు వెళ్లడానికి దారి ఇబ్బందిగా మారిందన్నారు.రహదారుల ఆక్రమణలు అరికట్టి గ్రామ సమస్యలన్నీ పరిష్కరించాలని తాసిల్దార్



శ్రీనివాసకు శనివారం వినతి పత్రం సమర్పించారు. బి గౌరప్ప మారెప్ప, సకిరప్ప, నీలకంఠరాయ, తదితరులు, పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి




**కుత్బుల్లాపూర్, జూలై 6 (జనం సాక్షి) :** కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా నిర్వహించే తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం ఏఐటియుసి, సిఐటియు, టియుసిఐ యూనియన్‌ల ఆధ్వర్యంలో జీడిమెట్ల పారిశ్రామిక వాడలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ల నాయకులు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్‌ను ఎత్తివేయాలని ఈనెల 9వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సంఘటిత, అసంఘటిత, వ్యవసాయ కార్మికులు సమ్మెలో పాల్గొనాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు కొట్లాడి తెచ్చుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు పని దినాలుగా చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటియుసి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు స్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఏసిఐటియు జిల్లా అధ్యక్షుడు అశోక్, జిల్లా నాయకులు లక్ష్మణ్, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, యూనియన్ల నరసింహారెడ్డి, సుంకిరెడ్డి, గురప్ప, దేవదానం, జార్జ్, చంద్రమౌళి, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మట్టి కరువు

- కాంగ్రెస్ నాయకుని ఆదేశాలతో మైనింగ్ అనుమతుల నిలిపి వేసిన అధికారులు
- మట్టి ధర రెండింతలు పెరగడంతో లబోదిబోమంటున్న ఇళ్ల నిర్మాణదారులు
- అధికారుల పాలన వ్యవస్థలో జోక్యం చేసుకోవద్దంటున్న బిఆర్ఎస్



**ఇబ్రహీంపట్నం, జూలై 6 (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం, మంచాల్, ఇబ్రహీంపట్నం, హయత్ నగర్ మండలాల్లో మైనింగ్ అధికారులు మట్టి అనుమతులు నిలిపి వేశారు. దీంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మట్టి దొరకడం లేదు. ఇటీవల ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది. బెస్మెంట్లు నిర్మించి నిర్మాణదారులు మట్టి కోసం వెతుకు తున్నారు. కానీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అగ్రశ్రేణి కాంగ్రెస్ నాయకుడు ఒకరు తనకు తెలియకుండానే తనకు చెప్పకుండా అనుమతులు ఇవ్వద్దని అనుమతులు నిలిపి వేయాలని మైనింగ్ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. దీంతో మైనింగ్ అధికారులు మట్టి అనుమతులు నిలిపి వేశారు. ఇంతకు ముందు 3 వేల నుండి 4 వేల వరకు ఒక టిప్పర్ మట్టి ధర పలికేది. మైనింగ్ అధికారులు అనుమతులు నిలిపి వేయడంతో టిప్పర్ మట్టి 7 వేల నుంచి 10 వేల వరకు పలుకుతుంది. దీంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దారులు లబోదిబోమంటున్నారు. మట్టిని తరలిస్తే చర్యలు తీసుకుంటున్న వివిధ శాఖల అధికారులు గత ప్రభుత్వం బిఆర్ఎస్ పాలనలో మట్టి గురించి కేవలం రెవెన్యూ శాఖ వారు మాత్రమే పట్టించుకునే వారు. మట్టిని తరలిస్తే పట్టుకుని జరిమాన విధించే వారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పోలీస్, ఎస్ ఓ టి మైనింగ్, రెవెన్యూ, ఇప్పుడు కొత్తగా స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు కూడ అధికారాలు ఇచ్చారు.

### మైనింగ్ అధికారులు వెంటనే మట్టి అనుమతులు ఇవ్వాలి

మైనింగ్ అధికారులు వెంటనే మట్టి అనుమతులు ఇవ్వాలని అనుమతులు ఇవ్వకపోవడంతో ఇండ్ల లబ్ధిదారుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని వెంటనే మైనింగ్ అధికారులు మట్టి అ నుమతులు ఇవ్వాలని డి మాండ్ చేశారు. అధికారుల పాలన వ్యవస్థలో రాజకీయ నాయకులు జోక్యం చేసుకోవడం దారుణమని ఇది మంచి పద్ధతి కాదని అన్నారు.

**బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
07 జూలై 2025

# స్థానిక సంస్థల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

**● మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, జూలై 6 (జనంసాక్షి) :** రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నుంచి ప్రవాహంలా చేరికలుంటాయని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును మరో సారి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందని, రాబోయే స్థానిక సంస్థల్లో ఆ పార్టీ అభ్యర్థులను ఓడించి చెంప ఛెళ్ళుమనిపించాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ యువనాయకుడు ఎరువ సాయిప్రసాద్ యాదవ్ అధ్వర్యంలో కాంగ్రెస్ బీజేపీలకు చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు ఆదివారం నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు వారికి మాజీ మంత్రి బీఆర్ఎస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.అంతకు ముందు ఎరువ సాయికుమార్ యాదవ్ మద్దతుదారులు పట్టణంలోని చింతల హనుమాన్ దేవాలయం నుండి గాంధీచౌక్,అంబేద్కర్ చౌరస్తా,రాజీవ్ చౌరస్తా,వివేకానంద చౌరస్తా,భగీరథ చౌరస్తా మీదుగా నాగవరం సమీపంలోని



బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయనందున కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తాము ఆ పార్టీకి చెందిన వాళ్ళమని చెప్పుకోలేని దుస్థితి ఏర్పడ్డదని అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను అరిగోస పెడుతున్నారని, ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎన్నో ఆంక్షలు పెట్టి ఎగ్గొట్టే పని చేస్తున్నారని, మన హయాములో నియోజకవర్గంలో 3250డబల్ బెడ్ రూమ్స్ కట్టించామని నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించి బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించమని అభ్యర్థించాలని అన్నారు. సాయిప్రసాద్‌తో పాటు బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలను పార్టీ ఆదరిస్తుందని కష్టపడి పనిచేసేవారికి భవిష్యత్తు ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కురుమూర్తి యాదవ్,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, నాయకులు మాధవ్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, డేగ మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్‌పూర్ నరసింహ, సుదర్శన్ రెడ్డి,చిట్యాల.రాము, ఇమ్రాన్,మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి,కుమార్ యాదవ్,మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, సయ్యద్. జెమీల్, మునికుమార్, సేనాపతి, పి.సురేష్, నాగేంద్రం, సత్యం, హర్షవర్ధన్ రెడ్డి, వెంకటేష్, వెంకటేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**మక్తల్, జూలై 6 (జనంసాక్షి) : మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామంలో బిజెపి శాఖ ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు** ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు బి.కొండయ్య హజరారయ్యారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయా సాధనకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించి మెజారిటీ స్థానాలు గెలవాలి అని దిశా నిర్దేశం చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు సోమశేఖర్ గౌడ్, కల్లూరి నాగప్ప, ప్రతాప్ రెడ్డి, చిట్యాల లక్ష్మణ్,భూత్పూర్ హన్మంతు, వన్నవాడ శ్రీకాంత్, నంబర్ రాములు, తిరుపతి, బ్యాటరీ రాజు ఆంజనేయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ జీవితం స్ఫూర్తిదాయకం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూలై 6 (జనం సాక్షి) :** డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకం అని బిజెపి నాయకులు పేర్కొన్నారు. నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషణ వినోద్ ఆధ్వర్యంలో పట్టణంలోని నూతన జిల్లా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఒకే దేశంలో రెండు విధానాలు రెండు జెండాలు,ఇద్దరు ప్రధానులు ఉండరాదని తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు.ఆయన ఆశయాలను నేడు ప్రధాని నరేంద్ర మోడీ కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దు చేసి నెరవేర్చాలని అన్నారు.శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి దేశ అభివృద్ధి ఐక్యతకు కృషి చేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందు నామాజీ జిల్లా బిజెపి కోశాధికారి సిద్ది వెంకట రాములు,పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య మాజీ కౌన్సిలర్లు యాదగిరి నగేష్ గోపాల్ యాదవ్ బి. రమేష్ పట్టణ ప్రధాన పట్టణ బిజెపి శాఖ ప్రధాన కార్యదర్శులు. నక్క సత్యనారాయణ వడ్డే



దత్తు,శ్రీనివాస్ రెడ్డి, పాండు మొగులప్ప యాదవ్ చేతన్, సీనియర్ బిజెపి నాయకులు, రఘువీర్ యాదవ్ ఇనాంధార్ సైదప్ప, అమ్మనూల చందు, కిరణ్ కుమార్ డగే, ఉమాకాంత్ బస్సుదే,కుర్వశ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూలై 6 (జనం సాక్షి) :** ఎరుకల ఆరాధ్య గురుదైవం ఏకలవ్యుడి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ ఎరుకల ఆదివాసి సంఘం నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో ఎరుకల ఆరాధ్య గురుదైవం ఏకలవ్య జయంతి వేడుకలు నారాయణపేట జిల్లాలోని ఆదివాసి ఎరుకల ఏకలవ్య వారసులు నారాయణపేట జిల్లా ప్రధాన ఆస్పత్రి అప్పంపల్లి ఆవరణలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు వారీ బంధువులకు అల్పాహారం వితరణ చేశా రు.ఈ సందర్భంగా ఎరుకల సంఘం జిల్లా అధ్య క్షులు పాతపల్లి నరసింహ, ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడు తూ తెలంగాణ ప్రభుత్వం ఏకలవ్య జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని ఏకలవ్యుడు ఆదివాసి ఎరుకల జాతికి ఆదర్శంగా ఉంటూ గొప్ప గురుభక్తి, త్యాగము, పట్టుదల కలిగినవారని ఆయన జాతి కోసం చేసిన సేవలను భవిష్య త్ తరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా



నాయకులు బాలకిష్ణప్ప ఎంఈఓ రాములు, కన్మనూర్రాజు, రామకృష్ణ, రవికుమార్, ధన్వాడకాశప్ప, బాలు, బాలస్వామి, జాజాపూర్ ఎల్లప్ప, కోస్గి రవి కుమార్ పెద్దజట్రం వెంకటేష్, నిడుగుర్తి ఆనంద్, చిన్నజట్రం బాలు, దామరగిద్ద అశోక్, పేరపల్ల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ వర్ధంతి వేడుకలు



**మక్తల్, జూలై 6 (జనంసాక్షి) :** కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా సేవలు అందించి, ఉప ప్రధానిగా రాణించి గొప్ప పార్లమెంటేరియన్‌గా పేరు సంపాదించుకున్న బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి ని బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో నారాయణ పేట క్రాస్ నందు బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ బాబు జగ్జీవన్ రామ్ కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ 1935లో దళితుల సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో కీలక పాత్ర పోషించారు అని అన్నారు.1946లో జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా పని చేసి రక్షణ, వ్యవసాయం, సమాచార ప్రసార శాఖలను నిర్వహించారని ఆయన ఆశయ సాధనకు పునరంకితం అవుతూ రాజకీయాల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు జుట్ల చిన్న హన్మంతు, సీనియర్ నాయకులు సారాయి హన్మంత్, కాంగ్రేస్ పార్టీ నాయకులు వాకిటి నాగేష్, వాకిటి అనిల్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు ఎలిగాండ్ల బాలాప్ప,తదితరులు హాజరయ్యారు.

# ఉత్తమ సేవలకు జాతీయ పురస్కారం..!

**● రవి కొండలుకు బెస్ట్ సాషల్ వర్కర్ నేషనల్ అవార్డు**
**● బహుజన సాహిత్య అకాడమీ చేతులమీదుగా అవార్డు స్వీకరణ**

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 6 (జనం సాక్షి) :** ఉత్తమ సేవలకు జాతీయ పురస్కారం దక్కింది. జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి చెందిన సంఘ సేవకులు, జయ మంగళం రవి కొండలు తాను చేసిన సేవలకు బెస్ట్ సోషల్ వర్కర్ నేషనల్ అవార్డును 2025 సొంతం చేసుకున్నారు. బెస్ట్ సాషల్ వర్కర్ నేషనల్ అవార్డు - 2025 సంవత్స రానికి గాను ప్రముఖ సంఘ సేవకులు రవి కొండలు ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటివారు ప్రకటించారు. అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సంధర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈఅవార్డును రవికొండల్‌కు అందజేయనున్నట్లు తెలియజేశారు. సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైనా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడు, పుదిచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారని పేర్కొన్నారు. ఈ అవార్డ్ లెటర్ అందజేసిన వారిలో బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, అవార్డు సెలకక్షన్ కమిటీ మెంబర్ సామ్రాట్ గోవర్ధన్, పల్పనూరి శేఖర్ పాల్గొన్నారు.




## ఇస్లాంపూర్ గ్రామంలో డెంగ్యూ మలేరియా జ్వరం



**తూప్రాన్ జూలై 6 (జనం సాక్షి) :** తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలో డెంగ్యూ వ్యాధి తో ముగ్గురు చిన్నారులు ఆసుపత్రి చికిత్స పొందుతుండడంతో గ్రామంలో డెంగ్యూ మలేరియా జ్వరాలు రావడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఆస్పత్రి పాలవుతున్న పలువురు చిన్నారులు. డెంగ్యూ మలేరియా జ్వరాలు రావడంతో గ్రామంలో నాయకత్వంలో తాత్కాలిక వైద్య క్యాంపును ఏర్పాటు చేశారు .గ్రామంలో ఇద్దరు చిన్నారులకు డెంగ్యూ పాజిటివ్ రావడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు . గత వారం రోజులుగా జ్వరాలతో బాధపడుతూ ఆసుపత్రి పాలయ్యారు. ఆరోగ్యం కుదుటపడడంతో ఇద్దరు చిన్నారులు ఇంటికి చేరుకోగా మరో ఇద్దరు చిన్నారులు ఆస్పత్రిలోనే ఉన్నారు. డెంగ్యూ కేసులు నమోదు కావడంతో గ్రామ కార్యదర్శి సెక్రెటరీ కల్పన ఏఎన్ఎంలు ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత దోమల మందులను ప్రతి వీధిలో పిచికారి చేస్తున్నారు. వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు . చిన్నారులు డెంగ్యూ బారిన పడడంతో అధికారులు గ్రామంలోని ఇంటింటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ మందులను సరఫరా చేస్తున్నారు. గ్రామంలో పలువురు చిన్నారులకు జ్వరం రావడంతో తూప్రాన్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించారు డెంగ్యూ పాజిటివ్ గా ఒకరి తర్వాత ఒకరికి రావడంతో అప్రమత్తమైన అధికారులు ఇంటింటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ మందులను పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో పారిశుద్ధ, శానిటేషన్ పనులను నిర్వహిస్తున్నామని తెలిపిన సెక్రెటరీ కల్పన తెలిపారు.

# అక్రమ అరెస్టులను ఖండించాలి

**● ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాస్కర్**

**కృష్ణ, జూలై 6 (జనం సాక్షి) :** కృష్ణ మండలం పరిధిలో గుడెబల్లూరు గ్రామంలో ఇటీవల భూ తగాదాలో అక్రమంగా అరెస్ట్ కాబడిన మాజీ ఎంపీపీ రాకెట్ వెంకటేష్ కుటుంబాన్ని ఉమ్మడి మండల ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి రాష్ట్ర నాయకుడు ఎం.భాస్కర్ పరామర్శించారు. వారి కుటుంబానికి సంఘం యావత్తు అండగా నిలుస్తుందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అనంతరం విలేకరుల సమావేశం లో మాట్లాడిన భాస్కర్ వెంకటేష్ కుటుంబాలకు 1987 ఇచ్చిన అసైన్మెంట్ 10 ఎకరాల భూముని రిటైర్డ్ డిఐజి మండవ లక్ష్మి నారాయణ కన్ను వేసి వారి బినామీల ఆళ్ల నాగమణి, ఉప్పాల పవన్ కుమార్, పేర్ల మీదకు అక్రమంగా పలుకుబడి ఉపయోగించి ధరణిలో పట్టమర్పించి కబ్జా చేయించారని అన్నారు. తనకు పోలీస్ శాఖలో ఉన్న పరపతిని ఉపయోగించుకొని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, ఎస్సై ఎస్ఎమ్ నవీద్‌ను ఉపయోగించుకొని ఈ కుటుంబాన్ని బెదిరించి భయభ్రాంతులకు గురి చేసి అక్రమంగా నాన్ బెయిల్ కేసులు పెట్టించారనిఆరోపించారు.ఈ వ్యవహారాన్ని ముదిరాజ్ సామాజిక పరంగా తీవ్రంగా ఖండిస్తూ వెంకటేష్ కుటుంబం పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వెయ్యాలని వారి భూములు వారికీ అప్పగించి రెవిన్యూ రికార్డు మార్చిన డిఐజి, వారి బినామీలపై చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. రాష్ట్ర ముదిరాజ్ పెద్దల దృష్టికి ఈ విషయాలు తిసుకువెళ్లి ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉమ్మడి మండల నాయకులు నల్లే నర్సప్ప, కడెచుర్ కృష్ణయ్య, దండు రాఘవేంద్ర, మాజీ ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్ మాజీ సర్పంచ్‌లు క్రిష్ణ మూర్తి, కరిమని తిమ్మప్ప, గుంతల హన్మంత్రాయ, ముస్క వెంకటేష్, పి సిద్దప్ప, పంతిగి చిన్న,జెమ్ సెర్ నర్సింగప్ప,వాకిటి మల్లేష్, ఓబులపూర్ లింగప్ప, కంద్రాయ తిప్పన్న హిందూపూర్ ఆంజనేయులు, అలిగేరి శివాజీ,వర్కుర్ శ్రీను,బంగి అశోక్, బిలరాం బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ గురుకులాల్లో ఇంటర్మీడియట్ విద్యను దూరం చేసే కుట్ర

**● అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నర్సింలు**

**చేర్యాల, జూలై 6 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గురుకులాల మెన్యూలో 40% పెంపు చేయడం అభినందనీయమైన చర్య అయినప్పటికీ ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని తీసుకుంటున్న కొన్ని చర్యలు విద్యార్థుల భవిష్యత్‌ను ప్రమాదంలోకి నెట్టే విధంగా ఉన్నాయి. ఇంటర్మీడియట్ అడ్మిషన్లలో నెలకొన్న గందరగోళం వల్ల పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు తగిన అవకాశాలు లేకపోతున్నాయని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నర్సింలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గురుకులాల్లో పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు కనీసం 50% సీట్లు ఇంటర్మీడియట్‌లో కల్పించి ఉంటే, ఈ రోజు ఇన్ని సమస్యలు వచ్చి ఉండేవి కాదు. కానీ ఇప్పుడు మెరిట్ పేరుతో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న గురుకులాల్లో సీట్లు కేటాయించడంతో, విద్యార్థులు అంత దూరం వెళ్లడానికి ఆసక్తి చూపడం లేదు. తల్లిదండ్రులు వారి పిల్లల్ని అంత దూరం పంపించడానికి తీవ్ర ఆందోళనలో ఉన్నారు.ఎస్సీ గురుకులాల ఇంటర్ విద్యను ప్రణాళికాబద్ధంగా నిర్వీర్యం చేయాలనే కుట్రే నడుస్తుందనే అనుమానం



కలుగుతోంది.ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఎస్సీ-ఎస్టీ, మైనారిటీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తక్షణమే స్పందించి విద్యార్థులు తమ సొంత ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ పెట్టుకున్న చోట్లకే తగిన సీట్లను ఇవ్వాలి,ఇంటర్మీడియట్ అడ్మిషన్ల గందరగోళాన్ని పరిష్కరించి, విద్యార్థుల హక్కులను కాపాడాలని,తెలంగాణ రెసిడెన్షియల్ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ తల్లిదండ్రుల తరఫున గౌరవంగా కోరుతున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

• రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 6 (జనంసాక్షి):** రాష్ట్రంలోని ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి ,చెన్నూరు మండల కేంద్రంలలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు .కోటపల్లి మండల పౌరసరఫరాల శాఖ గోదాములో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ....రాష్ట్రంలోని ప్రజలకు సమర్థవంతమైన ప్రజాపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గంలో 12 వేల దరఖాస్తులు రాగా అర్హులందరికీ అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా, ఇసుక మాఫియా పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, నీటి కరువు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి బోర్ వెల్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, ఈ క్రమంలో కోటపల్లి ప్రాంతానికి 5 బస్సులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడంతో మరిన్ని రకముల వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరిగిందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ 3 నెలలకు సరిపడా సన్నబియ్యం ను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సి.సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 500 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం 423 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. (ఎస్.సి.సి.ఎల్.) 2024-25 నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. వన మహోత్సవం- 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేసి పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు. అనంతరం చెన్నూరు మండల కేంద్రంలోని చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరై 44 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల వైశాల్యంలో మాత్రమే ఇంటిని నిర్మించుకోవాలని, ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకొని నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మార్కౌట్, బేస్మెంట్, లెంటల్, స్లాబ్ ఇతర నిర్మాణ దశలకు అనుగుణంగా లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా పైప్ లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల ఏర్పాటు, నిర్వహణ అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ ప్రాంతానికి మంజూరు అయిన 4 ఆర్.టి.సి. బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించేందుకు ప్రభుత్వం సమన్వయంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు



## బీరన్న బోనమెత్తిన ఎమ్మెల్యే దొంతి

• గిర్నిబావిలో ఘనంగా వేడుకలు..



**వరంగల్ ప్రతినిధి, జూలై 6 (జనంసాక్షి):** గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన బీరన్న వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని బోనం ఎత్తుకొని గొల్ల కురుమల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని గిర్ని బావిలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి యేడు నిర్వహించే బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని చెరువులన్నీ సమృద్ధిగా నీటి వనలతో జలకళతో కలకలలాడాలని పాడిపంటలు పశుసంపద పెరగాలని నిర్వహించే గొల్ల కురుమల ఆరాధ్య దైవం బీరన్నకు వేడుకలు చేయడం ఈ ప్రాంత ప్రజల కోరికలు నెరవేరాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, పెండ్లి కుమారస్వామి, భరత్, కురుమ సంఘం అధ్యక్షులు బండారి రాజ్ కుమార్, ఉపాధ్యాయులు అమ్మ కుమారస్వామి, గుడిగొండ చంద్రయ్య, కోరే రాజేష్, నరికే ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు..

# డోలు వాయించి.. బోనమెత్తిన ఎమ్మెల్యే

• భక్తి శ్రద్ధలతో బీరన్నకు బోనాలు
• మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి
• వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజలతో మమేకమైడోలు వాయించారు.. తన తలపైకి బోన మెత్తారు.. ప్రజల ఆహ్వానం మేరకు బీరన్న బోనాల కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అందరితో కలుపుగోలుగా ఉండి భక్తులను సంభ్రమాశ్చర్యంలో ముంచారు.. జిల్లా కేంద్రమైన భూపాలపల్లి పట్టణంతో పాటు గణపురం మండలం గాంధీనగర్ లో ఆదివారం బీరన్న బోనాల ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గొల్ల, కురుమలు తమ కులదైవమైన బీరన్న స్వామికి భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా గాంధీనగర్, భూపాలపల్లి పట్టణంలో నిర్వహించిన బీరన్న స్వామి బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గాంధీనగర్ గ్రామంలో ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు, కురుమలు శాలువాలు కప్పిపూల బొకేలు ఇచ్చి స్వాగతం పలికారు. భూపాలపల్లిలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే డోలు వాయించి, బోనమెత్తుకు ని భక్తులతో కలిసిపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బో నాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఇలాంటి పండుగలను అందరూ ప్రశాంత వాతావరణంలో కన్నులపండు జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలను బీరన్న స్వామి సల్లంగ చూడాలని ఎమ్మెల్యే వేడుకున్నారు.

**- రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..**

తొలి ఏకాదశి పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అదివారం దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. గణపురం మండలం బుద్దారం గ్రామంలో గల శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో మొక్కులు చెల్లించి, ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే వేడుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, భక్తులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ

• మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్, జులై, 6 (జనంసాక్షి):** పట్టణంలోని మధున పోచమ్మ ఆలయంలో తొలి ఏకాదశి పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలనుసుఖ సంతోషాలతో కాపాడాలని పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలోని కోటపల్లి, చెన్నూరు మండలాలలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి అందించారు. ఈ సందర్భంగా కార్మిక, గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ నియోజకవర్గంలో 500 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,మార్నింగ్ వాక్‌లో ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రతి సమస్యను పరిష్కరి స్తున్నానని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉచిత ఇసుక అందించడం జరుగుతుందని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా నిధులు ఇప్పటికే అమలులో ఉన్నాయి, తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో 9000 కోట్లు జమ చేయడం జరిగిందని, అన్నారు. మంత్రిగా విధులు చేపట్టిన నాటి నుండి అక్రమ ఇసుక రవాణాపై ఉక్కు పాదం మోపడం జరిగిందని, నియోజకవర్గంలో ఇసుక మాఫియాను నివారించడం జరిగిందని అక్రమ మైనింగ్‌కు పాల్పడే వారిని ఏమాత్రం ఉపేక్షిం చేది లేదని, ప్రతిపక్షాలు కావాలని అబద్ధ ప్రచారాలు చేస్తున్నాయని ఇలాంటి దుష్ప్రచారాలపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘ పెట్టిందని చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు



**ములుగు ప్రతినిధి,జులై 06(జనంసాక్షి):** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం(07/07/2025) రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం వాజేడు మండలంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పర్యటన నేపథ్యం లో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.


## మానవ హక్కులపై షార్ట్ ఫిల్మ్ పోటీలు - 2025

• జిల్లా కలెక్టర్ దివాకర టి .ఎస్



**ములుగు ప్రతినిధి,జూలై 06(జనంసాక్షి):** జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ ఆర్‌సి), న్యూ ఢిల్లీలోని మానవ హక్కు లపై అవగాహన పెంపొందిం చేందుకు ప్రతి సంవత్సరం షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహిస్తున్నదని, 2025 సంవత్సరానికి గాను 11వ ఎడిషన్ షార్ట్ ఫిల్మ్ పోటీలు ప్రకటించబడినట్లు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు అన్ని వయస్సుల వారు పాల్గొనవచ్చునని, మానవ హక్కులపై రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌ల పోటీలలో పాల్గొనేవారు ఆగస్టు31, 2025లోగా nhrcshortfilm @gmail.com కు దరఖాస్తుతో పాటు రూపొందించిన 3నుండి10 నిమిషాల నిడివి గల షార్ట్ ఫిల్మ్ పంపించాల్సి ఉంటుందని అన్నారు. విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతి రెండు లక్షలు, ద్వితీయ బహుమతి లక్ష యాభై తృతీయ బహు మతి లక్ష రూపాయలు నగదు బహుమతి ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా ప్రజలు, విద్యార్థులు, కళాకారులు, ప్రజలు, ఎన్జీఓలు, గ్రామ పంచాయతీలు, కళాశాలలు, విశ్వవి ద్యాలయాల విద్యార్థులు పాల్గొని ఈ అవకాశాన్ని ఉప యోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమం ద్వారా మానవ హక్కులపై అవగాహన పెంపు, నూతన ఆలోచనలకు ప్రోత్సాహం, సృజనా త్మకతకు గుర్తింపు లభించనుందని ఆయన పేర్కొన్నారు. ఉపయోగిం చుకో వాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం ద్వారా మానవ హక్కుల పై అవగాహన పెంపు, నూతన ఆలోచనలకు ప్రోత్సాహం, సృజనా త్మకతకు గుర్తింపు లభించనుందని ఆయన పేర్కొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యేకు బర్త్‌డే విషెస్ చెప్పిన భూపాలపల్లి ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో జగిత్యాల ఎమ్మెల్యే మాకునూరు సంజయ్ కుమార్ బర్త్ డే సందర్భంగా ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆయనకు బర్త్‌డే విషెస్ చెప్పారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాలంపేటలో గల రామప్ప పర్యటనకు వెళ్తున్న క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మంజూరునగర్‌లో గల స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఎమ్మెల్యే జీఎస్సార్ శాలువా కప్పి, పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం బర్త్‌డే విషెస్ తెలిపారు. అనునిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు ఆ భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం కోసం మరింత కృషి చేసేలా ఆ దేవుడు శక్తిని ప్రసాదించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె గ్రామాల్లో ఆషాడంలో గోరింటాకు సంబరాలు



**కాటారం జూలై 6 (జనంసాక్షి):** కాటారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం మన దగ్గర సాంప్రదాయం, గ్రామాల్లో పెరట్లో ఉన్న గోరింటాకు తెంపి ఆషాడ మాసం రాగానే తయారు చేసుకుని ఆ వీధిలో ఉన్న మహిళలు ఒక చోట చేరుకొని, సామూహికంగా అందరూ ఒకరికొకరు రాసుకుంటారు. ఈ సాంప్రదాయం గత కొన్ని సంవత్సరాల నుండి జరుగుతున్నది. ఒకప్పుడు పట్టణ ప్రాంతానికి పరిమితై ఉండేది. కానీ ఈ రోజుల్లో గ్రామాల్లో విద్యావంతులు సామాన్య మహిళలు కూడా గోరింటాకును రాసుకుంటున్నారు. గోరింటాకు గౌరీ దేవికి ప్రతీకగా భావిస్తారు. ఈ మాసంలో వర్షాల వల్ల నీటిలో మార్పులు వస్తాయి. రోగాలు వచ్చే అవకాశం ఉంటుంది .మహిళలు నీటిలో ఎక్కువగా పని చేయడం వల్ల చేతులకు అనారోగ్యం పడకుండా ఉంటారని ఆయుర్వేదం తెలియజేస్తుంది. అంతేకాకుండా చర్మ సంబంధ గర్భాశయం యొక్క సమస్యలు తొలగిపోతాయి. గ్రామాల్లో సాం ప్రదాయబద్ధంగా సామూహికంగా ఒక దగ్గర చేరి ఆనందంగా జరుపుకుంటే కుటుంబాల్లో ఉన్న సమస్యలు కూడా తొలిగిపోతాయి. ఒకరినొకరు పలకరించుకొని సమస్యలు విషయాలు పంచుకుంటారు. దీనివలన గ్రామాల్లో ఎలాంటి విభేదాలు లేకుండా కుటుంబాలు కలిసి సమస్యలు పంచుకుంటారు సమస్యలు తొలగిపోతాయి.

## అంబులెన్స్‌లోనే పురుడు పోసిన 108 సిబ్బంది



**ఏటూరునాగారం, జూలై 06 (జనంసాక్షి):** పురిటినొప్పులతో బాధపడుతూ దట్టమైన అడవిలో కనీసం రోడ్డు మార్గం కూడా లేని, వాగులు, దాటుకుని కారు చీకట్లో ఓపికతో వేసిన అడుగులు వారిని అంబులెన్స్ వచ్చి రక్షిస్తుంది అని, వివరాల్లోకి వెళితే ఏటూరునాగారం మండలం వీరాపురం గ్రామానికి సమీపంలోని దట్టమైన అడవిలో గొత్తి కోయగుంపుకు చెందిన సోలం భోజ్జె 26 సంవత్సరాల మొదటి కానుపు పురిటి నోప్పులు రావడంతో 108 కి కాల్ చేసి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న 108 ఏటూరునాగారం సిబ్బంది ఈఎంటి శివలింగంప్రసాద్, పైలట్ కోటి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గర్భిణీ స్త్రీని రోడ్డు మార్గం వరకు తీసుకురావడానికి చేయూత నిచ్చారు. గర్భిణీ స్త్రీ ఆరోగ్య పరిస్తితిని పరిశీలించి మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో వీరాపురం ఊరి చివరిలో పురిటి నొప్పులు అధికం ఆవడంతో ఎంతో చాక చక్యంగా వ్యవరించిన ఈఎంటి శివలింగంప్రసాద్ సుఖ ప్రసవం చెయ్యగా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి ఆనంద భాష్పాలను రాల్చింది. అనంతరం తల్లి బిడ్డలకు కావాల్సిన మందులు అందించి, మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి విషయాన్ని వైద్యులకు వివరించి ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. బయట ప్రపంచానికి దూరంలో ఉన్న గొత్తికోయ కుటుంబానికి భారోసాగా నిలిచి సుఖ ప్రసవం చేసిన అంబులెన్స్ సిబ్బందికి గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వూషూ పోటీలలో బంగారు పతకం సాధించిన నస్పూర్ క్రీడాకారిణి




**నస్పూర్ (జన్మసాక్షి):** హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం జరిగిన 24వ జూనియర్ జాతీయ స్థాయి వూషూ పోటీలలో నస్పూర్ కి చెందిన ఆట్కపురం హాసిని ట్రైలు విభాగంలో బంగారు పతకం సాధించింది. బంగారు పతకాన్ని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి ,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్. మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి చేతుల మీదుగా బంగారు పతకం అందచేశారు. జాతీయస్థాయి పోటీలో బంగారు పతకం సాధించిన హాసిని ని కోచ్ శివమహేష్ ని జిల్లా వూషూ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేముల సతీష్ , ఆవుల రాజనర్సు సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

# పిట్ట చెప్పిన కథ!

• నేలపై అరుదుగా వాలే "వడ్రంగి"



**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** సాధారణంగా అన్ని రకాల పక్షులు గాల్లో ఎగురుతూ మిగతా సమయాల్లో ఆహారం కోసం నేలపై కిందుకు ఆహారాన్ని తీసుకుంటూ మన కంటికి కనిపిస్తుంటాయి. కానీ నేల పైచాలా అరుదుగా వాలే పక్షిని మీ రు ఎప్పుడూ చూసెరుగరు. ఆ పక్షి పేరే రెడ్ ఫ్లేమ్ బ్యాక్ వుడ్ పీకర్ నొసలిపై ఎర్రటి జుట్టును కలిగి వీపుపై పసుపు పచ్చటి రంగు పొడవాటి నోరును కలిగి అందంగా ఉండి నేలపై అరుదుగా కనిపించే ఓ రక మైన వడ్రంగి పిట్ట. ఈ పక్షులు వాటి జీవిత కాలంలో ఎప్పుడు చెట్లను వెతుక్కుంటూ వాటిపై వాలి చెట్ల బెరడులో దాగి ఉండే పురుగులను తింటూ ఉంటుంది. కానీ భూమిపై మాత్రం వాలే సందర్భాలు చాల తక్కువ అవి కూడా ఎప్పు డోఒక సారి మనిషికి కనిపించని చోట కొద్ది క్షణాలు మాత్రమే కిందకు వాలుతాయి. అవి కూడా దట్టమైన అడవులలో ఉండే పుట్టలను వెతుక్కుంటూ ఉంటాయి. పుట్ట కనిపించగానే అక్కడ వాలి పుట్టలో ఉండే చెదలు పురు గుల నుతన పొడవాటి నాలుకతో గుంజుకుని ఎంతో ఇష్టంగా తినేస్తాయి. ఈ పక్షి ఫోటోను ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ ఆదివారం కవ్వాల్ టైగర్ పులుల అభయారణ్యంలో పక్షుల చిత్రాల చిత్రీకరణలో భాగంగా తన కెమెరాలో బంధించాడు.

## గ్రామాల్లో ఘనంగా మొహర్రం వేడుకలు

• అగ్నిగుండాల వద్ద ప్రత్యేక పూజలు



**చెన్నారావుపేట, జూలై 6 (జనంసాక్షి):** మతసామర స్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం వేడుకలను గ్రామాల్లోని ముస్లిం, హిందూ సోదరులు ఘనంగా జరుపుకు న్నారు. మొహర్రం వేడుకల్లో భాగంగా చివరి పదవ రోజైన ఆదివారం చెన్నారావుపేట, లింగాపురం, ఉప్పరపల్లి, భోజేరువు, తదితర గ్రామా లలో ఇంటింటికి తిరుగుతూ పీరీలను ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తునకు డుకలు, దట్టీలు, బెల్లం, ఊదులను సమర్పించి తమ తమ మొక్కుల ను చెల్లిం చుకున్నారు అనంతరం ఆషూర్ ఖానా (పీరీలుప్రతిష్టిం చినఆల యాలు) ముందు తీసిన అలాం (అగ్నిగుండం)లో ఒక కుండలో పాలు పోసి పొంగించి ప్రత్యేక పూజలను నిర్వహించి అగ్నిగుండాలను పూడ్చి వేశారు. అనంతరం అగ్ని గుండాల వద్ద పండ్ల మొక్కను నాటి ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదనంతరం పీరీలను నీటిలో నిమజ్జనం చేశారు. ఈ కార్య క్రమంలో ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ అయ్యుం, జిల్లా పరిషత్ మాజీ కోఆ ప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, చెన్నారావుపేట మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, కంది కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ లు కుండె మల్లయ్య, హంస విజయరామరాజు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నె బోయిన రమేష్ యాదవ్, సాధు మధుసూదన్ రెడ్డి, జున్నుతుల మహేందర్ రెడ్డి, ఆవుల రాములు, తాళ్లపెల్లి నరసయ్య, బండి పద్మ, ఎడ్ల మల్లయ్య, మెంతుల రమేష్, కళ్లెపు రాజశేఖర్, మహమ్మద్ అంకూస్, భాష, అంజద్ పాషా, కుర్బాన్, రంజాన్, షరీఫ్, యాకుబ్ పాషా, బబ్లు, పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**గద్వాల నడిగడ్డ, జూలై 6 (జనం సాక్షి) :** గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎదురుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసి సంఘసంస్కర్త స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధాని,కార్మిక రక్షణ శాఖ మంత్రిగా సామాజిక న్యాయ హరిత కులం కోసం కృషి చేసి చేయడం జరిగినది.డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలను కొనసాగిస్తామనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలి



**దోమ, జూలై 6 (జనం సాక్షి) :** స్థానిక ఎన్నికలలో బిజెపి శ్రేణులు సత్తా చాటి అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. దోమ మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు బొంగు మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 30 అడుగుల బిజెపి పార్టీ జెండాను స్థానిక నాయకులతో కలిసి ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దోమ మండలంలోని 36 గ్రామపంచాయతీలను, వార్డ్ మెంబర్లను బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు. బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, స్థానిక ఎన్నికలలో దానిని బీజేపీ ఆయుధంగా వాడుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నికలలో బిజెపి గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు కష్టపడాలని సూచించారు. అనంతరం ఉటుపల్లి తండా వాసులు త్రాగునీరు లేక అవస్థలు పడుతున్నామని బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డికి విన్నవించారు. త్రాగునీటి అవసరాలకు బోరు వేయిస్తానని తండావాసులకు శరత్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద రావు, బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెన్నె ఈశ్వరప్ప,బిజెపి రాష్ట్ర నాయకులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, రమేష్ కుమార్ మేకల యాదయ్య, అనంతయ్య, బాలరాజ్, దోమ నర్సింలు, ప్యాట అశోక్ కుమార్,సాగర్ పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూలై 6 (జనం సాక్షి) :** మాజీ ఉప ప్రధాని బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవణ్ రాంకు బిజెపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషణ వినోద్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవాన్ రాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు బాబు జాగ్జీవన్ రాం ఉప ప్రధానిగా బడుగుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సి పల్ వైస్ చైర్మన్ నందు నామాజీ జిల్లా బిజెపి కోశాధికారి సిద్ది వెంకట రాములు, పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య మాజీ కౌన్సిలర్లు యాదగిరి నగేష్ గోపాల్ యాదవ్ బి. రమేష్ పట్టణ ప్రధాన పట్టణ బిజెపి శాఖ ప్రధాన కార్యద ర్శులు.నక్క సత్యనారాయణ వడ్డే దత్తు,శ్రీనివాస్ రెడ్డి,పాం డు మొగులప్ప యాదవ్ చేత న్, సీనియర్ బిజెపి నాయకులు రఘువీర్ యాదవ్ ఇనాంధార్ సైదప్ప, చందు, కిరణ్ కుమార్ దగే, ఉమాకాంత్ బస్సుదే, కుర్వ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల కోసం నిలబడతాం

- ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**మధిర, జూలై 6 (జనం సాక్షి) :** ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలతో పుట్టగతులు ఉండవని ప్రతిపక్షాలు ఆందోళన చెందుతున్నాయి, కుట్రలు పన్నుతున్నాయి... ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం నిటారుగా నిలబడి పని చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిరలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కోటి పది లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు ఏదో ఒక సంక్షేమ కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. పుట్టిన బిడ్డ నుంచి వృద్ధిడి వరకూ ఏదో ఒక సంక్షేమ కార్యక్రమం కేవలం ఏడాదిన్నర కాలంలోనే అందించాం అన్నారు. ప్రజల అవసరాలను ఓట్లుగా మార్చుకొని గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు వారి అవసరాలు తీర్చుకున్నారు తప్ప ప్రజల ఇబ్బందులు తీర్చలేదని డిప్యూటీ సీఎం ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. 10 సంవత్సరాలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు బిల్లులు కూడా మంజూరు చేయలేదని, పాలకులుగా విలాసవంతమైన జీవితాలు గడిపారు రాష్ట్రం పై పడి దోచుకున్నారు తప్ప ప్రజల కష్టాలను పట్టించుకోలేదు అన్నారు. టిఆర్ఎస్ నేతలు 10 సంవత్సరాల పాలనా కాలంలో పేదలకు ఇల్లు కడితే ఇవాళ ఇందిరమ్మ ఇళ్ల కోసం వేల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏర్పడేది కాదు అన్నారు. పది సంవత్సరాలు ఈ రాష్ట్రంపై పడి దోచుకుంది కాక రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టి లక్షల కోట్లు అప్పులు తెచ్చారు, వారు తెచ్చిన అప్పులకు పది సంవత్సరాల తరువాత చెల్లింపులు చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈరోజు వారు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని డిప్యూటీ సీఎం వివరించారు. చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఒకటి తర్వాత ఒకటి సంక్షేమ పథకాన్ని అమలు చేసుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ రోజుకు 18 గంటల పాటు పనిచేస్తూ రూపాయి రూపాయి పోగు చేసి ప్రతి పైసా పేదల కోసం ఖర్చు పెడుతున్నాం అన్నారు. ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షుడు హెూదాలో సీఎం రేవంత్ రెడ్డి కొన్నిచోట్ల పాదయాత్ర మరికొన్ని చోట్ల బహిరంగ సభలు నిర్వహించగా, ప్రతిపక్ష నేతగా తాను ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నాలుగు నెలలపాటు పీపుల్స్ మార్చ్ పేరిట నడిచేసవిలో సుదీర్ఘ పాదయాత్ర చేశానని ఆ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేక పేదలు పడుతున్న బాధలు గుర్తించి నిజమైన పేదలందరికీ ఇల్లు నిర్మిస్తామని మాట ఇచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. పేదవాడు ఇల్లు కట్టుకోవడం అనేది ఓ సుదీర్ఘ కల, కొద్దిమంది ఈ కల నెరవేరకుండానే ప్రాణాలు కోల్పోయారు అని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకే ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని పేదవారు ఏ ఒక్కరూ ఉండకూడదని, ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో బతికేందుకు ఎన్ని వేల కోట్లు అయినా ఖర్చు పెట్టేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. ఇల్లు లేని పేదలు, కూలీలు తాత్కాలిక నివాసాలకు కిటికీలు, తలుపులు లేకుండా పడిన ఇబ్బందులను పాదయాత్ర సమయంలో తన చేయి పట్టుకుని చూపించిన ఉదంతాలను తాను ఇంకా మరవలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, వివిధ శాఖల జిల్లా మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితల్లి పాల్గొన్నారు.



# పేద ప్రజలకు మరింత సేవలు లయన్స్ క్లబ్ ద్వారా అందించాలి

**తాండూరు, జూలై 6 (జనంసాక్షి) :** పేద ప్రజలకు మరింత సేవలు లయన్స్ క్లబ్ ద్వారా అందించా లనిలయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ హరినాయణ్ భట్టాడ్, డీఎస్పీ బాలకృష్ణారెడ్డి. పేర్కొన్నారు.ఆదివారం తాండూరు లయన్స్ క్లబ్ 51వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం పట్టణంలోని సల్లా గార్డెన్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ హరినాయణ్ భట్టాడ్, విశిష్ట అతిథిగా తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ మనోహర్ రెడ్డి, జోన్ చైర్మన్ రాజు భయంకర్, పాస్ట్ డిస్ట్రిక్ వర్నర్(పీఎంసీటీ)లు హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఆర్. శరణు బసప్ప, కోఆర్డినేటర్ గా రొంపల్లి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులుగా మురళి మోహన్ నామాజీ, మహమ్మద్ యూసుఫ్, జి. వరప్రసాద్, కార్యదర్శి మంకాల్ నటరాజ్, జాయింట్ సెక్రటరీగా గూళీ శివకుమార్, కోశాధికారిగా గౌరీ శంకర్, మెంబర్ షిఫ్ కమిటి చైర్మన్ గా ఓం ప్రకాష్ సోమాని, క్లబ్ మార్కెటింగ్ చైర్మన్ గా పసారం బస్వరాజ్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ గా సల్లా దామోదర్, కోఆర్డీఓనేటర్ గా వై.బసప్ప, టైల్ ట్విస్టర్ గా ధనుంజయ్, లయన్ టమర్ గా రాంచంద్రారెడ్డి, డైరెక్టర్లుగా చంద్రశేఖర్, వరప్రసాద్ గనాటే, గోపాలకృష్ణ యాదవ్, సయ్యద్ జులిఫికర్ హుస్సేన్, వినోద్ జైన్, పద్మనాభయ్య, కట్కం వీరేందర్, కుంచెం మురళీధర్, రమేష్ చంద్ర పండిత్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అతిథులు లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ హరినాయణ్ భట్టాడ్, డీఎస్పీ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో లయన్స్ క్లబ్ మారుపేరుగా నిలుస్తుందన్నారు.

అనంతరం నూతన లయన్స్ క్లబ్ అద్యక్షులు శరణు బసప్పమాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యునిగా మరియు తాండూరు ఫోటో,విడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా 10సంవత్సరాల పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు.నా తల్లిదండ్రుల ఆశీర్వాదం మరియు నన్ను లయన్స్ క్లబ్ కు సభ్యునిగా పరిచయం చేసి ఈ రోజు అధ్యక్షునిగా మీ ముందు నిలబడటానికి కారణమైన స్వర్గీయ కోట్రిక వెంకటయ్య ఆ మహానియుణ్ణి తలుచుకుంటూ ఆయన ఆశీర్వాదం నాకు ఎల్లపుడు ఉండాలని కోరారు. అనంతరం పదో తరగతి, ఇంటర్, డిగ్రీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు నగదు ప్రోత్సహాకం, పలువురుక పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు, మహిళ కార్యవర్గ సభ్యులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమైన ఎమ్మెల్యే

**చంద్రుగొండ, జూలై 6 (అశ్వారావుపేట) :** అశ్వారావుపేట నియోజకవర్గంలో వినూత్న కార్యక్రమంగా "ఆర్టీసీలో ఆత్మీయ పలకరింపులు" నిర్వహించబడింది. ఇందులో భాగంగా దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామం నుంచి అశ్వారావుపేట వరకు ఆర్టీసీ బస్సులో ప్రజలతో కలిసి అశ్వరావుపేట ఎమ్మెల్యే జారి ఆదినారాయణ ప్రయాణించారు.ప్రయాణంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో, వాటి అమలు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఉచిత బస్సు సౌకర్యం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, విద్యా,ఆరోగ్య పథకాలపై ప్రజల అభిప్రాయాలు సేకరించారు.ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను స్వేచ్ఛగా, నిర్భయంగా వివరించేందుకు ప్రోత్సాహమిచ్చారు. ఈ తరహా కార్యక్రమాలు ప్రజల అభిప్రాయాలు నేరుగా తెలుసుకునేందుకు ఎంతో ఉపయోగకరమని పేర్కొనడమైంది. ప్రజల సమస్యలు నేరుగా విని పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రశంసలు అందుతున్నాయి.



# ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు

**నారాయణఖేడ్, జూలై 6 (జనం సాక్షి) :** ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం మనూర్ మండలం బోరంచ, నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి, జగన్నాథ్ పూర్ గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రొసీడింగ్స్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడూ కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇండ్లు ఇచ్చామని, ఇంతవరకు ఏ పార్టీ ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. ఇల్లు లేని నిరుపేదల కోసం ప్రత్యేకంగా ఇల్లు ఇవ్వాలన లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అన్నారు. అనంతరం బోరంచ లో అంగన్వాడి భవనంకు భూమి పూజ చేశారు. గ్రామంలో పీర్లను దర్శించుకుని పీర్ల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నారాయణఖేడ్ మండలంలోని జగన్నాథ్ పూర్ నుంచి పంచగామా రోడ్డుకు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజి రెడ్డి, మాజీ సర్పంచ్ దిగంబర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు సిద్ధారెడ్డి, మాజీ ఎంపిటిసి దత్తు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు అండగా ఉంటా..



**మల్కాజిగిరి, జూలై 6 (జనంసాక్షి) :** జర్నలిస్టులకు ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.సీనియర్ పాత్రికేయులు, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలరాజుకు ఇటీవల చెయ్యికి గాయమై శస్త్ర చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదివారం స్థానిక జర్నలిస్టులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కలసి పరామర్శించారు. జర్నలిస్టులకు ఏ సమస్య ఉన్న తను అండగా ఉంటానని బాలరాజుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్, వెంకటేష్,మనోహర్,మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్,గుండ నిరంజన్, పిట్టల శ్రీనివాస్, వినోద్ యాదవ్,పిట్టల నాగరాజు, మబ్బు,పార్థసారధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి ఒడ్డున గలీజ్ దందా..

- వెల్డర్‌నెస్ అక్రమ బోటింగ్, మద్యం, హుక్క సరఫరా
- ప్రభుత్వ నిధులు భూమి దర్జాగా కబ్జా
- కళ్ళు మూసుకున్న రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారులు

**వికారాబాద్ జిల్లా బ్యూరో, జూలై 6 (జనం సాక్షి) :** అదేందబ్బా.. జిల్లా బాస్ లంత ఒకే గొడుగు కింద తిష్ట వేశారు. వాళ్లకు కూత పెట్టు దూరంలో పట్ట పగలు గలీజు దందా గలీజ్ గాళ్లు చేస్తుండ్రు.. కానీ జిల్లా బాస్ లకు కంటికి కనిపించదు. చెవులకు వినిపించదు. మూగ సైగలతో ముచ్చటగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అందినంత ముడుపులు పుచ్చు కొని చేతులు దులుపుకున్నారు. వారి నిర్లక్ష్యం కారణంగా పర్యాటకుల నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. అయినా ప్రజాప్రతినిధులకు అధికారులకు చలనము లేదు. జరిగింది జరిగిపోయింది. జరగవలసింది చూడండి అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా సర్ప న్ పల్లి ప్రాజెక్టు లో పడవ బోల్తా పడి ఐదుగురు గల్లంతు వారిలో ఇద్దరు మహిళలు మృతి చెందిన సంఘటన లో విస్తూరి పోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. సర్పన్ పల్లి ప్రాజెక్టులో వెల్డర్‌నెస్ రిసార్ట్స్ యాజమాన్యం అక్రమంగా బోటింగ్ నిర్వహించి సొమ్ము చేసుకుంటున్నట్లు తేలింది. ఈ బోటింగ్ నిర్వహణ కోసం అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేవు .అక్రమంగానే అభద్రతతో బోటింగ్ నిర్వహణ యదేచ్ఛంగా సాగుతుంది. గతంలో ఒక ఎమ్మెల్యే అక్రమంగా రిసార్ట్స్ ఏర్పాటు చేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా బోటింగ్ రిసార్ట్స్ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ రిసార్ట్స్ ను ఆయన అనుచరులు కొనసాగిస్తున్నట్లు తేలింది. రెవిన్యూ నీటిపారుదల శాఖ. పరిధిలో ఉన్న భూములను అక్రమంగా ఆక్రమించుకొని రిసార్ట్స్ ఏర్పాటు చేయడమే కాకుండా అక్రమ బోటింగ్ కు తెర లేపారు. రాత్రిలో ఇక్కడ విడది చేసే పర్యాటకుల కోసం సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. గుడారాలను ఏర్పాటు చేసి వాటిలోకి అక్రమ మద్యం. హుక్క సరఫరా చేయడమే కాకుండా అక్కడ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తేలింది. వాటికి అనుగుణంగానే పోలీసులు మద్యం బాటిల్స్ ను హుక్కను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. రైతుల పొలాలకు నీరు ఇవ్వకుండా అడ్డుకొని ప్రాజెక్టులో నీటిమట్టం పెంచి అక్రమ బోటింగ్ నిర్వహిస్తున్నారు. వీటి నిర్వహణ కోసం నీటిపారుదల శాఖ ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేవు. కాలం చెల్లిన బోట్లతో లైఫ్ జాకెట్లు లేకుండా శిక్షణ లేని సిబ్బందిని ఏర్పాటు చేసుకొని భారీగా పర్యాటకుల నుంచి డబ్బులు వసూలు చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఇంత దర్జాగా పట్ట పగలు అక్రమ దందా సాగుతున్న జిల్లా అధికారులు అక్కడికి వెళ్లి తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకున్న పాపానికి పోలేదు. ఫలితంగా పర్యాటకులు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజా సంఘాలు మండిపడ్డాయి. కిందిస్థాయి అధికారులు అప్పుడో ఇప్పుడో రిసార్ట్స్ వారికి నోటీసులు ఇచ్చిన వారిని బెదిరించే ప్రయత్నం చేశారు. పర్యాటకులు మినహా ఇతరులు ఎవరైనా రిసార్ట్స్ లోపలికి వెళితే అమెరికా తెగకు చెందిన కుక్కలను పెంచి అనుమానితులపై వదిలి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. దీంతో కింది స్థాయి అధికారులతో సహా ఇతరులు ఎవ్వరు రిసార్ట్స్ లోకి వెళ్లి నిజా నిజాలు తెలుసుకొని అధికారులకు ఫిర్యాదు చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఇంత జరుగుతున్న అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అక్కడ అక్రమ దందా జరుగుతున్న విషయం అందరికీ తెలిసిన తమకేమి తెలియదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నట్లు అక్రమ బోటింగ్ రిసార్ట్స్ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ రిసార్ట్స్ పై దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# నేటితరం యువత మహనీయుల ఆశయాల కోసం కృషి చేయాలి

- చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**చేవెళ్ల, జూలై 6 (జనంసాక్షి) :** నేటితరం యువత మహనీయుల ఆశయాల కోసం కృషి చేయాలలని, భారతదేశంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. స్వతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం, భాజపా నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ చరిత్రలో 30 సంవత్సరాలు వివిధ శాఖలలో కేంద్ర మంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. నేటితరం యువత మహనీయుని ఆశయాల కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కంజర్ల ప్రకాష్, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, మిట్ట పరమేశ్వర్య రెడ్డి, నాయకులు డా. వైభవ్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, కుంచం శ్రీనివాస్, కృష్ణ గౌడ్, చిరుమని తిరుపతి రెడ్డి, పల్గుట్టు బాలయ్య, అశోక్, మధుసూధన్ రెడ్డి, చంద్రశేఖర్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సిటీ రియల్ ఎస్టేట్‌కి 'ఐటీ' బూస్ట్..

**జనంసాక్షి:**రియల్ ఎస్టేట్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ) రంగం కీలకమైంది. మన సిటీ స్థిరాస్తికి ఐటీ బూస్ట్‌లాగా మారింది. ఐటీ ఉద్యోగులపై ఆధారపడి గృహ విక్రయాలు ఎంత జరుగుతాయో..అంతకు రెట్టింపు స్థాయిలో ఐటీ సంస్థల లావాదేవీలు జరుగుతున్నాయి. గచ్చిబౌలి, మాదాపూర్ వంటి పశ్చిమాది ప్రాంతాలకే పరిమితమైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ) ఆఫీస్ స్పేస్.. గ్రోత్ ఇన్ డిస్పర్షన్ (గ్రిడ్) పాలసీతో నగరం నలువైపులా విస్తరించింది. ఈ పాలసీలో భాగంగా ప్రభుత్వం ఔటర్ వెంబడి ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో ఉన్న 11 పారిశ్రామిక పార్క్‌లను ఐటీ పార్క్‌లుగా మార్చింది. దీంతో పాటు కొంపల్లిలో ఐటీ టవర్, కొల్లూరులో ఐటీ పార్క్‌లను నిర్మిస్తోంది. ఫలితంగా పశ్చిమం వైపున కాకుండా ఇతర ప్రాంతాలలో కొత్తగా 3.5-4 కోట్ల చ.అ. ఐటీ ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి రానుందని జేఎల్ఎల్ తెలిపింది.గ్రేడ్-ఏ ఆఫీస్ స్పేస్ లావాదేవీల్లో హైదరాబాద్ దూసుకెళుతోంది. దేశంలోని ఇతర మెట్రో నగరాల కంటే గణనీయమైన వృద్ధి రేటు నమోదు చేస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుతం 9.04 కోట్ల చ.అ. ఆఫీస్ స్పేస్ ఉన్న మన సిటీ.. ఈ ఏడాది ముగింపు నాటికి 10 కోట్ల చ.అ. మైలురాయిని దాటనుందని జేఎల్ఎల్ సర్వేలో తేలింది.ఆఫీస్ స్పేస్ మార్కెట్‌లో బెంగళూరు, ముంబై, ఢిల్లీ-ఎన్‌సీఆర్ తర్వాత హైదరాబాద్ నాల్గో స్థానంలో నిలిచింది. కొంత కాలంగా కొంపల్లి, బాచుపల్లి, మేడ్చల్ వంటి ఉత్తరాది ప్రాంతాలు, ఎల్బీనగర్, ఉప్పల్, పోచారం వంటి తూర్పు ప్రాంతాలలో నివాస క్రయవిక్రయాలు జోరందుకున్నాయి.

# హైదరాబాద్‌లోనే విదేశీ మేలిమి గ్రానైట్

ఇంటి అందం ద్విగుణీకృతం చేయడానికి.. కొందరు గృహ యజమానులు ఖర్చుకు వెనకాడట్లేదు. ఇంటి అలంకరణలో తమదైన ప్రత్యేక ముద్ర ఉండాలని కోరుకుంటున్నారు. ఇలాంటి వారికోసమే ప్రపంచంలో అరుదుగా దొరికే గ్రానైట్లు బోలెడు ఉన్నాయి.వీటిని ఎంచుకోవడానికి ఏ అమెరికాకో ఆఫ్రికాకో వెళ్లక్కర్లేదు. ఎంచక్కా మన నగరంలోనే ఇవి లభిస్తున్నాయి. చిత్రకారుడి కుంచె నుంచి జాలువారిన చిత్రంలా దర్శనమిచ్చే గ్రానైట్ రకాలకు ప్రపంచ మార్కెట్లో ఎక్కడ్లేని గిరాకీ పెరుగుతోంది.

**జనంసాక్షి:**వీటికోసం చదరపు అడుగుకి రూ.2,500 దాకా పెట్టాల్సి ఉంటుంది. వీటిని గోడలకు అమరిస్తే.. అచ్చం చిత్రకారుడు వేసిన బొమ్మల మాదిరిగానే కనిపిస్తాయి. యూరప్, అమెరికా, సౌదీ అరేబియా, ఆఫ్రికా, అంగోలా, నమీబియా, మడగాస్కర్, నార్వే, ఫ్లిన్లాండ్, బ్రెజిల్, ఐస్‌ల్యాండ్ వంటి దేశాలకు చెందిన గ్రానైట్‌కు ప్రపంచ మార్కెట్లో ఎక్కడ్లేని గిరాకీ ఉంది. మరి ఇవి విదేశాల నుంచి ఇక్కడికి ఎలా చేరుకుంటాయనేది మీ సందేహమా? ఆయా దేశాల నుంచి ఇవన్నీ నౌకలో ముంబైకి దిగుమతి అవుతాయి. అక్కడి నుంచి రైలు మార్గంలో నగరానికి.. లారీల ద్వారా సిటీ చుట్టుపక్కల ఉన్న గ్రానైట్ పరిశ్రమలకు చేరుకుంటాయి.ఒక్కో గ్రానైట్ బ్లాకు 25 నుంచి 35 టన్నుల దాకా ఉంటుంది. మొదట్లో కాస్త ఎత్తుపల్లాలుగా ఉన్న గ్రానైట్‌ను.. బడా యంత్రాల సాయంతో డ్రెస్సింగ్ చేస్తారు. పాలిష్ చేసి



ఎగుడుదిగుడు లేకుండా చేస్తారన్నమాట. ఆ తర్వాత స్టీల్ గ్రిట్ బ్లేడ్లతో కత్తిరించి డైమండ్ బ్రిక్సతో పాలిష్ చేస్తారు. బ్రెడ్డును ముక్కలుగా కోసినట్లే.. భారీ ఆకారం గల గ్రానైట్ బ్లాకును కోస్తారన్నమాట. ఈ ప్రక్రియ తర్వాత ఒక్కో ముక్కను వేడి చేసే ఓవెన్‌లో పెడతారు. ఫలితంగా గ్రానైట్‌లో ఉన్న నీరంతా ఆవిరవుతుంది. ఆ తర్వాత రెసిన్ పెడతారు. దీని వల్ల భవిష్యత్తులో గ్రానైట్ నీరు పీల్చుకోకుండా ఉంటుంది. తర్వాత ప్రక్రియ క్యూరింగే.. ఇదయ్యాక పాలిష్ అవ్వగానే గ్రానైట్ తళతళ మెరుస్తుంది. మొత్తం ఏడు రోజులు జరిగే ఈ ప్రక్రియ పూర్తయ్యాక.. గ్రానైట్ ప్రపంచ దేశాలకు ఎగుమతికి సిద్ధమవుతుంది.దాదాపు ఎనభై రంగులు గల గ్రానైట్.. వివిధ దేశాల నుంచి హైదరాబాద్‌కు దిగుమతి అవుతోంది. సౌదీ అరేబియాకు చెందిన 'ట్రాపిక్ బ్రౌన్' ధర చ.అ.కు 300 దాకా ఉంటుంది. అదే నార్వే 'బ్లూ పెరల్' రేటు రూ.500 వరకూ పలుకుతుంది. ఇక ఫిన్‌లాండ్ 'బాల్టిక్ బ్రౌన్' ధర కూడా ఇంచుమించు రూ.300లు ఉంటుంది. ఇవి కాకుండా ఖరీదైన రకాలు బోలెడు న్నాయి.యూరప్ ఐస్‌లాండ్‌ల మధ్య.. అక్కడక్కడా విసిరేసినట్లు కనిపించే చిన్న చిన్న దీవుల్లో మేలిమి రకమైన గ్రానైట్ లభిస్తోంది. యూరప్ నుంచి అక్కడికి వెళ్లడానికే కనీసం మూడు రోజులైనా పడుతుందని నిపుణులు చెబుతున్నారు. 'బ్లాక్ బ్యూటీ' గ్రానైట్ కోసం చదరపు అడుగుకి రూ.2 వేల దాకా పెట్టాల్సి ఉంటుంది. బ్రెజిల్‌లో దొరికే 'అమెజాన్' రకం ధర.. చదరపు అడుగుకి రూ.1,600 ఉంటుంది. ఇదే రకాన్ని మీ ఇంట్లో వేయాలనుకుంటే మీకయ్యేది సుమారు వెయ్యి రూపాయలే. అదెలా అంటారా? మీకేం కావాలో గ్రానైట్ సంస్థలకు చెబితే వాటిని చిన్న చిన్న బ్లాకులుగా తీసుకొచ్చి అందజేస్తారు. కాకపోతే ఆర్డర్ ఇచ్చిన మూడు నెలల తర్వాతే ఇవి ఇంటికి చేరుతాయి. కాబట్టి, ఇంటి నిర్మాణం నాటి నుంచే గ్రానైట్‌కు సంబంధించి అవగాహనకు రావడం ఉత్తమం.

## ఈ డాక్యుమెంట్ కెమెరాతో ఆన్‌లైన్ క్లాస్ ఈజీ..

**జనంసాక్షి:**టీచర్లు టెక్‌తో టచ్‌లోకి రావాలన్నా, విద్యార్థులు విజ్ఞానంలో విండో ఓపెన్ చేయాలన్నా.. వారి వద్ద ఈ టెకీ టూల్ మాస్టార్లు ఉండాల్సిందే! క్లాస్‌లో స్క్రీన్ స్టార్ ఆన్‌లైన్ క్లాసుల్లో విద్యార్థులు బయటకు కనబడేలా భయపడితే, టీచర్లు లోలోపల భయపడుతుంటారు.ఎందుకంటే ముందే పీపీటీలు సిద్ధం చేయకపోతే, 'సార్, స్క్రీన్ షేర్ చేయండి', 'మిస్, స్లయిడ్ మిస్ అయింది' అంటూ సందేశాల వర్షం కురిపిస్తారు విద్యార్థులు. ఇక నెట్ స్లో, లైట్ తక్కువ, ఫాంట్ చిన్నది లాంటి ఇతర సమస్యలతో ఆన్‌లైన్ క్లాస్ మొత్తం గాలిలో కలిసిపోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో టీచర్లకు తోడుగా ఉండే నేస్తమే ఈ 'డాక్యుమెంట్ కెమెరా'. దీని ముందు పుస్తకం పెడితే చాలు, స్పష్టంగా సమాచారాన్ని స్క్రీన్‌పై చూపిస్తుంది. టచ్ చేస్తే లైట్ వెలుగుతుంది, బటన్ నొక్కితే బ్లర్ లేకుండా చూసుకుంటుంది. మీరు పేజీ తిప్పితే ఇది కూడా తిప్పి చూపిస్తుంది. స్లయిడ్స్ అవసరం లేకుండా బుక్‌తోనే క్లాస్ పూర్తవుతుంది. ధర రూ. 2,999.పిల్లలు బొమ్మలు గీస్తారు, కట్ చేస్తారు, స్టిక్ చేస్తారు. ఇలా చేస్తూ చేస్తూ చివరకు చేతికి బ్యాండేజ్ వేసుకుంటారు! ఇలాంటి చిన్న చిన్న గాయాలకు ఇకపై ఈ 'స్కాన్ అండ్ కట్' మెషిన్ గుడ్‌బై చెప్తుంది. బొమ్మ చూపిస్తే, ఏ మెటీరియల్‌పై అయినా కట్ చేయగలదు. కాగితం, ఫ్యాబ్రిక్, ఫోమ్.. ఏదైనా సరే, స్క్రీన్ మీద టచ్ చేస్తే చాలు, రెండు వందలకు పైగా రెడీ డిజైన్‌లతో సిద్ధంగా ఉంటుంది. ఒక్క క్లిక్‌తో కావాల్సిన ఆర్ట్‌ని రెడీ చేసి ఇస్తుంది. ఇది కేవలం కటింగ్ మెషిన్ కాదు. స్కానింగ్, డిజైనింగ్, కటింగ్ అన్నీ కలిపిన ఒక క్రాఫ్ట్ మాస్టర్. ఇంట్లోనైనా, క్లాస్‌రూమ్‌లోనైనా ఒక్కసారి పెట్టి చూడండి.

## బజాజ్ కొత్త బైక్‌లు.. నాలుగు రైడింగ్ మోడ్‌లతో..



**జనంసాక్షి:**బజాజ్ ఆటో డామినార్ 400, డామినార్ 250 అప్ డేటెడ్ వెర్షన్ బైకులను లాంచ్ చేసింది. రెండింటిలో డామినార్ 250 (ప్రారంభ ధర రూ .1.92 లక్షలు (ఎక్స్-షోరూమ్), డామినార్ 400 (ప్రారంభ ధర రూ .2.39 లక్షలు (ఎక్స్-షోరూమ్).వీటికి సంబంధించిన వివరాలను బజాజ్ ఆటో ఇటీవల టీజ్ చేసింది. అప్‌డేట్‌లలో భాగంగా ఫీచర్లలో బజాబ్ సంస్థ మార్పులు చేసింది. మరిన్ని టూరింగ్ పరికరాలను జోడించింది. డిజైన్‌లో పెద్దగా మార్పులేమీ లేకుండా రైడర్ సౌకర్యం కోసం కొన్ని స్వల్ప సర్దుబాట్లు మాత్రం చేసింది. రెండు డామినార్ బైకులూ ఇప్పుడు నాలుగు రైడింగ్ మోడ్‌లతో వస్తాయి. అవి రెయిన్, రోడ్, స్పోర్ట్, ఆఫ్-రోడ్. అవసరాన్ని బట్టి థ్రోటిల్ రెస్పాన్స్, ఏబీఎస్ ఇంటర్వెన్షన్ స్థాయిలను మార్చడం ద్వారా రైడర్‌కు ఈ మోడ్‌లు సహాయపడతాయి. ఇక డామినార్ 400 బైక్‌లో ప్రత్యేకంగా రైడ్-బై-వైర్ ఫీచర్ ఇచ్చారు. డామినార్ 250లో మాత్రం మెకానికల్ థ్రోటిల్ సెటప్, నాలుగు ఏబీఎస్ మోడ్స్ ఉన్నాయి.మరో ముఖ్యమైన మార్పు ఏమిటంటే, పల్సర్ ఎన్ఎస్ 400 జెడ్‌లో లాంటి డిజిటల్ డిస్‌ప్లేను ఈ రెండు డామినార్ బైక్‌లలో ఇచ్చారు. ఇది కొత్త స్విచ్ గేర్‌తో పనిచేసే కలర్ ఎల్‌సీడీ బాండెడ్ గ్లాస్ స్పీడోమీటర్. ఎక్కువ దూరం బైక్ నడిపే రైడర్లకు మరింత సౌలభ్యం కోసం హ్యాండిల్ బార్‌లను కూడా మార్చినట్లు బజాజ్ పేర్కొంది. రైడర్లు తమ జీపీఎస్ పరికరాలు లేదా స్మార్ట్‌ఫోన్‌లను ?కనెక్ట్ చేసుకునేందుకు జీపీఎస్ మౌంట్‌ను చేర్చింది.ఇక మెకానిక్స్ పరంగా చూస్తే ఎటువంటి మార్పులు లేవు. డామినార్ 400 బైకులో 373 సీసీ లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజన్ ఉంది. ఇది 8,800 ఆర్‌పీఎం వద్ద 39 బీహెచ్‌పీ పవర్, 6,500 ఆర్‌పీఎం వద్ద 35 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 6-స్పీడ్ గేర్ బాక్స్ తో వస్తుంది. అదేవిధంగా డామినార్ 250 విషయానికి వస్తే 248 సీసీ లిక్విడ్-కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఉంది. ఇది 8,500 ఆర్‌పీఎం వద్ద 26 బీహెచ్‌పీ పవర్, 6,500 ఆర్‌పీఎం వద్ద 23 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.

## టూ వీలర్స్ పెరుగుతాయ్

- ప్యాసింజర్ వాహనాలు తగ్గుతాయ్!

న్యూఢిల్లీ: దేశీయ ప్యాసింజర్ వాహన హోల్‌సేల్(టోకు) అమ్మకాల వృద్ధి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో 1-4 శాతంగా ఉండొచ్చని ఇక్రా రేటింగ్ సంస్థ అంచనా వేసింది.అధిక ఇన్వెంటరీ, ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే 'రేర్ ఎర్త్ మాగ్నెట్' వంటి కీలక ఉపకరణాల కొరత విక్రయాలపై ప్రభావాన్ని చూపొచ్చని పేర్కొంది.అంతకు ముందు.. ఇదే ఎఫ్‌వై 26లో అమ్మకాల వృద్ధి 4-7% ఉండొచ్చని అంచనా వేసింది. అయితే ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చర్లు(ఓఈఎం)నుంచి స్థిరమైన మోడళ్ల ఆవిష్కరణలు పరిశ్రమ అమ్మకాలకు పాక్షిక మద్దతునిస్తాయని వివరించింది. భారత్ - పాకిస్థాన్ యుద్ధంతో ఉత్తర భారతంలో నెలకొన్న భౌగోళిక రాజకీయ భారత్ - పాకిస్థాన్ యుద్ధంతో ఉత్తర భారతంలో నెలకొన్న భౌగోళిక రాజకీయఉద్రిక్తతలు కస్టమర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఫలితంగా ఈ ఏడాది మే నెలలో 3,02,214 ప్యాసింజర్ వాహనాలు అమ్ముడయ్యాయి. ఇదే ఏడాది ఏప్రిల్ అమ్ముడైన 3,49,939 యూనిట్లతో పోలిస్తే ఇవి 13.6% తక్కువ. ఈ అమ్మకాలు డిమాండ్ క్షీణతకు సంకేతాలని ఇక్రా తెలిపింది. ఇదే ఎఫ్‌వై 26లో ద్విచక్రవాహన అమ్మకాల వృద్ధి 6-9 శాతంగా ఉండొచ్చని తెలిపింది. స్థిరమైన గ్రామీణ ఆదాయాలు, సాధారణ వర్షపాత నమోదు, పట్టణ మార్కెట్ పెరగడం తదితర అంశాలు టూ వీలర్స్‌కు డిమాండ్‌ను పెంచుతాయి. గ్రామీణ డిమాండ్, మెరుగైన సాగుతో ద్విచక్రవాహన రిటైల్ అమ్మకాలు వార్షిక ప్రాతిపదిన 7% వృద్ధి సాధించాయి.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.60 | ₹ 5.62 |

### బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

| 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
|---|---|
| ₹ 90,600 | ₹ 98,830 |

### వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్

₹ 1,20,000

# ఎలాన్ మస్క్ పార్టీ ప్రకటన

- ఫ్యూచర్ ప్లాన్ ఇదే..

వాషింగ్టన్: ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అమెరికాలో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. 'ది అమెరికా పార్టీ' స్థాపిస్తున్నట్లు ఆయన తెలిపారు.దీంతో, అమెరికాలో మరోసారి మూడో రాజకీయ పార్టీ అంశం తెరపైకి వచ్చింది. కాగా.. దీనిని రిపబ్లికన్, డెమొక్రటిక్ అనే రెండు పార్టీల వ్యవస్థకు సవాల్‌గా మస్క్ అభివర్ణించారు.అయితే, పార్టీ అధికారికంగా నమోదైనట్లు ఫెడరల్ ఎలక్టోరల్ కమిషన్ ఇంకా ధ్రువీకరించలేదు, దానికి సంబంధించి ఇంకా ఎలాంటి పత్రాలనూ కమిషన్ ప్రచురించలేదు. ఆ పార్టీ అధికారికంగా నమోదైందా? లేదా? అనేది అమెరికా ఎన్నికల అధికారుల నుంచి స్పష్టత రావాల్సి ఉంది. ఆ పార్టీని ఎవరు నడిపిస్తారు, ఎలా ఉండబోతోందనే విషయాలను మస్క్ కూడా వెల్లడించలేదు. ఒకవేళ మస్క్ పార్టీని ఎన్నికల గుర్తిస్తే మూడో పార్టీ అవతరించే అవకాశం ఉంది. మస్క్ పార్టీ ఎన్నికల్లో ఎంత ప్రభావం చూపుతుంది అనేది ఆసక్తికరంగానే మారనుంది.ఇక,



ఇప్పటి వరకు అమెరికా చరిత్రలో మెజార్టీ అధ్యక్షులు కేవలం రెండు పార్టీల నుంచే వచ్చారు. అవే రిపబ్లికన్ పార్టీ, డెమొక్రటిక్ పార్టీ. ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ?ట్రంప్ రిపబ్లికన్ పార్టీకి చెందిన వ్యక్తి. గత అధ్యక్షుడు జో బైడెన్ డెమొక్రటిక్ పార్టీకి చెందినవారు. ఇదిలా ఉండగా.. అమెరికా ఇప్పటికే పలుమార్లు కొందరు వ్యక్తులు మూడో పార్టీని పెట్టి ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. కేవలం ఒకే ఒకరు జార్జ్ వాషింగ్టన్ మాత్రమే స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసి.. అమెరికాకు అధ్యక్షుడు అయ్యారు. ఆయన 1789-97 వరకు అధ్యక్షుడిగా పనిచేశారు.ఇదిలా ఉండగా.. అమెరికా రాజకీయ చరిత్రను పరిశీలిస్తే.. పలు పార్టీలను కొందరు నాయకులు ప్రారంభించినప్పటికీ పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. కేవలం ఒకటి, రెండు పార్టీలు మాత్రమే ఎన్నికల్లో ఓట్లను చీల్చగలిగాయి. అంతే తప్ప అధికారంలోకి మాత్రం రాలేకపోయాయి. మెజార్టీ నేతలు తమ మార్కును ఎన్నికల్లో చూపించలేకపోయారు. ఈ నేపథ్యంలో ఎలాన్ మస్క్ కొత్త పార్టీ.. అమెరికాలో ఎంత మేరకు ప్రభావం చూపించనుంది అనేది ఆసక్తికరంగా మారింది. అమెరికన్లు మస్క్‌ను ఎలా ఆదరిస్తారనేది హాట్ టాపిక్‌గా మారింది.

## నాకు మరాఠీ రాదు, దమ్ముంటే నన్ను తరిమేయండి..

### నటుడి సవాల్



మరాఠీలో మాట్లాడనందుకు ఓ స్వీట్ షాప్ యజమానిని కొట్టిన ఘటన కలకలం రేపింది. అయితే తాను కూడా మరాఠీ మాట్లాడనని, దమ్ముంటే తనను మహారాష్ట్ర నుంచి తరిమేయండి అని సవాల్ విసిరారు భోజ్‌పురి నటుడు, బీజేపీ ఎంపీ దినేశ్ లాల్ యాదవ్ ఈయన ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం హమర్ నామ్ బా కన్హయ్య.ఈ సినిమా ప్రమోషన్స్‌లో దినేశ్ యాదవ్ మాట్లాడుతూ.. మరాఠీ మాట్లాడలేదని దాడి చేస్తారా? ఇవన్నీ చెత్త రాజకీయాలు. దేశంలో ఎక్కడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకూడదు. ఇలాంటి నీచ రాజకీయాలు చేసేవారు అలాంటివాటికి దూరంగా ఉంటే బాగుంటుంది. మీకంత దమ్ముంటే నన్ను మహారాష్ట్ర నుంచి వెళ్లగొట్టండి చూద్దాం.. నేను మరాఠీ మాట్లాడను. రాజకీయ నాయకులందరికీ నేను సవాల్ విసురుతున్నా.. నేను ఇక్కడే ఉంటాను. దమ్ముంటే నన్ను మహారాష్ట్ర నుంచి తరిమేయండి. నేను కూడా రాజకీయ నాయకుడినే.. పాలిటిక్స్ అనేవి.. ప్రజల సంక్షేమానికి ఉపయోగపడాలే తప్ప వారిని దగా చేయడానికి కాదు. ఎవరికైనా పలు భాషలు నేర్చుకోవాలనిపిస్తే నేర్చుకుంటారు. మరాఠీ అందమైన భాష.. భోజ్‌పురి, తెలుగు, తమిళం, గుజరాతీ.. ఈ భాషలన్నీ అందరూ నేర్చుకోవచ్చు. అలాగే ఎవరూ నేర్చుకోకపోయినా ఏం పర్వాలేదు. అంతేకానీ, ఫలానా భాష ఎందుకు నేర్చుకోలేదని టార్గెట్ చేయడం కరెక్ట్ కాదు అని చెప్పుకొచ్చారు. దినేశ్ లాల్ యాదవ్‌ను నిరాహువా అని కూడా పిలుస్తుంటారు. భోజ్‌పురిలో అనేక సినిమాలు చేసిన ఈయన హిందీ బిగ్‌బాస్ ఆరో సీజన్‌లోనూ పాల్గొన్నారు.

## ఒక్క ఏడాదిలో రూ.8,500 కోట్లు తీసుకొచ్చా..

**జనంసాక్షి:**ప్రముఖ బాలివుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ పక్కా బిజినెస్‌మ్యాన్‌గా మారిపోయారు. సినీ పరిశ్రమపై తనకు విరక్తి పెరిగిందని, అందుకే తన వ్యాపార కార్యకలాపాలపై దృష్టి పెట్టానని ఆయన చెబుతున్నారు.రెండు దశాబ్దాలకు పైగా బాలీవుడ్ లో క్రియాశీలకంగా పనిచేసిన ఈ నటుడు ఇప్పుడు తన ప్రధాన జీవనాధారాన్ని పూర్తిగా బిజినెస్ వైపు మళ్లించారు. తన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 12 కంపెనీలకు ఒక్క ఏడాదిలోనే 1 బిలియన్ డాలర్లు (రూ.8,500 కోట్లు) సమీకరించినట్లు తెలిపారు. వీటిలో రెండు కంపెనీలు ఐపీవోకి కూడా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాయని వివేక్ ఓ తాజా ఇంటర్వ్యూలో చెప్పారు. ఆయన నెట్‌వర్త్ రూ.1,200 కోట్లు ఉంటుందని అంచనా.ఇటీవల సీఎన్‌బీసీ టీవీ-18 ఇంటర్వ్యూలో మాట్లాడిన వివేక్ తన వ్యాపార సంగతులను పంచుకున్నారు. తన తండ్రి సురేష్ ఒబెరాయ్ వ్యాపారవేత్త కావడంతో తాను కూడా చిన్న వయసు నుంచే వ్యాపారం వైపు మొగ్గు చూపానని చెప్పారు. 'ఇన్వెస్టర్ అయిన ఆయన (తండ్రి) ఎప్పుడూ భూములు కూడబెడుతూ కొనడం, అమ్మడం చేసేవారు. అలా డబ్బు సంపాదించేవారు. భూమి నాకు పరిచయమైన మొదటి వ్యాపారం. నాకు తొమ్మిది పదేళ్ల వయసున్నప్పుడు అకస్మాత్తుగా ఇన్వెంటరీతో వచ్చేవాడు. ఒక సంవత్సరం పెర్ ఫ్యూమ్స్, మరో ఏడాది ఎలక్ట్రానిక్స్... వాటిని నా బ్యాక్ ప్యాక్ లో నింపుకుని ఇంటింటికీ వెళ్లేవాన్ని. చివరిలో నా 'లెక్కలు' అడుగేవారు. లాభం మాత్రం నాకిచ్చి మిగిలింది తీసుకునేవారు' అని వివేక్ గుర్తు చేసుకున్నారు.కొన్నేళ్ల పాటు చిత్ర పరిశ్రమలో గడిపిన వికేక్ ఒబెరాయ్ ఇంకా తాను మొదలుపెట్టిన చోటే ఉన్నానని గ్రహించారు. "అది (సినీ పరిశ్రమలో ఉండటం) నాకు నచ్చలేదు. అది ఎదుగుదల కాదు. నేను అక్కడ ఉండటం, కొంతమంది వ్యక్తులతో కలిసి పనిచేయడాన్ని ఆస్వాదించాను. కానీ ఇది ఎదుగుదలకు తోడ్పడాలి. ఎవరైనా ప్రతిభ ఉన్నవారిని దగ్గరకు తీసి వారి ఎదుగుదలకు సహకారం అందించాలి. అక్కడ లోపించిందదే" అని చెప్పుకొచ్చిన వివేక్ నిరాశగా తల కొట్టుకుంటూ అక్కడే ఉండటం కన్నా వ్యాపారం వైపు రావాలని నిర్ణయించుకున్నట్లు వివరించారు.పెట్టుబడుల విషయంలో ఎంత క్లిష్టమైన పరిస్థితులకూ తాను వెనుకాడనని చెప్పిన వికేక్ ఒబెరాయ్.. 'గత ఏడాదిలోనే నా కంపెనీలకు 1 బిలియన్ డాలర్లకు పైగా సమీకరించగలిగాం. ఇది గణనీయమైన మొత్తం. అయినా అదేం సమస్య కాదు. అయితే ఆ నిధులను ఎక్కడ పెట్టాలి.. ఎలా ఆ వృద్ధి చేయాలన్నది తెలియాలి. అందుకు మార్వాడీ మనస్తత్వం అలవర్చుకోవాలి" అంటూ సూచించారు. బాలీవుడ్ నిర్మాతలు, దర్శకులు అంతర్జాతీయ చిత్రాలను 'కాపీ' చేసినా వాటికి 'దేశీ మసాలా' తగిలిస్తున్నామంటూ చెబుతుంటారు. "మరి దీన్ని వ్యాపారంలో ఎందుకు చేయకూడదు?" అంటూ ప్రశ్నిస్తున్నారు.

## కేంద్రానికి సుప్రీం కోర్టు లేఖ..

### చంద్రచూడ్ బంగ్లాను ఖాళీ చేయించాలంటూ..


ఢిల్లీ: సుప్రీంకోర్టు మాజీ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ అధికారిక నివాసం విషయమై కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు లేఖ రాసింది. ఆయన అధికారిక నివాసాన్ని వీలైనంత త్వరగా ఖాళీ చేయించాలని కోరుతూ లేఖలో పేర్కొంది.జస్టిస్ చంద్రచూడ్ పదవీ విరమణ అనంతరం నిబంధనలకు విరుద్ధంగా అక్కడ ఉండటాన్ని సర్వోన్నత న్యాయస్థానం లేఖలో ప్రస్తావించింది. దీంతో, సదరు లేఖపై చంద్రచూడ్ స్పందించి కీలక వ్యాఖ్యలు చేశారు.అయితే, ఢిల్లీలోని కృష్ణ మీనన్ మార్గ్‌లో సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నివాసం ఉంటున్నారు. కాగా, ఈ బంగ్లాను అత్యవసరంగా ఖాళీ చేయించాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు లేఖ రాసింది. ఈ క్రమంలో.. బంగ్లాను జస్టిస్ డీవై చంద్రచూడ్ నుంచి ఆలస్యం చేయకుండా స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాం. ఆయన పదవీ విరమణ అనంతరం బంగ్లాను ఖాళీ చేయాల్సిన గడువు ముగిసిపోయి కూడా ఆరు నెలలు అవుతోంది అని సుప్రీంకోర్టు.. హౌసింగ్ అర్బన్ అఫైర్స్ శాఖ కార్యదర్శికి రాసిన లేఖ రాసింది.ఇక, సుప్రీంకోర్టు రాసిన లేఖపై జస్టిస్ చంద్రచూడ్ స్పందిస్తూ..'కొన్ని వ్యక్తిగత అవసరాల కారణంగా ఆలస్యమైందన్నారు. త్వరలోనే బంగ్లాను ఖాళీ చేసి అధికారులకు అప్పగిస్తానన్నారు. కొన్ని పరిస్థితులు, తన కుమార్తెలకు ఉన్న ప్రత్యేక అవసరాల దృష్ట్యా అధికారిక బంగ్లా ఖాళీ చేయడానికి ఆలస్యమైందన్నారు. అలాగే, తుగ్లక్ రోడ్‌లోని బంగ్లా నంబర్ 14ను ప్రభుత్వం తనకు ప్రత్యామ్నాయ వసతిగా ఇప్పటికే కేటాయించినప్పటికీ.. పునరుద్ధరణ పనులు జరుగుతున్న కారణంగా అందులోకి మారలేదని వెల్లడించారు.భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ చంద్రచూడ్ రెండేళ్ల పాటు సేవలందించిన విషయం తెలిసిందే. గతేడాది నవంబర్ 10న చంద్రచూడ్ పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ చేసిన నాటి నుంచి జస్టిస్ చంద్రచూడ్ ఢిల్లీలోని ప్రధాన న్యాయమూర్తి అధికారిక భవనంలోనే నివాసం ఉంటున్నారు. దీంతో, అనంతరం సీజేఐగా విధులు నిర్వహించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ ఇద్దరూ కూడా అధికారిక నివాసంలోకి మారలేదు. ఈ కారణంగానే సుప్రీంకోర్టు లేఖ రాసినట్టు తెలుస్తోంది.

## గూండాల రాజ్యంలా బిహార్..

కాల్పులు, హత్యల నీడలో నివసిస్తోందని.. రాష్ట్రంలో నేరాలు జరగడమనేది సాధారణంగా మారిపోయిందన్నారు. వీటిని నిర్మూలించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్ర పౌరులను రక్షించలేని పార్టీకి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలెవరూ ఓటువేయొద్దని విజ్ఞప్తి చేశారు.దారుణాలు, దోపిడీలను పూర్తిగా నిర్మూలించి, పురోగతి వైపు అడుగులు వేసే సమయం బిహార్‌కు వచ్చిందని రాహుల్ పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వేసే ఓట్లు కేవలం ప్రభుత్వాన్ని మార్చడానికే కాక.. రాష్ట్రాన్ని రక్షించడానికి ఉపయోగపడతాయన్నారు. ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు.పట్నాలో గాంధీ మైదాన్ ఠాణా పరిధిలోని రాంగులాం చౌక్ పనాష్ హోటల్ సమీపంలో గోపాల్ ఖేమ్కా దారుణ హత్యకు గురయ్యారు.

## 'ఇతరుల జోక్యం లేకుండా'.. దలైలామాకు అమెరికా శుభాకాంక్షలు

వాషింగ్టన్: ఈరోజు (జూలై 6) టిబెటన్ల ఆధ్యాత్మిక గురువు దలైలామా పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు ప్రపంచం నలుమూలల నుంచి శుభాకాంక్షలు అందుతున్నాయి.అయితే అమెరికా దలైలామాకు ప్రత్యేక సందేశంతో శుభాకాంక్షలు తెలిపింది. ఒకవైపు టిబెటిన్లకు మద్దతు పలుకుతున్నట్లు, మరోవైపు చైనాను హెచ్చరిస్తున్నట్లు అమెరికా సందేశం ఉండటం విశేషం.90వ పుట్టినరోజు జరుపుకుంటున్న దలైలామాకు అమెరికా శుభాకాంక్షలు తెలియజేస్తూ.. టిబెటన్లు తమ మత పెద్దలను స్వేచ్ఛగా, 'ఇతరుల జోక్యం లేకుండా' ఎన్నుకునే సామర్థ్యాన్ని కాపాడుకునేందుకు అమెరికా మద్దతు ఇస్తుందని పేర్కొంది. ప్రపంచానికి దలైలామా ఐక్యత, శాంతి, కరుణల సందేశాన్ని అందిస్తూ, ప్రజల్లో శాంతి నెలకొల్పుతున్నారని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో పేర్కొన్నారు.చైనా పేరు ఎత్తకుండానే రూబియో.. టిబెటన్ల సాంస్కృతిక, మత స్వేచ్ఛకు అమెరికా మద్దతు ఇస్తుందనే సందేశాన్ని తెలియజేశారు. టిబెటన్ల హక్కులు, ప్రాథమిక స్వేచ్ఛల పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు



యునైటెడ్ స్టేట్స్ కట్టుబడి ఉందన్నారు. టిబెటన్ల ప్రత్యేక భాష, సాంస్కృతిక, మతపరమైన వారసత్వాన్ని కాపాడే ప్రయత్నాలకు తాము మద్దతు ఇస్తున్నామని, ఇతరుల జోక్యం లేకుండా వారు మత పెద్దలను స్వేచ్ఛగా ఎన్నుకునే సామర్థ్యాన్ని కాపాడుతామని అన్నారు. తదుపరి దలైలామాను ఎన్నుకునే హక్కు తమకే ఉందని చైనా చెబుతున్న ప్రస్తుత తరుణంలో అమెరికా వ్యాఖ్యలు కీలకంగా మారాయి. కాగా టిబెట్‌పై చైనా చారిత్రక అధికారాన్ని డిమాండ్ చేస్తోంది. సామ్రాజ్య యుగం నాటి సంప్రదాయాలను గుర్తుచేస్తూ, తదుపరి దలైలామాను ఆమోదించే హక్కు తమకే ఉందని బీజింగ్ తరచూ చెబుతోంది. టిబెట్‌లో అనుసరించే మతపరమైన ఆచారాలపై కఠినమైన నియంత్రణను కొనసాగిస్తోంది.

## కేరళలో బ్రిటిష్ ఎఫ్ 35 జెట్ ఎపిసోడ్.. మరో కీలక మలుపు

**తిరువనంతపురం:** అత్యవసర పరిస్థితులతో కేరళలో దిగిన యూకే యుద్ధ విమానం ఎఫ్ 35 ఎపిసోడ్ ఇంకా కొనసాగుతోంది. మరమ్మత్తుల విషయంలో యూకే నిపుణులు నానా తంటాలు పడుతున్నారు.ఈ క్రమంలో మరో కీలక మలుపు తిరిగింది. బ్రిటన్‌కు చెందిన ఆధునాతన స్టెల్త్ యుద్ధ విమానం %ఖీ-35దీ%ను రిపేర్ చేసేందుకు 21 మంది ఏవియేషన్ ఇంజనీర్ల బృందం ఆదివారం మధ్యాహ్నం తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది.నిపుణుల బృందం.. ఆర్ఏఎఫ్ జెడ్ఎం 417 , ఏయిర్‌బస్ %ూ400వీ% అట్లాస్ విమానంలో దిగారు. ఇంజనీర్లు విమానాన్ని తనిఖీ చేసి, అవసరమైన మరమ్మతులు చేసి మళ్లీ గాలిలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సాధ్యం కాకపోతే, దానిని విడిభాగాలుగా విడదీసి, %జ%-17 గ్లోబ్‌మాస్టర్ విమానంలో యూకేకి ఎయిర్ లిఫ్ట్ చేయనున్నారు. ప్రస్తుతం ఈ జెట్‌ను ఎయిర్‌పోర్ట్‌లోని ఒక ప్రత్యేక హ్యాంగర్‌కు తరలించినట్లు అధికారులు వెల్లడించారు.బ్రిటన్‌కు చెందిన %ఎమీ ూబవవఅ జుశ్రీఱఓaబెవ్త్ర% నౌకాదళ విమాన వాహక నౌక ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో మిషన్‌లో పాల్గొంది. జూన్ 14వ తేదీన ఈ నౌక నుంచి ఎగిరిన ఎఫ్ 35 ఫైటర్ జెట్ మిలిటరీ కార్గో ఎయిర్‌క్రాఫ్ట్.. ? తిరువంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది.

# శ్యామాప్రసాద్ ఆశయాలను అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం

- 370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ముఖర్జీ ఆకాంక్షలే
- శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 06 (జనంసాక్షి) :

శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆలోచనలను, ఆశయాలను, ఆకాంక్షలను బీజేపీ తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ముఖర్జీ ఆకాంక్షలకు అనుగుణంగా వాజ్ పేయి ప్రభుత్వం అణ్వాయుధాలను సమకూరిస్తే 370 ఆర్టికల్ ను రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలను నరేంద్రమోదీ నెరవేర్చారని పేర్కొన్నారు. దేశ స్వావలంబన కోసం శ్యామా ప్రసాద్ ముఖర్జీ పరితపిస్తే మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా పేరుతో దేశం స్వయం సమృద్ధి సాధించేలా ఆచరణలోకి తీసుకొచ్చిన మహనీయుడు నరేంద్రమోదీ అని తెలిపారు. దేశ విభజన సమయంలో అనుకోని పరిస్థితుల్లో మాతృభూమికి తిరిగి వస్తే పౌరసత్వ సవరణ బిల్లును తీసుకొచ్చిన ప్రభుత్వం నరేంద్రమోదీదే శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాల మేరకు మధ్య దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వ ఫలాలను నేరుగా లబ్దిదారులకు అందిస్తున్న ప్రభుత్వం నరేంద్రమోదీదే అని కొనియాడారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం రోజు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు సహా స్థానిక నేతలతో కలిసి ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దేశం కోసం, పార్టీ కోసం ముఖర్జీ చేసిన త్యాగాలను కొనియాడుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ దేశం కోసం యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని జన సంఘ్ కార్యకర్తలను పిలుపునివ్వడమే కాకుండా కార్యకర్తలకు తుపాకీలిచ్చి పాకిస్తాన్ పై యుద్ధం చేయడానికి పంపిన వీరుడు, పార్టీ, రాజకీయాల కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత శ్యామాప్రసాద్ ముఖర్జీ, దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత ఆయనే అన్నారు.

కాశ్మీర్ వెళ్లడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పర్మిట్ కార్డు తప్పనిసరి చేస్తే నా దేశం వెళ్లడానికి పర్మిట్ కార్డు ఎందుకని ప్రశ్నిస్తూ 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ నహీ ఛలేగా...నహీ ఛలేగా' అంటూ 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ, ఆనాడు పర్మిట్ అవసరం లేదని పేర్కొంటూ కశ్మీర్ బయలుదేరిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి కనీస సౌకర్యాలు లేని జైల్లో నిర్బంధానికి గురి చేసింది. ఆ నిర్బంధంలోనే అనుమానాస్పద స్థితిలో ముఖర్జీ మరణిస్తే కనీసం విచారణ జరపని అమానవీయ ప్రభుత్వం కాంగ్రెస్ ది. ఆయన చనిపోయాక కాశ్మీర్ కు వెళ్లడానికి వీసా తప్పనిసరి అనే విధానాన్ని నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసింది. ఇది బీజేపీ సాధించిన తొలి విజయం అని భారతదేశ రక్షణ కోసం అణ్వస్త్రాలు ఉండాలని ఆకాంక్షించిన దూరదృష్టి కలిగిన నాయకుడు ఆ మహనీయుడి ఆశయాలు, ఆకాంక్షలను అమలు చేయడమే ఆయనకు అందిస్తున్న ఘనమైన నివాళి అని కేంద్ర మంత్రి బండి సంజాయ్ కుమార్ తెలిపారు.





# రైతు పంటలకు నీళ్లు ఇవ్వకుండా బోటింగ్ చేస్తారా!

- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు
- చనిపోయిన వారికి కోటి రూపాయల పరిహారం ఇవ్వండి
- బాధ్యులైన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోండి
- ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి గీత

వికారాబాద్, జూలై 6, (జనం సాక్షి):

వికారాబాద్ జిల్లాలోని సర్పన్‌పల్లి ప్రాజెక్టులో అక్రమ బోటింగ్ కారణంగా పడవ బోల్తా పడి మృతిచెందిన ఘటన స్థలాన్ని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ రెడ్డి మాట్లాడుతూ, సర్పన్‌పల్లి ప్రాజెక్టులో అక్రమ బోటింగ్ మరియు ప్రభుత్వ భూముల ఆక్రమణపై వికారాబాద్ జిల్లా కలెక్టర్ దృష్టికి గతంలో తీసుకెళ్లినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.

రైతుల పంటలకు నీటి సరఫరా కోసం నిర్మించిన ఈ ప్రాజెక్టును వ్యాపార కేంద్రంగా మార్చి, రైతులకు నీళ్లు విడుదల చేయకుండా నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించిన ఎంపీ, పడవల నాణ్యత, వాటి నిర్వహణ విధానం, మరియు శిక్షణ లేని సిబ్బందిని ప్రశ్నించి వివరాలు సేకరించారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి గీత, అక్రమ బోటింగ్ కార్యకలాపాలను తక్షణం నిలిపివేయాలని, సంబంధిత రిసార్ట్‌లను సీజ్ చేయాలని, మరియు పడవ బోల్తాకు కారణమైన వెల్‌నెస్ రిసార్ట్స్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ రిసార్ట్‌లను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్, ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల కుటుంబాలకు 1 కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల పంట పొలాలకు నీరు సరఫరా చేయకుండా, రిసార్ట్ యాజమాన్యం బెదిరింపులకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఈ ప్రాజెక్టు ఆయకట్టు కింద 4,000 ఎకరాల భూమి సాగులో ఉందని, అయినప్పటికీ రైతులకు నీళ్లు విడుదల చేయకుండా జలదోపిడీ జరుగుతోందని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆనంద్, అక్రమ బోటింగ్ మరియు రిసార్ట్‌లపై ఫిర్యాదు చేసిన తహసీల్దార్‌ను బదిలీ చేశారని ఆరోపించారు. ఇరిగేషన్, రెవెన్యూ, మరియు పోలీసు అధికారులు అక్రమ దందాలు నిర్వహిస్తున్న రిసార్ట్‌ల వైపు కన్నెత్తి చూడటం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా బాధ్యులైన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# మత్స్యకారుల జీవనంపై బమ్మెరవాసి వ్యాస సంపుటి ప్రచురణ

## రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరికి అందచేత



**పాలకుర్తి, జూలై 06(జనంసాక్షి) :** మత్స్యకారుల జీవన విధానంపై మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన వైద్యురాలు డాక్టర్ మాచెర్ల రక్షిత వ్యాస సంపుటిని తీసుకువచ్చారు. చెరువులు, జలాశయాల్లో చేపల పెంపకం ద్వారా ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల జీవితంపై క్షుణంగా అధ్యయనం చేసిన డాక్టర్ రక్షిత 11 పేజీల వ్యాస సంపుటిని ప్రచురించారు. ముదిరాజులు, మత్స్యకారులు దేశ తలసరి ఆదాయం పెంపులో ఏ విధంగా తోడ్పాడ్డారో గణాంకాలతో సహా వివరించారు. సదరు వ్యాస సంపుటిని తాజాగా ఆదివారం హైదరాబాద్ లోని టూరిజం ప్లాజాలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి వాకిటి శ్రీహరికి అందచేశారు, మత్స్యకారుల జీవితాలను అధ్యయనం చేసి అక్షరబద్ధం చేయడం అభినందనీయమని, అట్టడుగు వర్గాల జీవన రీతులను అక్షర రూపం ఇవ్వడం ప్రశంసనీయమని మంత్రి అన్నారు. డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి ఉన్నారు.

## ఏ.ఎస్.రావు నగర్ డివిజన్‌లో

# సీనియర్ సిటిజన్ ఆఫీస్ ప్రారంభోత్సవం



**కాప్రా - జనంసాక్షి :** ఏ.ఎస్.రావు నగర్ డివిజన్‌లోని భవాని నగర్‌లో సీనియర్ సిటిజన్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి హాజరై ఆఫీసును ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తన దృష్టికి వచ్చిన భవాని నగర్‌లోని సమస్యలను పరిష్కరించేందుకు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా, డ్రైనేజీ సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీ రాములు, కాలనీ వాసులు సదాలక్ష్మి, పెద్ది శ్రీనివాస్, రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# మహిళా కార్మికులపై వేధింపులను మానుకోవాలి

- మహిళా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు
- 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెకు మద్దతు
- ఎఫ్‌బిఎస్ అధ్యక్షులు మద్దెల దినేష్ హెచ్చరిక



**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లలో చెత్త బండ్ల పై పని చేస్తున్న మహిళా కార్మికులను కొంత మంది డ్రైవర్ లు మరియు ఒకరిద్దరు సూపర్ వైజర్ లు అగౌరవ పరిచే విధంగా వేదింపులకు గురిచేస్తూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని, వారు తమ విధానాలను మానుకోవాలని లేకుంటే చట్ట పరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ హెచ్చరించారు. ఆదివారం గోదావరిఖని గాంధీనగర్ లో జరిగిన చెత్త బండ్ల పై పని చేస్తున్న మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకుని అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబ జీవన భృతి కోసం ఏండ్ల నుండి చాలిచాలని జీతాలతో పని చేస్తున్న నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళా కార్మికులను వారి పైన పని చేస్తున్న కొంత మంది సిబ్బంది అగౌరవ పరిచే విధంగా సూటిపోటి మాటలు అంటూ వారిని మానసికంగా వేదింపులకు గురిచేస్తుంటె కొంత మంది అధికారులు తెలిసి కూడా వారిని మందలించల్సింది పై రాక్షసానందం పొందుతున్నారని ఆయన ఆరోపించారు. విధుల్లో ఉన్న మహిళా కార్మికులను ఎవరైనా వేదింపులకు గురి చేస్తే చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నగర పాలక సంస్థ లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను గాని, కార్మికుల ను గాని అగౌరవ పరిచే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో వారికి అండగా ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇట్టి విషయం లో నగర పాలక సంస్థ అధికారులు మహిళా ఉద్యోగులను గాని, కార్మికుల ను గాని ఎవరైనా వేదింపులకు గురి చేస్తే వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా జులై 9న జరిగె దేశ వ్యప్త సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించడం జరిగిందన్నారు.

# వికారాబాద్ జడ్పీ స్థానాన్ని కైవసం చేసుకునేలా బిజెపి కార్యాచరణ

## జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**వికారాబాద్ జులై 6 (జనంసాక్షి):** త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ వార్డు నుండి జడ్పీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు, ఆదివారం నాడు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లిలో వికారాబాద్ జిల్లా బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని పేర్కొన్నారు. దేశభక్తి దైవభక్తి ఉంటే ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్ లోను చేరాలని రాజకీయ పార్టీగా ఉనికి చాటుకోవాలంటే బిజెపిలో కొనసాగాలని ఆయన కొందరు నాయకులను ఉద్దేశించి హెచ్చరించారు, వికారాబాద్ నియోజకవర్గంలో ప్రతి వార్డులో పోటీ చేయాల్సిన అవసరం ఉందని జిల్లాలో కూడా 594 సర్పంచ్ ల అభ్యర్థుల జాబితా రూపొందించి తనకు పంపాలని ఆయన ఆదేశించారు. ప్రజల్లో పార్టీ రాజకీయ పార్టీగా రూపొందించడం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు గ్రూపులు విభేదాలు పక్కన పెట్టి పార్టీ పటిష్టత కోసం ముందుకు సాగాలని ఆయన సూచించారు. గ్రామస్థాయిలో పార్టీ బాగున్నప్పుడే రాష్ట్ర జాతీయ స్థాయిలో పార్టీ బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు గ్రూపులు విభేదాలు పక్కన పెట్టి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన హితవుపలికారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ కుమార్, రాష్ట్ర నాయకులు వెన్న ఈశ్వరప్ప, పెద్దింటి నవీన్ కుమార్, దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు, శంకర స్వామి, యాదగిరి పేట శంకర్, కార్తీ, తడకల మోహన్ రెడ్డి వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీరన్న బోనమెత్తిన ఎమ్మెల్యే దొంతి

## గిర్నిబావిలో ఘనంగా వేడుకలు

**వరంగల్ ప్రతినిధి, జులై 6 (జనం సాక్షి) :** గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన వీరన్న వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని బోనం ఎత్తుకొని గొల్ల కురుమల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని గిర్ని బావిలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి యేడు నిర్వహించే బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని చెరువులన్నీ సమృద్ధిగా నీటి వనులతో జలకలతో కలకలలాడాలని పాడిపంటలు పశుసంపద పెరగాలని నిర్వహించే గొల్ల కురుమల ఆరాధ్య దైవం వీరన్నకు వేడుకలు చేయడం ఈ ప్రాంత ప్రజల కోరికలు నెరవేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, పెండ్లి కుమారస్వామి, భరత్, కురుమ సంఘం అధ్యక్షులు బండారి రాజ్ కుమార్, ఉపాధ్యాయులు అమ్మ కుమారస్వామి, గుడిగొండ చంద్రయ్య, కోరే రాజేష్, నరికే ఐలయ్య పాల్గొన్నారు.

## శాంతాబాయి కుటుంబానికి

# తోడ్పాటు అందిస్తాం

- సీఎం ఆదేశాల మేరకు సహాయ ఏర్పాట్లు
- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 06 (జనం సాక్షి) :** నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన 81 సంవత్సరాల వృద్ధురాలు సబ్బని శాంతాబాయి, ఆమె ముగ్గురు కుమారులు చంద్రమోహన్, హరిచరణ్, సాయిరాంలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ పరంగా అవసరమైన తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. బాధిత కుటుంబానికి వారు కోరిన రీతిలో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పుట్టుకతోనే అంధులుగా జన్మించిన ముగ్గురు కుమారులకు సపర్యలు చేయడానికి వృద్ధురాలు శాంతాబాయి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవీయ కోణంలో స్పందిస్తూ, శాంతాబాయి కుటుంబానికి అవసరమైన తోడ్పాటును అందించాల్సిందిగా ఆదేశించారని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని జిల్లా అధికారులతో కూడిన బృందం ఆదివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారని అన్నారు. ప్రభుత్వం తరపున శాంతాబాయికి వృద్ధాప్య పెన్షన్, ఆమె ముగ్గురు కుమారులకు దివ్యాంగుల పెన్షన్ వస్తోందని వెల్లడించారు. శాంతాబాయి కుటుంబం ముందుకు వస్తే, ప్రభుత్వ భాగస్వామ్యంతో డిచ్ పల్లి మండలం రాంపూర్ లో అన్ని వసతులతో కొనసాగుతున్న వృద్ధాశ్రమంలో చేర్పించి, తగిన సదుపాయాలు కల్పించేలా ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. స్వగ్రామంలోనే ఉండాలని వారు కోరుకుంటే, స్థానికంగానే వారికి అవసరమైన సదుపాయాలు, సహకారం అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ విషయమై ఇప్పటికే అధికారులతో చర్చించామని, బాధిత కుటుంబానికి ఆసరాగా నిలిచేలా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా పూర్తి స్థాయిలో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు.

# ఐదేళ్ల చిన్నారి గొంతు కోసి హత్య

- చిన్నారిని చంపిన చిన్నమ్మ
- ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పీ రాములు విచారణ



**కోరుట్ల, జులై 5 (జనం సాక్షి):**

జగిత్యాల జిల్లా కోరుట్లలో ఐదేళ్ల బాలిక హితీక్ష హత్య కేసులో పోలీసుల విచారణలో ఆమె చిన్నమ్మ మమతే ప్రధాన నిందితురాలిగా గుర్తించబడింది. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా మమత ఒక కవర్ పట్టుకుని హత్య సమయంలో బయటకు వస్తున్నట్లు పోలీసులు గమనించారు. విచారణలో, మమత తన తోడికోడలు (హితీక్ష తల్లి)పై కోపంతో కుట్ర పన్ని ఈ హత్యకు పాల్పడినట్లు తేలింది. ఆమె ఫోన్‌లో యూట్యూబ్‌లో "మర్డర్ ఎలా చేయాలి" అనే వీడియోలను బహుళసార్లు చూసినట్లు కూడా పోలీసులు గుర్తించారు.

మమత మొదట పొంతన లేని సమాధానాలతో తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ, పోలీసుల క్షుణ్ణమైన విచారణలో నిజం బయటపడింది. ఆమె హితీక్షను గొంతు కోసి హత్య చేసినట్లు అంగీకరించింది. ఈ ఘటనలో ఇతర వ్యక్తుల సంబంధం ఉందా అనే కోణంలో డిఎస్పి, సీఐ, ఎస్ఐల పర్యవేక్షణలో పోలీసులు 40 మందికి పైగా వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.

ఈ దారుణ హత్య జరిగిన తర్వాత, మమత కుటుంబ సభ్యులతో కలిసి బోరున విలపించి, తన నేరాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. పోస్ట్‌మార్టం పూర్తయిన హితీక్ష మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు, ఈ ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

పీర్ల పండుగ సందర్భంగా సందడిగా ఉన్న వాతావరణంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. హితిక్ష, రాము మరియు నవీన దంపతుల రెండవ సంతానం. తండ్రి రాము విదేశా ల్లో ఉంటూ కుటుంబాన్ని పోషిస్తుండగా, తల్లి నవీన గృహిణి. సాయంత్రం సమయంలో హితిక్ష కనిపించ కుండా పోయిందని సోషల్ మీడియాలో సమాచారం వ్యాపించింది. కొంత సమయం తర్వాత, ఆమె ఇంటి సమీపంలోని మరో ఇంటి బాత్రూంలో గొంతు కోసిన స్థితిలో రక్త పు మడుగులో మృతదేహం కనిపించడం పట్టణంలో సంచలనం రేకెత్తించింది. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్‌పల్లి డిఎస్పీ అడ్లూరి రాములు, కోరుట్ల మరియు మెట్‌పల్లి సీఐలు సురేష్ బాబు, అనిల్ కుమార్, ఎస్‌ఐలు చిరంజీవి, నవీన్, శ్యామ్ రాజ్, కిరణ్ కుమార్‌లు ఘటనా స్థలానికి చేరుకుని తెల్లవారుజాము వరకు విచారణ చేపట్టారు. డాగ్ స్క్వాడ్ మరియు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతు న్నాయి. ఈ హత్యకు కారణాలు ఇంకా స్పష్టం కాకపోగా, చిన్నారి పిన్ని మమతను పోలీసులు అదుపులోకి తీసుకుని ఆమె ఒంటరిగా హత్య చేసిందా లేక ఇతరుల సహకారం ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

ప్రస్తుతం హత్యకు ఖచ్చితమైన కారణాలు తెలియరాలేదు. అయితే, కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందనే అనుమానంతో పోలీసులు మమతను విచారిస్తున్నా రు. స్థానికులు ఈ ఘటనను పాశవికంగా అభివర్ణిస్తున్నారు. ఇలాంటి అమానవీయ ఘటనలు పట్టణంలో తరచూ జరగడం ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. ఈ దారుణ ఘటన కుటుంబ సభ్యులు, బంధువుల రోదనల మధ్య పోలీసులు తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు ఛాలెంజింగ్‌గా ఉందని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.

## పేలుడు పదార్థాల నిల్వ కేసులో

# నా భర్త చంద్రశేఖర్‌కు ఎలాంటి సంబంధం లేదు

- రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అక్రమ కేసులు : గడ్డం ఇందుప్రియ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 6 (జనం సాక్షి) :**

మా కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అండగా ఉన్నారని, శ్రీవారి వెంచర్ ను విబుస్ వెంచర్స్ వారికి అప్పజెప్పామని, నా భర్త పేరిట ఒక్క గుంట భూమి లేదని, రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అక్రమ కేసులు బనాయిస్తున్నారని, మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. తన భర్త టీ.పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్ట్ చేశారని, కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. రాజకీయ కక్ష కారణంగా తమపై ఆరోపణలు చేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారన్నారని. తన భర్త ఎలాంటి తప్పు చేయలేదని, కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తామన్నారని. పేలుడు పదార్థాల నిల్వ కేసులో తన భర్త చంద్రశేఖర్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు. శనివారం అర్ధరాత్రి 12 గంటలకు పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారన్నారు. మా కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అండగా ఉన్నారని పేర్కొన్నారు. శ్రీవారి వెంచర్ ను విబుస్ వెంచర్స్ వారికి అప్పజెప్పామన్నారు. మా భర్త కు ఆ వెంచర్ తో ప్రస్తుతం ఎలాంటి సంబంధం లేదని, ఒక్క గుంట భూమి తన భర్త పేరు మీద లేదన్నారు. మా రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అక్రమ కేసులు పెట్టారని, ప్రజలే త్వరలో నిర్ణయిస్తారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నుంచి పోటీ చేసిన రేవంత్ రెడ్డి గారి కోసం తీవ్రంగా కృషి చేశామని తెలిపారు. తమ కృషిని గుర్తించి చంద్రశేఖర్ రెడ్డికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పదవిని కట్ట బెట్టరన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం లక్ష్యంగా పనీ చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కు కృషి చేస్తామన్నారు. సోషల్ మీడియాలో తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి అన్న, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ వైస్ చైర్మన్ ఊరుదొండ వనిత రవి పాత, కౌన్సిలర్లు శివకృష్ణ మూర్తి, పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్, వంశీ, పిడుగు మమత సాయిబాబా, సుగుణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# వనిందు హసరంగా

- వన్డేల్లో అత్యంత వేగంగా 1000 పరుగులు, 100 వికెట్లతో ప్రపంచ రికార్డు



కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో వన్డేలో శ్రీలంక ఓటమిపాలైనప్పటికీ, ఆల్‌రౌండర్ వనిందు హసరంగా తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. 9.5 ఓవర్లలో 60 పరుగులిచ్చి 3 వికెట్లు తీసి, బంగ్లాదేశ్‌ను 45.5 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్‌లో మాత్రం 16 బంతుల్లో 13 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఒక పరుగు సాధించగానే, వన్డేల్లో 1000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఈ ఘనతతో, వనిందు హసరంగా వన్డేల్లో అత్యంత వేగంగా 1000 పరుగులు, 100 వికెట్లు సాధించిన తొలి ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. కేవలం 65 వన్డేల్లో ఈ ఫీట్ సాధించి, దక్షిణాఫ్రికా లెజెండ్ షాన్ పొలాక్ (68 వన్డేలు) రికార్డును అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఓపెనర్ పర్వేజ్ హుసేన్ ఇమోన్ (69 బంతుల్లో 67, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. శ్రీలంక బౌలర్లలో అసిత ఫెర్నాండో 4 వికెట్లు (9 ఓవర్లలో 35 పరుగులు) తీసి మెరిశాడు.

లక్ష్య ఛేదనలో శ్రీలంక 48.5 ఓవర్లలో 232 పరుగులకు ఆలౌటై, 16 పరుగుల తేడాతో ఓడిపోయింది. బంగ్లాదేశ్ స్పిన్నర్ తన్వీర్ ఇస్లాం 5 వికెట్లు (5/39) తీసి శ్రీలంక బ్యాటింగ్‌ను కుప్పకూల్చాడు. జనిత్ లియనాగే (85 బంతుల్లో 78, 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) శ్రీలంక తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ ఓటమితో మూడు వన్డేల సిరీస్ 1-1తో సమమైంది. సిరీస్ విజేతను నిర్ణయించే చివరి వన్డే మంగళవారం పల్లెకెలెలో జరగనుంది. హసరంగా 2017లో జింబాబ్వేపై వన్డే అరంగేట్రంలో హ్యాట్రిక్ సాధించి, అత్యంత పిన్న వయస్కుడిగా, మొదటి లెగ్-స్పిన్నర్‌గా ఈ ఘనత అందుకున్నాడు. 65 వన్డేల్లో 1012 పరుగులు, 106 వికెట్లతో అతడు శ్రీలంకకు కీలక ఆటగాడిగా నిలిచాడు.

# ఆకాశ్ అదరహో..

## ఇంగ్లాండ్ 271 ఆలౌట్..



**ఎడ్జ్‌బాస్టన్‌లో టీమ్ ఇండియా చారిత్రక విజయం సాధించిన వార్త భారత క్రికెట్ అభిమానుల హృదయాలను ఉప్పొంగించింది! ఇంగ్లండ్‌ను 336 పరుగుల తేడాతో చిత్తు చేసిన ఈ గెలుపు భావోద్వేగాల సునామీని సృష్టించింది. ఆకాశ్ దీప్ (6/99) ఆరు వికెట్లతో ఇంగ్లండ్ బ్యాటింగ్‌ను నడ్డివిరిచి, అభిమానుల్లో గర్వం, ఉత్సాహం నింపాడు. శుభ్‌మన్ గిల్ (269, 161) ద్విశతకం, సెంచరీలతో అభిమానులను ఆనందంలో ముంచెత్తాడు. రవీంద్ర జడేజా వంద సెకన్లలో ఓవర్ పూర్తి చేసి స్టోక్స్ వికెట్‌ను సాధించడం టీమ్ ఇండియా స్ఫూర్తిని ఆకాశానికి తాకేలా చేసింది. లీడ్స్‌లో ఓటమి నీడ నుంచి బయటపడి, ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి టెస్ట్ విజయం సాధించిన ఈ క్షణం భారత అభిమానులకు గూస్‌బంప్స్‌ను, ఆనంద బాష్పాలను తెప్పించింది. సిరీస్ 1-1తో సమం కావడంతో, లార్డ్స్‌లో జరిగే మూడో టెస్ట్‌పై ఉత్కంఠ, ఆశలు రెట్టింపయ్యాయి!**

- రెండో టెస్టులో భారత్ ఘన విజయం
- ఆరు వికెట్లతో ఇంగ్లండ్ నడ్డివిరిచిన ఆకాశ్..
- ఎడ్జ్‌బాస్టన్‌లో టీమ్ ఇండియా చారిత్రక విజయం
- ఐదు మ్యాచ్‌ల సిరీస్ 1-1తో సమం.

**బర్మింగ్‌హామ్, జూలై 6 (జనం సాక్షి):** ఇంగ్లండ్ గడ్డపై భారత క్రికెట్ జట్టు అద్భుత విజయం సాధించింది. అండర్సన్-తెందూల్కర్ ట్రోఫీలో భాగంగా ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ 336 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో ఐదు టెస్టుల సిరీస్ 1-1తో సమం అయింది. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్‌కు ఇదే తొలి టెస్ట్ విజయం కావడం విశేషం. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (269) భారీ డబుల్ సెంచరీతో చెలరేగగా, యశస్వి జైస్వాల్ (87), రవీంద్ర జడేజా (89) సెంచరీలకు దగ్గరగా ఆగారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగులకు ఆలౌటైంది. హ్యారీ బ్రూక్ (158), జేమీ స్మిత్ (184 నాటౌట్) శతకాలతో రాణించారు. భారత బౌలర్లలో సిరాజ్ 6, ఆకాశ్ దీప్ 4 వికెట్లు పడగొట్టారు. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 427/6 వద్ద డిక్లేర్ చేసి, ఇంగ్లండ్‌కు 608 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. గిల్ (161), జడేజా (69 నాటౌట్), రిషభ్ పంత్ (65), కేఎల్ రాహుల్ (55) రాణించారు. లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ 271 పరుగులకు ఆలౌటైంది. జేమీ స్మిత్ (88) ఒక్కడే పోరాడాడు. ఆకాశ్ దీప్ (6/99) ఆరు వికెట్లతో ఇంగ్లండ్ బ్యాటింగ్‌ను కుప్పకూల్చాడు. సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, జడేజా, వాషింగ్టన్ సుందర్ తలో వికెట్ తీశారు.

**జస్ప్రీత్ బుమ్రా స్థానంలో జట్టులోకి వచ్చిన ఆకాశ్ దీప్, మ్యాచ్‌లో మొత్తం 10 వికెట్లు (తొలి ఇన్నింగ్స్‌లో 4, రెండో ఇన్నింగ్స్‌లో 6) తీసి సంచలనం సృష్టించాడు. రెండో ఇన్నింగ్స్‌లో అతని 6/99 గణాంకాలు ఇంగ్లండ్ పతనానికి కీలకం అయ్యాయి. రవీంద్ర జడేజా బ్యాట్‌తో (69 నాటౌట్) రాణించడమే కాక, బౌలింగ్‌లో కూడా కీలక పాత్ర పోషించాడు. లంచ్‌కు ముందు 100 సెకన్లలో ఓవర్ పూర్తి చేసి, బెన్ స్టోక్స్ (35) వికెట్‌కు దారితీసేలా చేశాడు. స్టోక్స్ ఎల్బీగా ఔట్ కావడం ఇంగ్లండ్‌కు పెద్ద దెబ్బ. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్‌కు ఇదే తొలి టెస్ట్ విజయం. ఈ వేదికపై గతంలో ఆడిన 8 మ్యాచ్‌లలో 7 ఓటములు, ఒక డ్రాతో ఉన్న భారత్, ఈ విజయంతో చరిత్ర సృష్టించింది. గిల్ కెప్టెన్సీలో భారత్‌కు ఇది తొలి గెలుపు కావడం గమనార్హం. తొలి టెస్ట్‌లో ఇంగ్లండ్ విజయం సాధించగా, ఈ రెండో టెస్ట్‌లో భారత్ గెలిచి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. మూడో టెస్ట్ జులై 10 నుంచి లార్డ్స్ మైదానంలో జరగనుంది.**

ఎడ్జ్‌బస్టన్లో చరిత్ర సృష్టించేందుకు టీమిండియా సిద్ధమవుతోంది. ఈ వేదికగా ఇంగ్లండ్తో జరుగుతున్న రెండో టెస్టో చారిత్రక గెలుపుకు 4 వికెట్ల దూరంలో ఉంది. ఎడ్జ్ బాస్టన్ లో భారత్ ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. ఇక్కడ ఆడిన 8 మ్యాచ్లో ఏడింట ఓడి, ఓ మ్యాచ్ డ్రా చేసుకుంది. ఈ మ్యాచ్లో గెలిచి చరిత్ర సృష్టించాలని టీమిండియా ఆటగాళ్లు ఆరాటపడుతున్నారు. వారి ఆరాటం మరికొద్ది గంటల్లో తీరే అవకాశం ఉంది. 608 పరుగల భారీ లక్ష్య ఛేదనలో 72/3 వద్ద చివరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్.. లంచ్ విరామం సమయానికి 6 వికెట్లు కోల్పోయి 153 పరుగులు చేసింది. ఈ మ్యాచ్లో ఇంగ్లండ్ గెలవాలంటే మరో 455 పరుగులు కావాలి.

అది అసాధ్యం. భారత్ గెలవాలంటే మాత్రం కేవలం 4 వికెట్లు తీస్తే చాలు.వర్షం కారణంగా ఇవాళ్టి ఆట గంట 40 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైంది. వర్షం కారణంగా 10 ఓవర్లు కోతకు గురైంది. ఈ రోజు కేవలం 80 ఓవర్ల ఆట మాత్రమే జరుగుతుంది. ఆట ప్రారంభం కాగానే టీమిండియా పేసర్ ఆకాశ్ దీప్ ఇంగ్లండ్ను భారీ దెబ్బేశాడు. అతని బౌలింగ్లో ఓలీ పోప్ (24) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆతర్వాత కొద్ది సేపటికే ఆకాశ్ దీప్ మరోసారి రెచ్చిపోయాడు. ఈ సారి ఇన్ ఫామ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (23) ఎల్బీడబ్ల్యూ చేసి ఇంగ్లండ్ డ్రా ఆశలపై నీళ్లు చల్లాడు. అనంతరం స్టోక్స్, జేమీ స్మిత్ ఆరో వికెట్కు 70 పరుగులు జోడించి టీమిండియా బౌలర్ల సహనాన్ని పరీక్షించారు.

# శుభ్మన్ గిల్ నాకు స్ఫూర్తి

## డబుల్ సెంచరీ లక్ష్యంగా వైభవ్ సూర్యవంశీ



14 ఏళ్ల వయసులోనే ఐపీఎల్‌లో అడుగుపెట్టి అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ, ఇప్పుడు అండర్-19 జట్టు తరఫున ఇంగ్లాండ్‌లో తన ప్రతిభను చాటుతున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 78 బంతుల్లో 143 పరుగులు చేసి రికార్డు సెంచరీ సాధించాడు. ఈ ఘనత సాధించినప్పటికీ, తన లక్ష్యం డబుల్ సెంచరీ అని, త్వరలో దాన్ని సాధిస్తానని వైభవ్ నమ్మకంగా చెప్పాడు. ఈ లక్ష్యంలో భారత కెప్టెన్ శుభ్మన్ గిల్ తనకు స్ఫూర్తిగా నిలిచాడని తెలిపాడు.

"నేను రికార్డు సెంచరీ సాధించానని మొదట్లో తెలియలేదు. మా టీమ్ మేనేజర్ అంకిత్ సర్ వచ్చి, 'నీవు యూత్ వన్డేల్లో రికార్డు సృష్టించావు, అభినందనలు' అని చెప్పినప్పుడే తెలిసింది. అయినప్పటికీ, నా లక్ష్యం డబుల్ సెంచరీ. ఈ విషయంలో శుభ్మన్ గిల్ నాకు ప్రేరణ. అతడి ఆటతీరును గమనించానుసెంచరీ, డబుల్ సెంచరీ సాధించిన తర్వాత కూడా ఇన్నింగ్స్ ను కొనసాగిస్తూ జట్టును ముందుకు తీసుకెళతాడు. నా మదిలో కూడా డబుల్ సెంచరీ ఆలోచనలు నిరంతరం తిరుగుతున్నాయి," అని వైభవ్ పేర్కొన్నాడు. సెంచరీ సాధించిన తర్వాత కూడా 20 ఓవర్లు మిగిలి ఉండగా, ఒక అసమర్థ షాట్‌తో ఔటైనందుకు వైభవ్ విచారం వ్యక్తం చేశాడు. "నేను పూర్తి నమ్మకంతో ఆ షాట్ ఆడలేదు. అందుకే ఔటయ్యాను. లేక పోతే, గిల్ లాగే డబుల్ సెంచరీ పూర్తి చేసేవాడిని," అని దిగులు చెందాడు. ఈ రికార్డు తర్వాత అందరూ అభినందించినప్పటికీ, వైభవ్ ఎలాంటి సంబరాలు చేసుకోలేదు. "జట్టు విజయం కోసం ఆడటమే నాకు ఆనందం. నా కుటుంబ సభ్యులతో మాట్లాడాను. వచ్చే మ్యాచ్‌లలో తప్పకుండా 200 పరుగులు సాధించేందుకు, చివరి ఓవర్ వరకు క్రీజులో ఉండి జట్టుకు ఎక్కువ పరుగులు అందించేందుకు కృషి చేస్తా ను," అని వైభవ్ నిశ్చయంగా చెప్పాడు. తన ఆటతీరుతో యూత్ క్రికెట్‌లో సంచలనంగా మారిన వైభవ్, గిల్ లాంటి ఆటగాళ్లను అనుసరిస్తూ, జట్టు విజయానికి తోడ్పడాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు. అతడి ఈ నమ్మకం, పట్టుదల భవిష్యత్తులో మరిన్ని రికార్డులను బద్దలు కొట్టే అవకాశం ఉందని సూచిస్తున్నాయి.

# సాక్షి 'పసిడి' పంచ్..

## రజతంతో మెరిసిన మీనాక్షి, పూజ



యూత్ వరల్డ్ ఛాంపియన్ సాక్షి విశ్వ వేదికపై మరోసారి తన పంచ్ పవర్ చూపించింది. అస్తానా వేదికగా జరుగుతున్న వరల్డ్ బాక్సింగ్ కప్‌లో స్వర్ణం కొల్లగొట్టింది. ఆదివారం ఏకపక్షంగా సాగిన ఫైనల్లో యొస్లినే పెరెజ్(అమెరికా) మట్టికరిపించిన 24 ఏళ్ల సాక్షి దేశానికి తొలి పసిడి అందించింది. అయితే.. మరో ముగ్గురు బాక్సర్లు మాత్రం నిరాశపరిచారు. మీనాక్షి(48 కిలోలు), పూజా రాణి(80 కిలోలు), జుగ్నూ(85 కిలోలు)లు రజతంతో సరిపెట్టుకున్నారు. బ్రెజిల్ వేదికగా జరిగిన మొదటి వరల్డ్ బాక్సింగ్ కప్ ఎడిషన్‌లో ఒకే ఒక పసిడి, రజతంతో తిరిగొచ్చింది భారత బృందం. కానీ, ఈసారి మాత్రం మన బాక్సర్లు అమితంగా రాణించి 11 పతకాలు ఖాయం చేశారు. 54 కిలోల విభాగంలో వరుసగా ప్రత్యర్థులను చిత్తు చేసిన సాక్షి పసిడి పోరులో యొస్లినే పెరెజ్‌పై అటాకింగ్ గేమ్‌తో విరుచుకుపడింది. పదునైన పంచ్‌లతో అమెరికా బాక్సర్‌ను ఓడించి పసిడి పతకంతో దేశం గర్వపడేలా చేసింది సాక్షి. సాయంత్రం మరో నలుగురు బాక్సర్లు గోల్డ్ మెడల్ కోసం పోటీపడనున్నారు. పురుషుల విభాగంలో హితేశ్ గులియా(70 కిలోలు), అభినాష్ జమ్వల్(65 కిలోలు), మహిళల కేటగిరీలో జాస్మినే(57 కిలోలు), నుపుర్( 85 ప్లస్ కిలోలు) బంగారు పతకంతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించేందుకు సిద్ధమయ్యారు.

# డుప్లెసిస్ విధ్వంసం

- టెక్సాస్ అగ్రస్థానంలో సూపర్ కింగ్స్
- సియాటెల్ ప్లే ఆఫ్ ఆశలు గల్లంతు



మేజర్ లీగ్ క్రికెట్ 2025 లీగ్ స్టేజీలో టెక్సాస్ సూపర్ కింగ్స్ అద్భుత విజయంతో సియాటెల్ ఓర్కాస్‌ను 51 పరుగుల తేడాతో ఓడించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. ఫ్లోరిడాలోని సెంట్రల్ బ్రోవార్డ్ రీజనల్ పార్క్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టెక్సాస్ తొలుత బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 188 పరుగులు సాధించింది. కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ (91, 52 బంతుల్లో, 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) మరియు శుభమ్ రంజనె (65 నాటౌట్, 41 బంతుల్లో, 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో రాణించారు. లక్ష్య ఛేదనలో సియాటెల్ ఓర్కాస్ 18.4 ఓవర్లలో 137 పరుగులకే ఆలౌట్ అయింది. కేల్ మయేర్స్ (35), షిమ్రోన్ హెట్మయెర్ (26), సికందర్ రజా (23) పోరాడినప్పటికీ, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. టెక్సాస్ బౌలర్ ఆడమ్ మిల్నే 5 వికెట్లతో (3-18) సియాటెల్ బ్యాటింగ్‌ను కుప్పకూల్చాడు. నూర్ అహ్మద్ (2 వికెట్లు), అకీల్ హొసేన్ (2 వికెట్లు), మార్కస్ స్టొయినిస్ (1 వికెట్) అతనికి తోడయ్యారు. ఈ ఓటమితో సియాటెల్ ఓర్కాస్ (6 పాయింట్లు) ప్లే ఆఫ్ అవకాశాలు దాదాపు సమాప్తమయ్యాయి. టెక్సాస్ సూపర్ కింగ్స్, శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్, వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్లు ఇప్పటికే ప్లే ఆఫ్ బెర్త్‌లను ఖరారు చేసుకున్నాయి. నాలుగో స్థానం కోసం ఎంఐ న్యూయార్క్ మరియు సియాటెల్ మధ్య పోటీ నెలకొనగా, న్యూయార్క్ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో (వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో) ఘోర ఓటమి చవిచూస్తేనే సియాటెల్‌కు అవకాశం ఉంది, అయితే ఇది దాదాపు అసాధ్యమని విశ్లేషకులు భావిస్తున్నారు.టెక్సాస్ సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో 5 విజయాలతో (7 మ్యాచ్‌ల లో) బలంగా కనిపిస్తోంది, అయితే శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ (ం2.842 నెట్ రన్ రేట్) అగ్రస్థానంలో ఉంది, టెక్సాస్ (ం2.550 నెట్ రన్ రేట్) రెండో స్థానంలో ఉంది. సియాటెల్ ఈ సీజన్‌లో మూడు విజయాలతో ఫోర్త్ ప్లేస్‌లో ఉన్నప్పటికీ, వారి నెట్ రన్ రేట్ మరియు ఇటీవలి ఓటములు ప్లే ఆఫ్ అవకాశాలను సంక్లిష్టం చేశాయి.

# తెలంగాణ గ్రామాల, రైతుల అభివృద్ధికి కేంద్రం రూ.25వేల కోట్లు ఇచ్చింది

- ప్రతి గ్రామంలో స్థానిక ఎన్నికల్లో పోటీచేస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, పథకాలలో విఫలం
- రాష్ట్రంలో 40లక్షల టన్నుల వరి ధాన్యం దిగుమతి
- చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**తాండూర్, జూలై 6 (జనం సాక్షి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థులు పోటీ చేస్తారని చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం తాండూర్ పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపం వద్ద ఎంపీ లాండ్స్ నిధులతో (రూ.5 లక్షలు) చేపడుతున్న సీసీ రోడ్ల పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో గ్రామాలు మరియు రైతుల అభివృద్ధికి మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతుల కోసం రూ.25,000 కోట్లు వెచ్చిస్తున్న కేంద్రం, రాష్ట్రంలో రూ.40 లక్షల టన్నుల వరి ధాన్యం దిగుమతి అవసరమైతే, రైతులు 2 కోట్ల 80 లక్షల టన్నులు పండించినప్పటికీ, కేంద్రమే ధాన్యం కొనుగోలు చేస్తోందని వెల్లడించారు. ఇందుకోసం వేల కోట్ల రూపాయల



నిధులను మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కిసాన్ నిధులు, యూరియాకు సబ్సిడీ, ఇతర పథకాలకు రాయితీలు, గ్రామాల్లో స్మశాన వాటికలు, విద్యుత్ సమస్యల పరిష్కారం, ఇతర అభివృద్ధి పథకాల కోసం కూడా కేంద్రం నిధులు కేటాయిస్తోందని ఆయన వివరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇతర పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్, ఎలక్ట్రిసిటీ, ఫోన్ ట్యాపింగ్, ఈ-ఫారం కుంభకోణాలలో చిక్కుకున్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పార్టీ నేతలపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కైనట్లు ఆయన వ్యాఖ్యానించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ముఖం లేకుండా పోయిందని, బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. బీజేపీ నుంచి ప్రతి గ్రామంలో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పోటీ చేస్తారని, గెలిచినా, ఓడినా పోటీ చేయడం మాత్రం నిశ్చితమని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల శుభ్రత కోసం ట్రక్కులు నడుపుతున్నామని, వచ్చే నెలలో మరో 5 ట్రక్కులతో 150 గ్రామాలను కవర్ చేసేలా ప్రణాళిక వేసినట్లు తెలిపారు. అలాగే, ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లో క్రీడా మైదానాలకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డా. రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకులు గాజుల శాంతుకుమార్, బంటారం భద్రేశ్వర్, మహిళా మోర్చా నాయకులు అంతారం లలిత, సాహు శ్రీలత, లక్ష్మీకాంత్, పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖాపురం ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సాయిరెడ్డి, వీరశైవ సమాజం సభ్యులు, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## నేడు కామారెడ్డి జిల్లాకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాక

**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నేడు కామారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 11:40 గంటలకు జుక్కల్ నియోజకవర్గం మద్దెలచెరువు - పిట్లం రోడ్, తిమ్మ నగర్ వద్ద 4.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్ ను ప్రారంభిస్తారని జిల్లా అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 12:10 గంటలకు బిచ్కుంద నుండి డోంగ్లి వరకు 13.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారని, మధ్యాహ్నం 12:30 గంటలకు స్థానిక ఎమ్మెల్యే లక్ష్మికాంత రావు, జిల్లా ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 1గంటలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్, పలువురు జిల్లా ఉన్నతాధికారుతో జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తారని, మధ్యాహ్నం 1:45 గంటలకు ఇటీవల అకాలమరణం చెందిన సీనియర్ జర్నలిస్ట్ దత్తు రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారని సంబంధిత జిల్లా అధికారులు తెలిపారు.

# రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలి

- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అంతంత మాత్రం
- లక్ష్య సాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగా గురువులకు సన్మానం



**మొయినాబాద్ జూలై06 జనం సాక్షి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో గల విజయ రాజ్ ఠాగూర్ గార్డెన్ లో లక్ష్య సాధన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రజ్ఞరాజు నిర్వహించిన బంగారు పుష్పాలతో పాదపూజ మహోత్సవం కార్యక్రమం పాఠశాల బాల్యమిత్రులకు స్నేహ పట్టాభిషేకం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, దేవనాథ జీయర్ స్వామిలు పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి లక్ష్య సాధన ఫౌండేషన్ కార్యక్రమంలో పుష్పాలతో పాదపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి అంతంత మాత్రమే ఉందని తెలిపారు.లక్ష్య సాధన ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న కరాటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని సూచించారు. అనాథ పిల్లల కోసం లక్ష్య సాధన ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అక్షర జ్ఞానం బిక్షం వేసి లోకానికి, ధర్మానికి ప్రయోజనం చేకూర్చేలా ఉందన్నారు. మహా వృక్షంలా అనాథ పిల్లలను పెంచుతూ వస్తున్న లక్ష్య సాధన ఫౌండేషన్ చేయడం ఎంతో అభినందనీయమన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ఆయా పాఠశాలల నుంచి కరాటే విద్యార్థులు, యోగా సభ్యులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెనివెల్లి ప్రభాకర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, అజీజ్ నగర్ మాధవరెడ్డి, ముదిగొండ మహేందర్ యాదవ్, బీసా నర్సింహ్మ,జెల్లెల రవి యాదవ్, ఉప్పరి రాజు సాగర్, నూనె మురళి, బుర్రకాయల రాజు ముదిరాజ్, షాబాద్ కిషన్, ముదిగొండ మల్లేష్ యాదవ్, బుర్రకల రాజు ముదిరాజ్, జిల్లా గోరక్షక వి హెచ్ పి కాసుల సురేష్ గౌడ్, తలారి శివ కుమార్ ముదిరాజ్, గుండు మల్లేష్ ముదిరాజ్, కె.సాయిరాం, కుమ్మరి శివకుమార్, కావలి క్రాంతి ముదిరాజ్, బాబు నాయక్, కాసుల సంపత్ గౌడ్, షాబాద్ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా అంబీర్ చెరువు

- చెరువు చుట్టూ ఏర్పాటుచేసిన ఫెన్సింగ్‌ను ఎత్తుకెళ్లిన దొంగలు
- కానరాని సీసీ కెమెరాలు



**కూకట్ పల్లి, జూలై 6 (జనంసాక్షి):** సాయంత్రం 6 దాటితే చాలు అక్కడ మందుబాబులు చిందులేస్తారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. చీకటిపడితే చాలు మందుబాబులు ఇక్కడ తిష్ట వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సెక్యూరిటీ లేకపోవడతో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిస అయిన యువత చెడిపోతున్న తరుణంలో అంబీర్ చెరువు చుట్టూ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై అధికారులు దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. చెరువుగట్టు పై ప్రతిరోజు యువకులు బర్త్డే పార్టీలు హంగామా జరుగుతూ ఉంటుంది. ప్రతిరోజు రాత్రి మందుబాబులు చిందులేస్తున్నారు. నిత్యం అక్కడ దర్శనమిచ్చే మందు బాటిళ్లు ,బీరు సీసాలు ఇందుకు నిదర్శనం. మద్యం సేవించడం తోపాటు బీరు బాటిళ్లను, మద్యం బాటిళ్లను మద్యం బాబులు పగలగొడుతున్నారు. మరికొందరు జంటలుగా వచ్చి విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. అంబీర్ చెరువు చుట్టూ ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ ను రాత్రికి రాత్రే దొంగలు ఎత్తుకెళున్నారు. ఇలాగా వదిలేస్తే అంబీర్ చెరువు చుట్టూ ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ ను మొత్తం దొంగల పాలు అవుతుందని అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
07 జూలై 2025

# సైలెన్స్ ఫర్ గాజాకు సిపిఐ (ఎం) మద్దతు

**ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా డిజిటల్ నిరసనలో భాగమవ్వండి**

**ప్రతి రోజూ రాత్రి 9 నుంచి 9.30 గం.ల వరకు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేయండి : ప్రజలకు పార్టీ పోలిట్‌బ్యూరో పిలుపు**




**హైదరాబాద్, జూలై 06 (జనంసాక్షి) :** గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న "సైలెన్స్ ఫర్ గాజా" డిజిటల్ నిరసనకు సిపిఎం పార్టీ పోలిట్‌బ్యూరో మద్ధతు పలికింది. ప్రజలు ప్రతిరోజూ రాత్రి 9 గం.ల నుండి 9.30 గం.ల వరకు ఫోన్లను స్విచ్ ఆఫ్ చేయాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు పార్టీ పోలిట్‌బ్యూరో ఒక ప్రకటనను విడుదల చేసింది. ఇటీవల గాజాపై ఇజ్రాయిల్ దాడిలో వివిధ బహుళజాతి సంస్థలు, కంపెనీలు, ఎలా భాగస్వాములుగా ఉన్నాయో వివరిస్తున్నది. ఈ సంస్థల దుష్ట పాత్రను మనం బహిర్గతం చేయాలి. వాటిని ప్రజలకు జవాబుదారిగా ఉంచాలి. నిర్ధేశిత సమయంలో ప్రతిరోజూ ఒక అరగంట పాటు మొబైల్ ఫోన్లను స్విచాఫ్ చేయటమనేది ఒక చిన్న చర్య అయినా ఇది నిఘా ఆధారిత వ్యాపార ధోరణులకు ఇజ్రాయిల్ దౌర్జన్యానికి వ్యతిరేకంగా ఉన్నతమైన ప్రతిఘటన. ఈ డిజిటల్ నిరసనలో దేశవ్యాప్తంగా ప్రజలందరూ చురుకుగా పాల్గొనాలి. నిరసన సమయంలో మొబైల్ ఫోన్లను స్విచాఫ్ చేయాలని, ఏ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలోనైనా పోస్టు చేయడం, లైక్ చేయడం, వ్యాఖ్యానించడం మానుకోవాలని వివరించింది. గాజా ప్రజల పక్షాన నిలబడటానికి, యుద్ధ నేరాలను ఖండించేందుకు ప్రతి ఒక్కరూ ఈ మౌన నిరసనలో భాగస్వాములు కావాలని సిపిఐ (ఎం) పిలుపునిచ్చింది.



# జగ్జీవన్ రామ్‌కు సీఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్, జూలై 06 (జనంసాక్షి) :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. దేశంలో దళితుల అభ్యున్నతి, వారి హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. కేంద్రమంత్రిగా, పార్లమెంటేరియన్‌గా దేశానికి ఎనలేని సేవలు చేశారని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎంఎల్‌ఏ డాక్టర్ సంజయ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నేత రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.



# టీజీఎస్ఆర్టీసీ కొత్త ప్యాకేజీ

**పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ఒక రోజు ప్యాకేజీని ప్రారంభించిన టీజీఎస్ఆర్టీసీ**

**హైదరాబాద్‌లోని ప్రతి డిపో నుంచి బస్సు**

**హైదరాబాద్, జూలై 06 (జనంసాక్షి) :**

హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాల ప్రయాణికుల సౌకర్యార్థం 'పుణ్యక్షేత్రాల దర్శనం' పేరిట ఒక రోజు ప్యాకేజీని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ఒక్కో డిపో నుంచి ఒక బస్సు ప్రయాణికులను ప్రముఖ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలకు తీసుకు వెళ్లి, తిరిగి హైదరాబాద్ నగరానికి తీసుకువచ్చేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

టీజీఎస్ఆర్టీసీ ఇప్పటికే ప్రైవేటు దీటుగా అని వర్గాల ప్రజలకు కార్గో, పార్సిల్ సేవలనూ అందిస్తోంది. ఈ క్రమంలోనే పుణ్యక్షేత్రాల దర్శనం అనే వినూత్న కార్యక్రమానికి నూతనంగా శ్రీకారం చుట్టింది. టీజీఎస్ఆర్టీసీ సంస్థ ఎండీ సజ్జనార్ ఆదేశాలతో దీన్ని చేపట్టారు. ఇది నగరవాసుల ఆదరణ చూరగొని విజయవంతం అవుతుందని సంబంధిత అధికారులు భావిస్తున్నారు.

ఆర్టీసీ హైదరాబాద్ రీజియన్, చార్మినార్ డివిజనల్ పరిధిలోని కాచిగూడ, బర్కత్‌పుర, ముషీరాబాద్, ఫలక్ నుమా, ఫారూఖ్ నగర్, మెహిదీపట్నం, రాజేంద్రనగర్ డిపోలు, హయత్ నగర్ డివిజనల్ పరిధిలోని దిల్?సుఖ్?నగర్, బండ్ల గూడ, హయత్ నగర్-1, 2, ఇబ్రహీం పట్నం, మిథాని, మహేశ్వరం డిపోల పరిధిలో పుణ్యక్షేత్రాల దర్శనం ప్యాకేజీని అమలు చేస్తున్నారు. ఆయా డిపోల నుంచి తెలంగాణ రాష్ట్రంలోని




వేర్వేరు పుణ్యక్షేత్రాలకు బయలుదేరి వెళ్తాయి. నెలలో ఏదైనా బస్సులు వారంలో ఎంపిక చేసిన రోజు తెల్లవారుజామునే ప్రయాణికులతో ఆయా దేవాలయాలకు సర్వీసులు ప్రారంభమవుతాయి. ఆలయాల్లో దర్శనం అనంతరం అదే రోజు రాత్రికి వారిని తిరిగి తీసుకొస్తారు.

ప్రైవేట్ బస్సులు, టూర్ ఆపరేటర్లతో పోల్చితే ఆర్టీసీ పుణ్యక్షేత్రాల దర్శనం ప్యాకేజీ ధరలు తక్కువగా ఉన్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఇందుకోసం మెట్రో డీలక్స్ బస్సులను వినియోగిస్తున్నారు. వాటిల్లో పెద్దలు, పిల్లలకు వేర్వేరుగా టికెట్ ధరలు నిర్ణయించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, ఆలయాల్లో దర్శనం టికెట్ చార్జీలను ప్రయాణికులే భరించాల్సి ఉంటుంది. ప్రయాణికులు 35 నుంచి 40 మంది ఒక బృందంగా ఏర్పడితే వారు కోరుకున్న చోటికి బస్సును పంపిస్తామని రీజినల్ మేనేజర్ (ఆర్ఎం), ఆర్టీసీ హైదరాబాద్ రీజియన్ పరిమళ తెలిపారు. వారి కాలనీ, బస్తీ నుంచి తీసుకెళ్లి పుణ్యక్షేత్రాల దర్శనం అనంతరం తిరిగి అక్కడికే చేరుస్తామని, పూర్తి వివరాలకు 9959226160, 9959224600 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు. మరోవైపు తక్కువ ఖర్చుతో యాత్రికులు పుణ్యక్షేత్రాలు దర్శించుకునేందుకు నిజామాబాద్ జిల్లా బోధన్ ఆర్టీసీ అధికారులు శ్రీకారం చుట్టారు. ప్రైవేట్ వాహనాలతో పోలిస్తే తక్కువ ఛార్జీతో సురక్షితంగా భక్తులు పుణ్యక్షేత్రాలను సందర్శించేలా చర్యలు చేపట్టారు. 8న కాణిపాకం, వేలూరు గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, జోగులాంబ క్షేత్రాలకు సూపర్ లగ్జరీ బస్సు నడపనున్నారు. ఇందుకు రూ.5100 చెల్లించాలి. 12, 19, 26 తేదీల్లో అపురూప వేంకటేశ్వరస్వామి, కొండగట్టు, వేములవాడ, ధర్మపురి పుణ్యక్షేత్రాలకు డీలక్స్ బస్సులు నడపనున్నారు. ఇందుకు ఒక్కొక్కరికి రూ.700 ధర నిర్ణయించారు.

# విద్యార్థులకు వెబ్ తిప్పలు

- **ఈఏపీసెట్ ఆప్షన్ల నమోదు మరింత ఆలస్యం**
- **షెడ్యూల్ ప్రకారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన ప్రక్రియ**
- **సాయంత్రం 6 గంటల నుంచి నమోదు చేసుకునే అవకాశం**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్రంలో కన్వీనర్ కోటా ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి షెడ్యూల్ విడుదలైన విషయం తెలిసిందే. కానీ తెలంగాణ ఈఏపీసెట్ వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ మరోసారి ఆలస్యం అవుతోంది. షెడ్యూల్ ప్రకారం ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా సాయంత్రం 4 గంటలకు మార్పు చేశారు. తాజాగా మరోసారి వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియను మార్పు చేసినట్లు అధికారవర్గాలు తెలిపాయి. సాయంత్రం 6 గంటల నుంచి నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నాయి. వెబ్ ఆప్షన్లకు ఈ నెల 6 నుంచి 10 వరకు అవకాశం ఇచ్చారు. ఈ నెల 14, 15 తేదీల్లో తొలి విడత మాక్ సీట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది. ఈ నెల 18లోపు మొదటి విడత సీట్లు కేటాయిస్తారు.

రెండో విడత : ఈ నెల 25న రెండో ఫేజ్ స్లాట్ బుక్కింగ్ కి అవకాశం కల్పించి 26న సర్టిఫికెట్ వెరిఫికేషన్, 26,27 తేదీల్లో వెబ్ ఆప్షన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 30వ తేదీలోపు సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు చేయనున్నారు. రెండో విడత కౌన్సిలింగ్ తరువాత స్టూడెంట్స్ ఈ నెల 31 నుంచి వచ్చే నెల 2వ తేదీల్లోపు తమకు కేటాయించిన కాలేజీల్లో వ్యక్తిగతంగా రిపోర్టు చేయాల్సి ఉంటుంది. అన్ని కాలేజీల నుంచి స్టూడెంట్స్ జాయినింగ్ సమాచారం తీసుకుని మిగతా సీట్లకు వచ్చే నెల 5 నుంచి స్లాట్ బుక్కింగ్ చేపట్టనున్నట్లు టీజీఈఏపీసెట్ అడ్మిషన్స్ కమిటీ ప్రకటించింది.

మూడో విడత : వచ్చే నెల 5న మూడో విడత కౌన్సిలింగ్ స్లాట్ బుక్కింగ్ కి అవకాశం ఇచ్చి 6న సర్టిఫికెట్ వెరిఫికేషన్, 6,7 తేదీల్లో వెబ్ ఆప్షన్లు స్వీకరిస్తారు. వచ్చే నెల 10వ తేదీలోపు ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తి చేస్తారు. 3 విడతల కౌన్సిలింగ్ పూర్తైన తరువాత ఇంటర్నల్ స్లైడింగ్?కి అవకాశం కల్పించనున్నట్లు అడ్మిషన్స్ కమిటీ పేర్కొంది. ఇంటర్నల్ స్లైడింగ్?కి ఆగస్టు 18,19 తేదీల్లో ఆప్షన్లను తీసుకుని ఆగస్టు 22వ తేదీలోపు సీట్లకేటాయింపును పూర్తి చేయనుంది. 16 ప్రాంతాల్లోని 124 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహణ : ఎప్?సెట్? పరీక్షలు ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్షలు పూర్తి అవ్వగా, మే నెల 2, 3, 4 తేదీల్లో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలను పూర్తి చేశారు. ఫార్మా, అగ్రికల్చర్ విభాగంలో 81,198 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా, ఇంజినీరింగ్ విభాగంలో 2.07 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. తెలంగాణ వ్యాప్తంగా 16 ప్రాంతాల్లోని 124 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు.

## గంజాయి విక్రయిస్తూ ఇద్దరు అరెస్టు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను ఎక్సైజ్ ఎస్‌టిఎఫ్ సిబ్బంది ఆదివారం అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 2.109కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎపిలోని ప్రకాశం జిల్లాకు చెందిన శివసాయి అరకు నుంచి గంజాయి తీసుకుని వచ్చి నగరానికి చెందిన ప్రవీణ్, గణేష్‌తో అమ్మకాలు చేస్తున్నాడు. ఇద్దరు నిందితులు జూబ్లీహిల్స్ వెంకటగిరి కాలనీలో గంజాయి విక్రయిస్తుండగా ఎస్‌టిఎఫ్ ఎస్సై బాలరాజు, సిబ్బందికి సమాచారం వచ్చింది. వెంటనే అక్కడికి వచ్చిన ఎక్సైజ్ సిబ్బంది ఇద్దరిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి గంజాయి, బైక్, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు కోసం నిందితులను జూబ్లీహిల్స్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ సిబ్బంది తెలిపారు.

## ఉద్యోగులకు పిఆర్‌సిని అమలు చేయాలి: టిఎస్ యుటిఎఫ్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** పిఆర్‌సి అమలు గడువు దాటి రెండు సంవత్సరాలు గడిచినందున వెంటనే పిఆర్‌సి నివేదికను తెప్పించుకుని 2023 జులై 1 నుండి అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది. 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పదవీవిరమణ అనంతర ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని పేర్కొంది. ఆదివారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో చావ రవి అధ్యక్షతన రాష్ట్ర ఆఫీసు బేరర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చావ రవి మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు.

## 43కు చేరిన సిగాచి పరిశ్రమ మృతులు



**సంగారెడ్డి ప్రతినిధి (జనంసాక్షి) :** పాశమైలారంలోని సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 43కి చేరింది. సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో మరో మృతదేహాన్ని గుర్తించారు. మరో ఇద్దరి శరీర అవశేషాలను డిఎన్‌ఎ ద్వారా గుర్తించారు. ఆచూకీ లేని తొమ్మిది మందిలో ఇద్దరు మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. ప్రమాదం జరిగిన సమయంలో 143 మంది కార్మికులు పని చేస్తుండగా ఇప్పటివరకు 43 మంది మృతులను గుర్తించారు. ఇంకా ఏడుగురి ఆచూకీ లభించలేదు.

# వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు తృటిలో తప్పిన ప్రమాదం



**మహబూబాబాద్ (జనంసాక్షి) :** వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కి తృటిలో ప్రమాదం తప్పింది. విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఈ ట్రైన్ మహబూబాబాద్ జిల్లా తాళ్లపూసపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో అప్ లైన్‌లో 428/11 వద్ద రైల్వే ట్రాక్‌పై వచ్చిన ఎద్దును బలంగా ఢీకొట్టింది. దీంతో కొన్ని నిమిషాల పాటు రైలు ట్రాక్‌పై నిలిచిపోయింది. వందేభారత్ సిబ్బంది రైల్వేస్టేషన్ అధికారులకు సమాచారం అందించగా.. వాళ్లు ఘటనస్థలికి చేరుకొని ట్రాక్‌పై నుంచి ఎద్దును తొలగించారు. ఈ ఘటనలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ముందు భాగం విరిగిపోయింది. ఆ తర్వాత రైలు యధావిధిగా సికింద్రాబాద్‌కు బయలుదేరింది. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రాక్‌పై నిలిచిపోవడంతో ఆదే ట్రాక్‌పై వచ్చే ఇతర రైళ్లను కొంత సమయం నిలిపివేశారు. ఈ సమయంలో వందేభారత్‌లోని ప్రయాణికులు కాస్త ఇబ్బందిపడ్డారు. మరోవైపు ఎద్దు యజమాని కోసం సమీప రైల్వేస్టేషన్ అధికారులు గాలిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

# రైతులపై బావబామర్దుల కపట ప్రేమ

**మంత్రి తుమ్మల**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** బిఆర్‌ఎస్ నేతలు, మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులు రైతుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. వరి వేస్తే ఉరి అన్నది ఎవరు? పంటనష్ట పరిహారం ఎప్పుడైనా చెల్లించారా? అని మంత్రి తుమ్మల ఆదివారం ఒక ప్రకటనలో నిలదీశారు. బావబామర్దుల తీరు చూస్తే వారు తీవ్ర నిరాశ నిస్పృహలో ఉన్నట్లు స్పష్టమవుతుందన్నారు. నిరాధారమైన ఆరోపణలతో వారు రైతాంగాన్ని తప్పుదోవపట్టించే చర్యలను రైతన్నలు ఎప్పటికీ గుర్తించరని మంత్రి తుమ్మల తెలిపారు. రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ మొట్టమొదటి ప్రాధాన్యత అని, దేశ చరిత్రలోనే ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒకటిన్నర సంవత్సర కాలంలనే కోటి మూడు లక్షల కోట్ల రూపాయలు రైతు సంక్షేమా నికి ఖర్చు చేసి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామని ఆయన వివరించారు. తమ ప్రభుత్వంలో రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు అందుతున్నాయని, పల్లెల్లో సంతోషం వెల్లివిరుస్తుంటే బిఆర్‌ఎస్ నాయకుల కళ్ళల్లో కారం కొట్టినట్లుగా ఉందన్నారు.

# దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం





**హైదరాబాద్ (జనంసాక్షి) :** ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్తను అందించింది. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు ప్రాంతాలకు 48 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. జూలై 9వ తేదీ నుంచి సెప్టెంబర్ 25 వరకూ వివిధ రోజుల్లో ఈ రైళ్లు అందు బాటులో ఉంటాయి. తిరుపతి నుంచి హిసార్ మధ్య బుధ, ఆదివారాల్లో 12 ప్రత్యేక రైళ్లు, కాచిగూడ నుంచి తిరుపతి మధ్య ప్రతి గురు, శుక్రవారాల్లో 8 ప్రత్యేక రైళ్లు, నరసాపూర్ నుంచి తిరువణ్ణమలైకి మధ్య బుధ, గురువారాల్లో 16 ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. ఈ రైళ్లకు అడ్వాన్స్ రిజర్వేషన్ సదుపాయం కూడా కల్పించినున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ రైళ్ల వివరాలను దక్షిణ మధ్య రైల్వే వెబ్‌సైట్‌లో పొందుపరిచామని తెలిపారు.

# సాదాబైనామాల కోసం నిరీక్షణ

***సాదాబైనామాల క్రమబద్ధీకరణ కోసం లక్షల మంది ఎదురుచూస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సు నిర్వహించింది. ఈ సదస్సులో భూసమస్యల పరిష్కారం కోసం 8.90 లక్షల దరఖాస్తులు అందాయి. ఇందులో 40శాతం వరకు సాదాబైనామాల క్రమబద్ధీకరణకు సంబంధించినవే ఉన్నాయి. వీటిని క్రమబద్ధీకరిస్తే 20 లక్షల ఎకరాలకు పట్టాలు రానున్నాయి. న్యాయస్థానంలో కేసు ఉండటంతో ఉత్తర్వుల కోసం రెవెన్యూశాఖ నిరీక్షిస్తోంది.***

## పెండింగ్‌లోనే 8.9 లక్షల దరఖాస్తులు

- క్రమబద్ధీకరిస్తే 20 లక్షల ఎకరాలకుపైగా పట్టాలు
- రెవెన్యూ సదస్సుల్లో 8.90 లక్షల మంది దరఖాస్తు
- 40 శాతం దరఖాస్తులు సాదాబైనామాల క్రమబద్ధీకరణపైనే
- కోర్టు ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని రెవెన్యూ శాఖ నిర్ణయం




**హైదరాబాద్, జూలై 6 (జనంసాక్షి) :**

8.90 లక్షల మంది దరఖాస్తు : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 8.90 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 40 శాతం దరఖాస్తులు సాదాబైనామాల క్రమబద్ధీకరణపైనే ఉన్నాయి. కొత్త రెవెన్యూ చట్టం భూభారతిలో. క్రమబద్ధీకరణకు పలు సెక్షన్లను చేర్చడంతో బాధితులు ఆశతో ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో 2016లో తొలిసారి సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేపట్టారు. 2014 జూన్‌కు ముందు జరిగిన ఒప్పందాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ సంవత్సరం 11.19 లక్షల మంది అన్నదాతలు దరఖాస్తు చేయగా వారిలో 6.18 లక్షల మందిని అర్హులుగా గుర్తించి పట్టాలు పంపిణీ చేశారు.

2020లో మరోసారి ప్రభుత్వం అవకాశం కల్పించింది. కాగా ఆ సంవత్సరం అక్టోబరు 12 నుంచి 30 మధ్య ఇచ్చిన గడువులో 2.24 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. గడువును నవంబరు 10 వరకు పొడిగించగా 6.66 లక్షలు వచ్చాయి. మొత్తం 8.90 లక్షల మంది దరఖాస్తుదారులు దాదాపు 20 లక్షల ఎకరాల క్రమబద్ధీకరణకు ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అందిన సాదాబైనామా దరఖాస్తులన్నీ రెవెన్యూశాఖకు చెందిన ఆన్‌లైన్‌లో ఉన్నాయా లేదా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా ప్రస్తుతం ఈ రైతుల్లో చాలా మంది తాజాగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసి ప్రభుత్వ నిర్ణయానికి ఎదురుచూస్తున్నారు.

గతంలో ఒక దఫా దరఖాస్తుల పరిశీలన చేపట్టారు. అదే సమయంలో దరఖాస్తులేవీ పెండింగ్‌లో ఉండొద్దంటూ ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాలతో కొన్ని జిల్లాల కలెక్టర్లు ఎడాపెడా ఆన్‌లైన్‌లో తిరస్కరించారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 22,509 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 12,947 దరఖాస్తులను తిరస్కరించారు. మహబూబాబాద్‌లో 37,129కి 20,792. నిజామాబాద్‌లో 10,122కి 9,504. వనపర్తిలో 3,654కి 3,408. నల్గొండలో 14,409కి 14,166. సంగారెడ్డిలో 3,669కి 2,726 దరఖాస్తులను తిరస్కరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 5,842 అందగా అన్నింటినీ తిరస్కరించారు.

**క్రమబద్ధీకరణ చేసేందుకు..**

భూ దస్త్రాల యాజమాన్య హక్కుల చట్టం-ఆర్వోఆర్ 1971 సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేసేందుకు వీలు కల్పిస్తోంది. 2020 అక్టోబరు 29న తెలంగాణ ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసింది. కొత్తగా 'తెలంగాణ పాసుపుస్తకాలు, యాజమాన్య హక్కుల చట్టం'-ఆర్వోఆర్ 2020ను అమల్లోకి తెచ్చింది. సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేయడం లేదంటూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆర్వోఆర్ 2020లో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు వీలు కల్పించే సెక్షన్లు ఏవీ లేవని న్యాయస్థానం పేర్కొంది. కాగా ఆర్వోఆర్ 1971 చట్టం అమల్లో ఉన్న సమయంలో ప్రభుత్వానికి వచ్చిన దరఖాస్తులకు మాత్రమే అవకాశం కల్పించింది. దాని ప్రకారం 2020 అక్టోబరు 29కి ముందు అందిన 2.24 లక్షల దరఖాస్తుల క్రమబద్ధీకరణకు వీలు కల్పించింది. కానీ లక్షల్లో ఆర్జీలు రావడంతో చట్టసవరణ చేయడానికి వీలుగా ఆర్డినెన్స్ తీసుకురావాలని నాటి ప్రభుత్వం భావించింది. కాని అది కార్యాచరణలోకి రాలేదు. ఈ కేసు కోర్టులో కొనసాగుతూనే ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక న్యాయపరమైన చిక్కులను తొలగించి సాదాబైనామాలకు అవకాశం కల్పించేందుకు అడుగులు వేసింది. కోర్టు నుంచి వచ్చే ఆదేశాలకు అనుగుణంగా క్రమబద్ధీకరణ విషయంలో ముందుకు వెళ్లాలని రెవెన్యూ శాఖ నిర్ణయించింది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at Mis. Manair Enterprises, Plot No. 16614, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana-500077, Published at #119 & 120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor: M.M.RAHMAN RNI NO. APTEL/2013/50370